ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 43 సంచిక : 9 అభివృద్ధి మాసపత్రిక జూలై 2015 ₹ 10

## అంతర్జాతీయ సంబంధాలలో నూతన అధ్యాయాలు

భారత్‌తో పొరుగు దేశాల మైత్రి - కొత్త మార్గాలు
ఆచల్ కుమార్ మల్హోత్రా

భారత అమెరికా భాగస్వామ్యం - నూతన బంధాలు
కె.సి. సింగ్

ప్రపంచ శాంతికి నూతన తేజం - ఆర్థిక దౌత్యం
రామ్ ఉపేంద్ర దాస్

సుపరిపాలన - విషయ పరిచయము
డా. ఎ. సూర్యప్రకాష్











# మీకు తెలుసా ?

## ట్రిప్స్ (TRIPS)

ట్రిప్స్ అంటే మేధో సంపత్తి హక్కుల సంబంధ వాణిజ్య ఒప్పందాలు (Trade Related Aspects of Intellectual Property Rights). ఇది మేధో సంపత్తి హక్కులను ప్రపంచ వ్యాప్తంగా ఒక ఉమ్మడి క్షేత్రంలోనికి తీసుకువచ్చి అంతర్జాతీయ నియమాలు, నిబంధనలను ఏర్పాటు చేయడం ద్వారా మేధో హక్కులను పరిరక్షిస్తోంది. దీని ద్వారా మేధో హక్కులైనటు వంటి పేటెంట్లకు రక్షణ దొరుకుతోంది. ఈ నియమ, నిబంధనలు ప్రపంచ వాణిజ్య సంస్థ సభ్య దేశాల్లో అమలవుతాయి. ఇది "అత్యంత ప్రీతిపాత్రమైన దేశం" సిద్ధాంతం మరియు దేశీయ అమలుపై ఆధారపడి ఉంటాయి.

ఈ ఒప్పందం యొక్క ప్రధాన అంశం దీని అమలు మరియు వివాదాల పరిష్కారం. రక్షణ కల్పించాల్సిన విషయ వస్తువుపై సమగ్ర ప్రమాణాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. కల్పించాల్సిన హక్కులు, హక్కులకు మినహాయింపులు, రక్షణకల్పించాల్సిన నియమిత కాలవ్యవధి ఇందులో ప్రమాణికరించారు. ఇవి ఇటివలీ పారీస్ కన్వేన్షన్ మరియు బెర్న్ కన్వేన్షన్‌ల మీద ఆధారపడి ఉంటాయి.
హక్కుల పరిరక్షణలో సభ్యదేశాల భాగస్వామ్యం కఠిన నియమాల పాలన, మరియు పరిష్కారంపై ఆధారపడి ఉంటుంది. సివిల్, యాజమాన్య నిమయాలు, విస్తృత ప్రమాణాలు, క్రిమినల్ నియమాలు హక్కులను అమలు చేయడానికి వాటి యాజమానుల అందుబాటులో ఉంటాయి.

ఇందులో మరో ముఖ్య అంశం వివాదాల పరిష్కారం, ప్రపపంచ వాణిజ్య సంస్థ సభ్య దేశాలు ట్రిప్స్‌కు లోబడి తమ వివాదాలను పరిష్కరించుకుంటాయి. అదే విధంగా మేధో హక్కుల పరిరక్షణలో ఉన్న కఠోర నియమ, నిబంధనలు దాటకుండానే హక్కుల పరిరక్షణ చేపట్టాల్సి ఉంటుంది. సభ్య దేశాలు ఈ ఒప్పందాన్ని తమ దేశ న్యాయ వ్యవస్థకు అనుగుణంగా అమలు చేసుకునే స్వేచ్ఛ ఉంది. అన్ని రకాల హక్కులను పరిరక్షించడానికి ప్రమాణాలు ఉన్నాయి. గ్రంథ చౌర్యం మరియు దాని సంబంధిత అంశాలు (ఉత్పాదకులు, రికార్డింగ్, ప్రసార సంస్థలు), వాణిజ్య చిహ్నాలు, సేవా చిహ్నాలు, పారిశ్రామిక డిజైన్లు, భౌగోళిక గుర్తింపు చిహ్నాలు, కొత్త వంగడాల పేటెంట్ హక్కులు, లే అవుట్ డిజైన్లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు, అలాగే వ్యక్తిగత సమాచారం అంటే సంక్షిప్తమైన సమాచారం మరియు వాణిజ్య రహస్యాలు లాంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఏదైనప్పటికీ, ట్రిప్స్ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఔషధ తయారీ, వినియోగంపై ప్రభావం చూపిస్తోంది. సాధారణంగా మేధో సంపత్తి హక్కులు 20 ఏళ్ల వరకూ అమలవుతాయి. అయితే ఇంకా వెనుకబడిన దేశాలు ట్రిప్స్ నిబంధనలు అలవర్చుకోవడానికి ఇంకా పరివర్తన చెందాల్సి ఉంది.

## మెర్కోసర్ (MERCOSUR)

మెర్కోసర్ లేదా మెర్కొసల్ (Mercado Común del Sur, Portuguese: Mercado Comum do Sul, Guarani: Ñemby Ñemuha, Southern Common Market) అనేది లాటిన్ అమెరికాలో ఉన్న వాణిజ్య క్షేత్రం. ఇందులో బ్రెజిల్, అర్జెంటినా, ఉరుగ్వే, పరాగ్వే మరియు వెనిజులా( ఇది పరాగ్వే నిష్క్రమణ తరువాత చేరిన చివరి దేశం). ఈ మెర్కొసర్ దేశాలు తమ సభ్య దేశాల మధ్య పూర్తి స్వేచ్ఛా వాణిజ్యం కలిగి ఉంటాయి. అయితే వీటికి ఓటింగ్ మాత్రం ఉండదు. ఇవి ధరల నియంత్రణను మాత్రం కలిగి ఉంటాయి. దీన్ని 1991లో సభ్యదేశాల మధ్య వస్తువుల, సేవల, పెట్టుబడుల స్వేచ్ఛ రవాణా, అలాగే ప్రజల స్వేచ్ఛాయుత రాకపోకల ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారు. ఇందులో చిలీ, బొలివియా, కొలంబియా, ఈక్వేడార్ మరియు పెరూ దేశాలు సహాయ సభ్యదేశాలుగా ఉన్నాయి.

భారతదేశం మరియు మెర్కొసర్‌ల మధ్య పెరుగ్వేలో ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ప్రథమంగా సంప్రందింపుల కోసం ఒక నియమనిబంధనలతో కూడిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు. తరువాతి దశలో ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా ఇరు దేశాల మధ్య పరస్పర అవగాహన ధరలను నిర్ణయిస్తారు. ఇది 2004లో ఢిల్లీలో చేసుకున్న ప్రథమగణ్య వాణిజ్య ఒప్పందం(పిటిఏ)కు తదనంతర పరిణామం మాత్రమే. ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం మెర్కొసర్ దేశాలు మరియు భారత్ మధ్య వాణిజ్యాన్ని పరిపుష్టి చేయడమే. అలాగే పరస్పర అవగాహన ధరలను నిర్ణయించడం ద్వారా ఇరు దేశాల్లో స్వేచ్ఛా వాణిజ్యానికి బాటలు వేయడం కుదురుతోంది. 2005లో న్యూఢిల్లీలో జరిగిన జి-20 దేశాల సమావేశంలో ఆరు పర్యాయాల సంప్రదింపుల్లో భాగంగా ఇండియా-మెర్కొసర్ పిటిఏల మధ్య ఐదు అంశాల్లో ఒప్పందం కుదిరింది. 2012-13లో భారతదేశం లాటిన్ అమెరికాతో 46.7 బిలియన్ డాలర్ల వాణిజ్య కార్యక్రమాలు చేపట్టింది. ఈ ప్రాంతం భాతర ప్రపంచ మార్కెట్‌లో ఆరు శాతం దక్కించుకుంది. ఇందులో మెర్కొసర్(అర్జెంటినా 1.7 బిలియన్ డాలర్లు, బ్రెజిల్ 10.9 బిలియన్ డాలర్లు, పరాగ్వే 0.09 బిలియన్ డాలర్లు, ఉరుగ్వే 0.17 బిలియన్ డాలర్లు, వెనిజులా 14.35 బిలియన్ డాలర్లు)కు 60శాతం వాటా దక్కించుకుంది. మెర్కొసర్ మనకు అందించే వాణిజ్యజాబితాలో ప్రధానంగా ఆహార శుద్ధి, ఆర్గానిక్ కెమికల్స్, మందులు, నూనెలు, ప్లాస్టిక్స్ మరియు వస్తువులు, రబ్బర్ ఉత్పత్తులు, పనిముట్లు మరియు పరికరాలు, యంత్రసామాగ్రి, విద్యుత్ యంత్రాలు మరియు పరికరాలు ఉన్నాయి. అలాగే భారతదేశం అందించే జాబితాలో ఆర్గానిక్ రసాయనాలు, రంగులు, చర్మ ఉత్పత్తులు, మాంస ఉత్పత్తులు, ఊలు, పత్తి, విద్యుత్ పరికరాలు, ఇనుప వస్తువులు, ఫొటోగ్రాఫి మరియు సినిమాటోగ్రాఫీ పరికరాలు, కటకాలు మరియు గాజు ఉత్పాదనలు ఉన్నాయి.

*యోజన సంపాదకవర్గం*

ISSN : 0971-8729

సంపుటి : 43 సంచిక : 9

జూలై 2015

# యోజన

చీఫ్ ఎడిటర్ : దీపికా కచ్చల్
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్
జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
e-mail : yojana_telugu@yahoo.co.in,
e-mail : yojana.telugu@nic.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. మీకు తెలుసా? 2
2. విషయసూచిక 3
3. సంపాదకీయం 4
4. భారత్‌తో పొరుగు దేశాల మైత్రి – కొత్త మార్గాలు 5
ఆచల్ కుమార్ మల్హోత్రా
5. భారత అమెరికా భాగస్వామ్యం : నూతన బంధాలు 10
కె.సి.సింగ్
6. మోడీ ప్రభుత్వం ఏడాది పాలన –
అంతర్జాతీయ సంబంధాల సారథిగా రక్షణ శాఖ 13
అలోక్ బన్సల్
7. ప్రపంచశాంతికి నూతన తేజం – ఆర్థిక దౌత్యం 17
రామ్ ఉపేంద్ర దాస్
8. సుపరిపాలన – విషయ పరిచయము 21
డా. ఎ. సూర్యప్రకాష్
9. దర్పణం 24
యోజన సంపాదకవర్గం
10. విజ్ఞాన విపంచి
ప్రాతూరి పోతయ్యశర్మ 26
11. ఆసియా తూర్పు మరియు ఆగ్నేయం 30
పుష్పేష్ పంత్
12. దేశాభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్ర 33
శశి ఉబన్ త్రిపాఠి
13. ఆగ్నేయాసియాతో నూతన సంబంధాలు 37
సునందా దీక్షిత్
14. గోదావరి మహాపుష్కరం – 2015 40
ఆర్. రామానాయుడు
15. మారుతున్న భారత్ – చైనా సంబంధాలు 42
మనీష్ చంద్
16. మహిళా, బాలల వికాసమే ప్రభుత్వ ధ్యేయం 47
చంద్రాణి బెనర్జీ
17. అభివృద్ధి మార్గసూచి 51

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు),10-2-1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

# యోజన

చీఫ్ ఎడిటర్ డెస్క్

## ప్రగతి పథంలో భారత్




ఏ దేశానికైనా సైన్య శక్తి కన్నా దౌత్య బలమే మిన్న అని విశ్లేషకులు అంటారు. ఆ దేశం యొక్క అంతర్జాతీయ యవనికలో జయాపజయాలు ఈ దౌత్య బలం మీదనే ఆధారపడి ఉంటాయని వారి నమ్మకం. ఇది మన దేశం విషయంలో ఎంతో నిజం! దేశ భక్తి విషయంలో ప్రపంచంలో మనమేవ్వరికీ తీసిపోము, పైగా మనది శాంతిని కాంక్షించే దేశంగా ప్రపంచానికి తెలుసు. యూనిఫార్మ్ ధరించి దేశ సరిహద్దులలో అనుక్షణం తమ ప్రాణాలను సైతం ఒడ్డి మన దేశాన్ని కాపాడుతున్న సైనిక వీరులకు వందనాలు ఆర్పిస్తూ, మన దేశం సాధించిన దౌత్య విజయాలు ప్రపంచంలో సరైన గుర్తింపునకు నోచుకోలేదనే చెప్పవచ్చు. ఇటీవలే ఈ ధోరణిలో మార్పు వస్తున్నది. ప్రధాన ప్రచార/ప్రసార మాధ్యమాలతో పాటు సామాన్యుడు సైతం ఈ విజయాలను గుర్తించడం, వాటిని గూర్చి చర్చించడం ప్రారంభించారు. దౌత్య పరమైన విధి విధానాలు తెలియకపోయినా, జాతి నిర్మాణంలో మనం సాధిస్తున్న దౌత్య పరమైన విజయాలు ఏ విధంగా తోడ్పడతాయో గ్రహించి ప్రశంసించడం ప్రారంభించాడు.

సరళీకరణ, అంతర్జాతీయ వాణిజ్యంలో అతి వేగంగా వస్తున్నమార్పులు మన అంతర్జాతీయ సంబంధాలలో గణనీయమైన మార్పులు తెచ్చాయి. ఇంత వరకూ స్తబ్దుగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, తలుపులు తెరిచి, విలీన ఆర్థిక వ్యవస్థగా రూపొందటంలో మనం చేస్తున్న కృషి, అంతర్జాతీయంగా మంచి పేరు తెచ్చిపెట్టింది. ముఖ్యంగా గత సంవత్సరం నుండీ మనం సాధిస్తున్న దౌత్య విజయాలు మనకు అంతర్జాతీయంగా నూతన రూపాన్ని ఇస్తున్నాయి. అత్యంత జాగ్రత్తగా, ప్రతి విషయాన్నీ అనుమానిస్తూ వేసే అడుగుల నుండి మన దౌత్య విధానం వేగంగా సత్నిర్ణయాలు తీసుకునే విధానానికి మారింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి తన పదవీ స్వీకార మహోత్సవానికి సార్క్ దేశాల మిత్రులను ఆహ్వానించడంతో ఈ ధోరణి ప్రారంభమైంది. నిపుణులు దీనిని ఒక దౌత్యపరమైన వ్యూహంగా అభివర్ణించారు. కేవలం, ఒక్క సంవత్సరంలో అభివృద్ధి చెందిన, చెందుతున్న మొత్తం 19 దేశాలలో మన ప్రధాన మంత్రి పర్యటించడం మన విదేశీ విధానానికి ఒక నూతన ఊపును ఇచ్చింది. మన పొరుగు దేశాలకు మనం ఇస్తున్న ప్రాధాన్యం ఈ పర్యటనలతో ప్రపంచానికి తెలిసింది. అంతేకాదు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో మనకున్న వ్యూహాత్మక సంబంధాలను మనం మరింత పరిపుష్టం చేసుకున్నాము. మన పొరుగున ఉన్న నేపాళ్ లో వచ్చిన దారుణమైన భూకంప సమయంలో బాధితులను ఆదుకోవడంలో మన తక్షణ చర్యలు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి. అంటే కాదు అనేక సంవత్సరాలుగా, ఐక్యరాజ్యసమితి వారి శాంతి పరిరక్షక దళాలలో మన దేశం నిర్వహిస్తున్న పాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసించబడింది. దీనితో ఇంతవరకూ మనపట్ల అంటీ ముట్టనట్లుగా ఉన్న దేశాలు కూడా సానుకూలంగా ప్రవర్తించడం ప్రారంభించాయి. ఎందుకంటే, ప్రపంచంలో అత్యంత నైపుణ్యం కలిగిన మానవ శక్తి మనదేశంలోనే అధికంగా ఉన్నది. చైనాను కూడా అధిగమించి పరుగులు తీస్తున్న మన ఆర్థిక శక్తిని ప్రపంచంలో ఎవరూ తిరస్కరించలేరు. ఆర్థికాభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధిలో మనం సాధించిన వృద్ధి ప్రపంచ దేశాలను ఆకర్షించింది. ప్రధాన మంత్రి వినతి ప్రకారం, ఐక్య రాజ్య సమితి వారు ప్రతి సంవత్సరమూ జూన్ 21 వ తేదీని ప్రపంచ యోగా దినోత్సవంగా ప్రకటించారు. అదే సమయంలో, అంతర్జాతీయ సమాజం నుండి అనేక నూతన సవాళ్లను కూడా మన ముందు ఉంచింది. అయితే మన దేశం ఈ సవాళ్లను తగిన వ్యూహాత్మక విధానాలతో తగురీతిన ఎదుర్కొంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి నేటి వరకూ మనదేశం రోజు రోజుకూ తన విధానాలతో బలపడుతూ, నేటికీ ప్రపంచంలో ఒక గౌరవనీయమైన, గణనీయమైన స్థానానికి చేరుకున్నాము. మనకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో, శాశ్వత స్థానం దక్కే రోజు ఎంతో దూరంలో లేదు.

# భారత్‌తో పొరుగు దేశాల మైత్రి - కొత్త మార్గాలు

గడిచిన 30 సంవత్సరాల్లో సార్క్ దేశాల సమాఖ్య చాలా నెమ్మదిగా కార్యకలాపాలు కొనసాగించింది. ఇందుకు కారణం ఆయా దేశాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడే పరిణామం ఆలస్యంగా జరిగింది. అలాగే ఆయా దేశాల్లో ఆర్థిక ప్రగతి కూడా ఇప్పుడిప్పుడే ఊపందుకుంటోంది. దీంతో భవిష్యత్తుపై అన్ని దేశాల్లోనూ ఆశలు చిగురించాయి. ఒక ఆశావహ వాతావరణం దక్షిణాసియాలో నెలకొంది.

భారతదేశంలో జరిగిన గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు ఓటు వేశారు. ఫలితంగా అంతర్జాతీయ సమాజానికి భారత దేశం వైపు నుంచి సరైన సందేశం వెళ్లింది. దేశానికి చుట్టుపక్కల ఉన్న పొరుగు దేశాలకు కూడా భారత దేశం వైపు దృష్టి మళ్లింది. ప్రధాని మోడీ తన అకుంఠిత దీక్షతో అంతర్జాతీయ సంబంధాలపై దృష్టి సారించారు. గడిచిన సంవత్సర కాలంలో ప్రధాని మోడీ 19 దేశాల్లో పర్యటించారు. అనేక మంది విదేశీ అధినేతలను భారత్‌కు ఆహ్వానిస్తూనే ప్రధాని మోడీ అనే సైతం విదేశాల్లో పర్యటించారు. అనేక దేశాలతో సంబంధాలను దృఢ పరుచుకున్నారు. ప్రపంచ దేశాల నేతలతో సుహృద్భావ సంబంధాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు ఏర్పడేందుకు ప్రధాని మోడీ పర్యటనలు దోహదం చేశాయి.

ప్రస్తుతం భారత ప్రభుత్వం ప్రపంచ దేశాలతో సంబంధాలు మెరుగు పరుచుకునే భాగంగా ముందు పొరుగు దేశాలతో సంబంధాలపై దృష్టి సారించింది. అందులో భాగంగానే ప్రధాని మోడీ తన ప్రమాణ స్వీకారానికి పొరుగున ఉన్న సార్క్ దేశాల ప్రతినిధులను ఆహ్వానించారు. గత ఏడాది మే నెల 26 తేదీన ప్రపంచ దేశాల అధినేతలను సార్క్ దేశాల అధినేతలను ప్రధాని మోడీ స్వయంగా ఆహ్వానించారు. ఈ నిర్ణయంతో భారత్‌లో మారిన రాజకీయ వాతావరణానికి సంబంధించిన స్పష్టమైన సంకేతాన్ని ప్రపంచ దేశాలకు చేరవేసింది. అందులోభాగంగానే ముందుగా పొరుగు దేశాలతో సంబంధాలను మరింత దృఢ పరచు కోవడంతో ఇటు దేశ సమగ్రతను, సరిహద్దుల భద్రతను కాపాడుకునే అవకాశం కలిగింది. దక్షిణాసియాలో కీలకమైన దేశంగా అవతరించిన భారత్ ఇలా ముందడుగు వేయడం పొరుగు దేశాల దృష్టిని సారించింది.

ప్రమాణ స్వీకార మహోత్సవానికి సార్క్ దేశాల అధినేతలను ఆహ్వానించడం ద్వారా ప్రభుత్వ విభాగాలకు సైతం మన విదేశీ సంబంధాలను ముమ్మందు ఎలా

**ఆచల్ కుమార్ మల్హోత్రా,** భారత మాజీ రాయబారి, (అర్మేనియా మరియు జార్జియా). e-mail : achal-malhotra@hotmail.com

వ్యవహరించనున్నాం అనే సంగతి అర్థమైంది. కాగా ఈ సందర్భంగా పొరుగు దేశాలతో అత్యంత కీలకమైన సంబంధాలను ఏర్పరచుకునే అవకాశం ఏర్పడింది. అనంతరం ఆయా దేశాలకు ప్రధాని మోడీ కూడా స్వయంగా వెళ్లి పర్యటనలు జరపడంతో సంబంధాలు మరింత దృఢపడ్డాయి. పలు అంతర్జాతీయ సదస్సుల్లోనూ, తటస్థ వేదికల్లోనూ పొరుగు దేశాల అధినేతలను తరచు కలవడం వల్ల ఆయా దేశాలతో దృఢమైన సంబంధాలు ఏర్పడ్డాయి. ప్రధాని మోడీ తొలి ఏడాది భూటాన్, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో పర్యటించారు. తద్వారా దక్షిణాసియాలో శాంతి పరిఢవిల్లింది. ఇక చైనా పర్యటన వల్ల ఆసియాలో ఒక బలమైన శక్తి అవతరించింది. భవిష్యత్తులో సార్క్ సభ్యదేశాలైన ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్, మాల్దీవులను ప్రధాని పర్యటించే అవకాశం ఉంది. కాగా ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడిని ప్రధాని మోడీ ఇటీవలే కలవగా, పాకిస్థాన్, మాల్దీవుల దేశాధినేతలను ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగినప్పుడు కలిశారు. గడిచిన ఏడాది సమయంలోనే ప్రధానిమోడీ దక్షిణాసియా దేశాలతో పాటు ప్రపంచ దేశాల అధినేతలతో సంబంధాలను దృఢ పరుచుకునేందుకు ఆసక్తి చూపారు. ఒకటి కంటే ఎక్కువ సార్లు పలు సందర్భాల్లో ప్రధాని మోడీ సార్క్ దేశాల ప్రతినిధులతో కలిశారు.

తొలుత విదేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పాటు చేసుకునే క్రమంలో ముందుగా పొరుగున ఉన్న దేశాలతో సంబంధాలు దృఢపరుచుకొని దక్షిణాసియాలో శాంతియుత వాతావరణం ఏర్పడాలని ఆశించారు. దక్షిణాసియా దేశాలతో సంబంధాల ఏర్పాటు నిజానికి చాలా కీలకమైనది. ఆయా దేశాలతో మనం సరిహద్దులను పంచుకోవడమే కాదు ఆయా దేశాలతో సాంస్కృతికంగానూ, భాషా పరంగానూ సారూప్యత కలిగిఉన్నాము. కానీ అదే సమయంలో దక్షిణాసియా దేశాలతో కొన్ని దశాబ్దాలుగా అస్థిర వాతావరణం కొనసాగింది. ఆయా దేశాల్లో జాతుల మధ్య పోరు, హింసాయుత ప్రతిఘటనలు, అణు భయాలు, సైనిక తిరుబాటు లాంటి అస్థిరతలతో పాటు దీర్ఘకాలంగా మత హింస, ఉగ్రవాద సమస్యలు వెంటాడాయి. ఇవే కాక అక్రమ మానవ రవాణా, మాదక ద్రవ్యాల మాఫియా వంటి సమస్యలు సైతం ఆయా దేశాల్లో యదేచ్ఛగా సాగుతున్నాయి. దక్షిణాసియా సువిశాలమైన కీలకమైన, ప్రపంచ జనాభాలో సుమారు 175కోట్ల మంది ప్రజలు జీవిస్తున్న ప్రాంతంగా అవతరించింది. గడిచిన 30 సంవత్సరాల్లో సార్క్ దేశాల సమాఖ్య చాలా నెమ్మదిగా కార్యకలాపాలు కొనసాగించింది. ఇందుకు కారణం ఆయా దేశాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడే పరిణామం ఆలస్యంగా జరిగింది. అలాగే ఆయా దేశాల్లో ఆర్థిక ప్రగతి కూడా ఇప్పుడిప్పుడే ఊపందు కుంటోంది. దీంతో భవిష్యత్తుపై అన్ని దేశాల్లోనూ ఆశలు చిగురించాయి. ఒక ఆశావహ వాతవరణం దక్షిణాసియాలో నెలకొంది. ఈ దేశాల ప్రగతిని ప్రపంచ దేశాలు సైతం నిత్యం గమనిస్తూనే ఉన్నాయి.

ఇదిలా ఉంటే సార్క్ దేశాల్లో భారత్ పాత్ర ఏమిటి అనే ప్రశ్న తెరపైకి వచ్చింది. భారత్ జనాభాపరంగానూ, భౌగోళికంగానూ సార్క్ దేశాల్లో అతి పెద్ద దేశం. అంతేకాదు అత్యంత కీలకమైన దేశం. భారత్ పురోగతిపైనే ఆయా దేశాల ప్రగతి సైతం ఆధారపడి ఉందంటే అతిశయోక్తి కాదు. భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతూనే ఉంది. ప్రజాస్వామ్యాన్ని బలంగా విశ్వసించే దేశాల్లో భారత్ అగ్రశ్రేణిలో నిలిచింది. అంతేకాదు అంతర్జాతీయ సమాజంలో భారత్ ప్రభావం గణనీయంగా పెరిగింది. ఆర్థిక శక్తిగానూ భారత్ అవతరించింది. ప్రపంచ వ్యాప్తంగానూ భారత్ నేడు వర్ధమాన దేశాల్లో ఒక బలీయమైన దేశంగా నిలిచింది. కొన్ని సందర్భాల్లో భారత్ ప్రాభవానికి ఇతర దక్షిణాసియా దేశాలు తమపై పెత్తనం చెలాయించే ప్రమాదం ఉందని భ్రమపడి, చైనాను కొన్ని సందర్భాల్లో తెరపైకి తెచ్చాయి.

భారత్ తన పొరుగుదేశాలకు తన పట్ల బలమైన విశ్వాసాన్ని నెలకొల్పేందుకు ఖాట్మాండు వేదికగా నవంబర్ 26,2014న జరిగిన సార్క్ దేశాల సదస్సును మలుచుకుంది. ఈ సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ..భారత్ దక్షిణాసియాలో బలమైన సంబంధాలు ఏర్పడేందుకు ఐదు పునాదులపై నిలవాలని విశ్వసిస్తుందని ప్రకటించారు. ఆ పునాదులు వాణిజ్యం, పెట్టుబడులు, తోడ్పాటు, ప్రతీ అంశంలోనూ సహకారం, ప్రజల మధ్య సంబంధ బాంధవ్యాలు అని తెలిపారు. అలాగే దేశాల సరిహద్దులు దాటి కనెక్టివిటీ ఏర్పడాలని ప్రధాని మోడీ ప్రకటించారు. కాగా ఈ ప్రక్రియను ఆటంక పరిచే శక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఒక కొత్త ఉదయం ఏర్పడిందని మోడీ ప్రకటించారు. ఈ బంధం ప్రవాహంలా కొనసాగాలని ఆశించారు. అది సార్క్ వేదికమీద అయినా కానీ లేదా సార్క్ వెలుపలా అయినా కానీ పొరుగుదేశాలతో సంబంధాలు దృఢపరుచు కునేందుకు సిద్ధంగాఉన్నట్లు భారత్ ప్రకటించింది. ముందుగా భారత్ పొరుగున ఉన్న దేశాలతో కొనసాగించిన సంబంధాల పరిణామ క్రమాన్ని ఒక సారి పరిశీలిద్దాం...

**భూటాన్...**

హిమాలయ రాజ్యం భూటాన్‌తో భారత్‌కు సుదృఢమైన సంబంధాలున్నాయి. ప్రధాని మోడీ తన తొలి విదేశీ పర్యటనను భూటాన్‌తో శ్రీకారం చుట్టారు. ప్రధాని మోడీ తొలిసారిగా ప్రధాని హోదాలో 2014, జూన్15,16 తేదీలలో భూటాన్‌లో పర్యటించారు. అంతేకాదు ఇరుదేశాల మధ్య మైత్రిని మరింత పటిష్ట పరిచే దిశగా ఈ పర్యటన సాగింది. ఈ పర్యటన ద్వారా పొరుగు దేశాలతో భారత్ ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగించనున్నదో స్పష్టమైన సంకేతాలు వెలువడ్డాయి. ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారంతో పాటు ఇతర అంశాలపై కూడా పలు పరస్పర అంగీకారాలు ఏర్పాటు చేసుకున్నారు. భారత్‌లో అమలవుతున్న పంచ వర్ష ప్రణాళికలను భూటాన్ ప్రశంసించింది. అంతేకాదు జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంలో సైతం ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. ఈ తరహా ఒప్పందంతో భవిష్యత్తులో నేపాల్‌తో ఏర్పడబోయే బంధానికి సంకేతం పంపింది. భూటాన్‌లో ఏర్పాటు చేసే జల విద్యుత్ ప్రాజెక్టులతో అక్కడ ఆర్థిక ప్రగతికి దోహదం కల్పించినట్లయింది. అలాగే ఇరు దేశాల మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు ఏర్పడ్డాయి. దీని ద్వారా భూటాన్‌కు ఆదాయం సంపాదించేందుకు అవకాశం కలిగింది. అలాగే భారత్ కు వ్యతిరేకంగా ఏర్పడిన శక్తులను 2003లో భూటాన్ తన భూభాగంలో అణిచి వేసింది. భారత్‌లో సమగ్రతను కాపాడేందుకు భూటాన్ తనవంతు తోడ్పాటును అందించింది. ఇదే విషయాన్ని ప్రధాని మోడీ భూటాన్ పర్యటనలో పేర్కొన్నారు. భూటాన్– భారత్ పరస్పర సహకారం సార్క్‌లోని ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు అందించింది.

**బంగ్లాదేశ్...**

భారత్ – బంగ్లాదేశ్ సంబంధాలు సుదీర్ఘకాలంగా కొద్ది పాటి బేధాభిప్రాయాలు ఉన్నప్పటికీ స్థిరంగానే కొనసాగుతున్నాయి. బంగ్లాదేశ్ అవతరణకు దారి తీసిన 1971విముక్తి పోరాటానికి భారత్ తోడ్పాటు వల్లే సాధ్యమైంది. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్ లోని రాజకీయ సమీకరణల్లో అవామీ లీగ్ పార్టీ షేక్ హసీనా భారత్‌తో మైత్రి పట్ల సానుకూలంగా ఉంటూ వస్తున్నారు. మరోవైపు బంగ్లాదేశ్ నేషనల్ పార్టీకి చెందిన ఖలీదా జియా, మరియు జమాతే ఇస్లామీ పార్టీలు మాత్రం భారత్‌తో మైత్రిపట్ల కాస్త కఠినంగా ఉంటారనే వార్తలు ఉన్నాయి. గడిచిన కొద్ది సంవత్సరాలుగా బంగ్లాదేశ్‌లో అధికార మార్పిడి బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ, అవామి లీగ్ పార్టీల మధ్యే కొనసాగుతోంది. ఫలితంగా భారత్‌తో సంబంధాలపై ప్రభావం పడుతోంది. ఒక్కో సారి భారత్ అనుకూలంగానూ, ప్రతికూలం గానూ సంబంధాలు కొనసాగుతున్నాయి. మరోవైపు బంగ్లాదేశ్ కేంద్రంగా భారత్ వ్యతిరేక కార్యకలాపాలు సైతం కొనసాగు తున్నాయి. ముఖ్యంగా అక్రమ వలసల ఫలితంగా ఈశాన్య రాష్ట్రాల్లో అస్థిరత ఏర్పడింది. సరిహద్దుల్లో స్మగ్లింగ్ కార్య కలాపాలు కొనసాగుతున్నాయి. అలాగే తీస్తా జలవివాదం, దాంతో సరిహద్దు వివాదం కూడా భారత్ – బంగ్లాదేశ్ సంబంధాలపై ప్రభావం చూపిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ బంగ్లాదేశ్ పర్యటనకు ముందున్న నేపథ్యం కూడా ఇదేనని చెప్పవచ్చు. ఈ సంవత్సరం జూన్ 6,7 తేదీలలో ప్రధాని నరేంద్రమోడీ బంగ్లాదేశ్‌లో తొలిసారిగా పర్యటించారు. ఈ పర్యటనలో ప్రధానంగా 1974 నుంచి వస్తున్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకునే దిశగా అడుగులు పడ్డాయి. వందో రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా 1974 నాటి సరిహద్దు వివాదాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంది కేంద్రప్రభుత్వం. ముఖ్యంగా 4096 కి.మీ సరిహద్దుల క్రమబద్ధీకరణతోపాటు ఇరు దేశాలలోని సుమారు 5లక్షల మంది పౌరులకు కొత్త గుర్తింపును ఇచ్చింది. ముఖ్యంగా సరిహద్దుల్లో సాగుతున్న అక్రమ వలసలు, స్మగ్లింగ్ కార్యకలాపాలను అదుపులో ఉంచేందుకు ఈ చర్య దోహదపడింది.

ఈ పర్యటనలోనే వాణిజ్యం రవాణా సంబంధాలు మరింత మెరుగుపడ్డాయి. ఫలితంగా ఈశాన్య రాష్ట్రాల నుంచి భారత్ లోని ఇతర ప్రాంతాలకు రవాణా సులభం అయ్యింది. అంతకుమునుపు ఈశాన్య రాష్ట్రాల్లోకి ప్రవేశించాలంటే సిలుగురికి చెందిన చికెన్ నెక్ నుంచి వెళ్లాల్సి వచ్చింది. ముఖ్యంగా ఢాకా– షిల్లాంగ్– గువహాటీ, కోల్‌కతా–ఢాకా–అగర్తలా బస్సు సర్వీసులు ద్వారా కొత్త సంబంధాలకు తెరలేచింది. వందలాది కిలోమీటర్లు తగ్గడంతో పాటు ఈశాన్య రాష్ట్రాలకు సమయం కూడా తగ్గింది. అలాగే తీర ప్రాంత నౌకా ఒప్పందం వల్ల సరుకు రవాణాకు ఉన్న అడ్డంకులు తొలగాయి. అంతేకాదు భారత్ పెట్టుబడుల కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లను కూడా బంగ్లాదేశ్ ఏర్పాటు చేసింది. ఉపాధికల్పనతో పాటు రోడ్లు, ప్రజారవాణా, రైల్వేలు, విద్య, వైద్యం తదితర రంగాల్లో బంగ్లాదేశ్‌కు తోడ్పాటు అందించేందుకు భారత్ ముందుకు వచ్చింది. భారత్ – బంగ్లాదేశ్ ఒక కొత్త

శకంలోకి ప్రవేశించాయి. అలాగే ప్రధాని మోడీ చొరవతో కేవలం విద్యుత్ పంపిణీ ఒప్పందాలు, నీటి పంపకాలు లాంటి దీర్ఘకాలిక సమస్యలకు కూడా పరిష్కారం లభించింది. భారత్ నుంచి లభించిన సహకారంతో బంగ్లాదేశ్‌కు మైత్రి బంధం పట్ల చిరకాల విశ్వాసం కలిగింది.

**ఆఫ్ఘనిస్తాన్...**

గత కొద్ది దశాబ్దాలుగా ఆఫ్ఘనిస్థాన్‌లో పూర్తిగా అస్థిరత నెలకొని ఉంది. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ భద్రత విషయంలో భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ప్రస్తుతం నాటో దళాలు కూడా ఆఫ్ఘన్ భూభాగం నుంచి తరలి వెళ్లిపోయాయి. అలాగే ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌లో రాజకీయ అస్థిరత నెలకొంది. ఒకవేళ తాలిబాన్‌లు తిరిగి పుంజుకుంటే భారత్‌కు ప్రతికూల వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్తాన్ నూతన అధ్యక్షుడు మహ్మద్ అష్రఫ్ ఘనీ పదవిని అలకరించారు. నూతన ప్రభుత్వం తన విదేశాంగ విధానంలో భారత్‌కు తొలి ప్రాధాన్యతను ఇచ్చారు. 2015, ఏప్రిల్ 28,29 తేదీలలో అధ్యక్షుడు ఘనీ భారత్‌లో పర్యటించారు. అంతకు మునుపు చైనా, పాకిస్తాన్‌లలో పర్యటించారు. ఈ నేపథ్యంలో భారత్‌లో పర్యటన పట్ల ఆసక్తి నెలకొంది. భారత్‌లో నెలకొని ఉన్న శాంతి, రక్షణ, సౌభ్రాతృత్వం వల్ల ఏ దేశంతోనైనా మైత్రి సంబంధాలు ఏర్పాటు చేసుకునే వీలుందని ఘనీ పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు భారత్ రెండు బిలియన్ డాలర్ల సహాయం చేసింది. అలాగే ఆఫ్ఘన్ సైనికులకు శిక్షణ, లాంటి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. భారత్ - ఆఫ్ఘనిస్తాన్ ఒప్పందాలతో ఒక కొత్త ఒరవడి ప్రారంభమైంది.

**పాకిస్థాన్...**

భారత్ పాక్ సంబంధాలు దేశ విభజన జరిగినప్పటి నుంచి విద్వేష పూరితంగానే సాగాయి. 1948, 1965, 1971 సంవత్సరా ల్లో పాక్‌తో యుద్ధాలు జరిగాయి. అలాగే 1999లో కార్గిల్ పోరులో వైషమ్యాలు కొనసాగాయి. అలాగే సీమాంతర ఉగ్రవాదం, సరిహద్దుల వద్ద ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఇరు దేశాల నడుమ ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ ప్రతీసారీ వెనకడుగు పడుతూనే ఉంది. పాక్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడే నాటికి ఇరు దేశాల మధ్య సంబంధాలు సున్నితమైన దశకు చేరుకున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ప్రమాణస్వీకారానికి సార్క్ దేశాధ్యక్షులను ఆహ్వానించారు. అందులో భాగంగా పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను న్యూ ఢిల్లీ వచ్చారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య మళ్లీ చర్చల వాతావరణం ఏర్పడింది. ఇరు దేశాల మధ్య మళ్లీ మైత్రీ వాతావరణం చిగురు తొడిగింది. కానీ ఇంతలోనే భారత్‌లోని పాక్ హైకమిషనర్ కాశ్మీరీ వేర్పాటు వాదులతో చర్చలు జరిపారు. సరిగ్గా అదే సమయంలో భారత్ విదేశాంగ కార్యదర్శి ఇస్లామాబాద్‌లో పర్యటించనున్నారు. కానీ పాక్ చర్యతో చర్చలకు ప్రతిష్టంభన కలిగింది. దీనిపై భారత ప్రభుత్వం కఠినంగా స్పందిం చింది. హురియత్ లాంటి సంస్థలతో పాకిస్తాన్ హైకమిషనర్ చర్చలు జరపడం వల్ల భారత్‌లోని అంతర్గత వ్యవహారాల్లో పాక్ తల దూర్చినట్లుగా భావిస్తున్నట్లు స్పందించింది. అలాగే కాశ్మీర్ వివాదాన్ని పాకిస్తాన్ గత సంవత్సరం సెప్టెంబర్‌లో ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రస్తావించింది. తద్వారా ఈ వివాదాన్ని అంతర్జాతీయం చేసేందుకు ప్రయత్నించింది. ఈ చర్యలు భారత్ పాక్ సంబంధాల మధ్య అగాథాన్ని పెంచాయి. మరో వైపు భారత ప్రభుత్వం 2015 మార్చి 3న విదేశాంగ కార్యదర్శిని పాకిస్థాన్‌కు పంపింది. సార్క్ దేశాల సదస్సులో భాగంగా ఈ యాత్ర జరిగింది. కొన్ని మీడియా కథనాల్లో పాక్‌తో క్రికెట్ సంబంధాల పునరుద్ధరణ కూడా జరుగుతుందని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ మే31న ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటనలో భారత్ పాక్ సంబంధాలు మూడు అంశాలపై జరగాలని తెలిపారు. తొలి అంశంలో భారత్ పాక్ మధ్య చర్చలు శాంతియుత వాతావరణం లో జరగాలి. రెండో అంశం ఇరు దేశాల చర్చల్లో మూడో దేశం మధ్యవర్తిగా ఉండేందుకు వీలు లేదు. మూడో అంశం షిమ్లా, లాహోర్ ఒప్పందాల ఆధారంగానే చర్చలు జరగాలి.

నిజానికి భారత్ పాక్ సంబంధాల మధ్య కాశ్మీర్ వివాదం మాత్రమే కాదు పాక్‌లోని అస్థిరతతో పాటు సైనిక నియంతృత్వం, ఐఎస్ఐ గూఢచారి విభాగం ప్రభావం, ఛాందస సంస్థలు, ఇతర శక్తులే కారణం. ఇవి పాక్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని అస్థిర పరిచే శక్తులుగా మారాయి. సానుకూల వాతావరణం ఏర్పడినప్పుడే ఈ పరిస్థితి మారే అవకాశం లేకపోలేదు.

**శ్రీలంక...**

నిషేధిత ఎల్టీటీఈ గ్రూపును 2009లో శ్రీలంక సైన్యం అణిచివేసింది. దీంతో అప్పటి నుంచి భారత్ కొత్త తరహా సంబంధాలకు తెరలేపింది. మొదటిది

శ్రీలంక తమిళుల పట్ల అక్కడి ప్రభుత్వంతో సంప్రదించి వారి హక్కులను కాపాడాల్సిందిగా పదమూడవ చట్టం ద్వారా కోరడం. రెండవది అలాగే శ్రీలంక తమిళులకు వారి ప్రభుత్వం పట్ల విశ్వాసం కలిగించేలా ఉంచేందుకు చర్యలు తీసుకోవడం సమానత్వం, సమన్యాయం, ఆత్మ గౌరవం సాధించేందుకు శ్రీలంక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం. ఇక మూడవది జాతుల మధ్య పోరులో ధ్వంసమైన ఉత్తర శ్రీలంకలో మౌలిక సదుపాయాల కల్పనకు పెట్టుబడులు, నాలుగవది దేశీయంగా తమిళ పార్టీల డిమాండ్లను అంగీకరిస్తూనే జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు కృషి, ఐదవ అంశం శ్రీలంకలో పెరుగుతున్న చైనా ప్రభావాన్ని గమనించడం ఇక చివరిగా స్థానిక మత్స్యకారుల వివాదాలను పరిష్కరించడం లాంటి అంశాల ఆధారంగా శ్రీలంకతో సంబంధాలు కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటోంది.

గతంలో శ్రీలంక అధ్యక్షుడు మహీంద్ర రాజపక్ష అక్కడి తమిళ మైనారిటీ ప్రజల హక్కులను గుర్తించలేదు. అలాగే చైనాతో ఎక్కువగా సన్నిహిత సంబంధాలు చేసుకున్నారు. ఫలితంగా చైనా శ్రీలంకను స్థావరంగా చేసుకొని తన ప్రాభావాన్ని పెంచుకునే ప్రయత్నం చేసింది. అలాగే 2012-2013లో ఐరాస మానవహక్కుల కౌన్సిల్ ముందు భారత్ శ్రీలంకకు వ్యతిరేకంగా ఓటు వేసింది. ఈ నిర్ణయం శ్రీలంకకు రుచించలేదు. ఇదిలా ఉంటే భారత్‌తో పాటు శ్రీలంకలో కూడా కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అలాగే ఈ ఏడాది మొదలు నుంచి నాలుగు సార్లు ఉన్నత స్థాయి సమావేశాలు ఇరు దేశాల మధ్య జరిగాయి. ఇందులో భారత్‌లో శ్రీలంక అధ్యక్షుడి పర్యటన, ప్రధాని మోడీ శ్రీలంక పర్యటన కూడా ఉన్నాయి. ఇరు దేశాలు మైత్రి సంబంధాలు కొనసాగించేందుకు పలు తీర్మానాలు చేశారు. అలాగే అనేక అంశాలతో పాటు శ్రీలంక తమిళుల రక్షణ అంశం కూడా ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో పాటు మత్స్య కారుల సమస్య పరిష్కారానికి కూడా అంగీకారం కుదిరింది. దీంతో పాటు శ్రీలంక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు జరిగాయి. ఇరు దేశాల్లో నూతన రాజకీయ నాయకత్వం కొత్త బంధానికి తెరతీసింది. అలాగే శ్రీలంక నూతన నాయకత్వం భారత్ చైనా సంబంధాలపై సమతూకంగా వ్యవహరిస్తోంది.

**నేపాల్...**

గత కొద్ది సంవత్సరాలుగా భారత్-నేపాల్ సంబంధాల్లో కొద్దిగా స్తబ్దత నెలకొంది. అయితే నేపాల్‌లోని పలు జాతీయ వాద శక్తులు ఇరుదేశాల మధ్య మైత్రి నెలకొనాలని ఆశించాయి. 1950 నాటి సంబంధాలు కొనసాగాలని ఆశించారు. కారణం ఏమిటంటే నేపాలీలు భారతీయులతో సమానంగా ఉపాధి పొందేందుకు భారత్‌లో స్వేచ్ఛగా తిరిగేందుకు అవకాశం ఎన్నో సంవత్సరాలుగా ఉంది. ముఖ్యంగా నేపాల్ దేశం తీర ప్రాంతం లేని దేశం కారణంగా భారత్‌తో సంబంధాలు తప్పనిసరి పరిస్థితి ఉంది. అందుకే భారత్ నేపాలీ పౌరులను మన దేశంలో స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కలిపించింది. అయితే ఇటీవలి కాలంలో భూటాన్ తరహాలోనే జలవిద్యుత్ ఒప్పందాలను నేపాల్‌తో చేసుకునేందుకు భారత్ ఆసక్తి చూపుతోంది. అంతేకాదు నేపాల్‌లో ఆనకట్టల నిర్మాణం వల్ల దిగువ రాష్ట్రాల్లో వరదలను కూడా అరికట్టవచ్చనేది భారత్ ఉద్దేశ్యంగా ఉంది. మరో వైపు నేపాల్ రాజరిక వ్యవస్థతో పాటు మావోయిస్టుల నిర్బంధం లాంటి సమస్యలను చూసి ప్రస్తుతం ప్రజాస్వామ్య దశలో ఉంది. నూతన రాజ్యాంగం నిర్మాణ దశలో ఉంది.

ప్రధాని నరేంద్ర మోడీ గత ఏడాది ఆగస్టులో నేపాల్‌లో పర్యటించారు. ఈ పర్యటన చరిత్రాత్మకమైనది. గడిచిన 17 సంవత్సరాల్లో తొలి భారత్ ప్రధాని పర్యటన ఇది. ప్రధాని నరేంద్ర మోడీ ఈ సందర్భంగా నేపాల్ పార్లమెంట్‌లో గౌరవ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా 1950 నాటి ఒప్పందాలను కొనసాగించేందుకు నేపాల్ వర్గాలు సైతం ముందుకు వచ్చాయి. ఈ సందర్భంగా నేపాల్ అంతర్గత వ్యవహారాల్లోకి భారత్ కల్పించుకోదని భరోసానిచ్చారు. అలాగే అనేక ప్రాజెక్టులను నిర్మించేందుకు భారత్ ముందుకు వచ్చింది. ముఖ్యంగా పంచేశ్వర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, ఎగువ కర్నాలి హైడ్రో పవర్ ప్రాజెక్టులలో భారత్ సహకారం అందించేందుకు ముందుకు వచ్చింది. నేపాలీల భరోసాను మరింత బలోపేతం చేసేందుకు ఇరుదేశాలు మరింత మైత్రితో ముందుకు సాగాలని తీర్మానించాయి.

**ముగింపు...**

గడిచిన సంవత్సర కాలంలో దక్షిణాసియా దేశాలలో ఒక ఆరోగ్యరమైన విదేశాంగ విధానం అమలైంది. ఫలితం దేశాల నడుమ విశ్వాసం నెలకొన్నది. అలాగే భారత్‌పై విశ్వసనీయత పెరిగింది. ఇరు దేశాల సంబంధాలను ఆటంక పరిచే సమస్యలకు పరిష్కారం లభించింది. అలాగే వాణిజ్య సహకారం, అభివృద్ధి, పలు అంశాల్లో సహాయ సహకారాలు పెరిగాయి. అలాగే సమస్యల పరిష్కారానికి ఒక సులువైన మార్గం లభించింది. ■

# భారత అమెరికా భాగస్వామ్యం : నూతన బంధాలు

**భారత్ అమెరికా పౌర అణు ఒప్పందం కేవలం అణుశక్తికి మాత్రం సంబంధించింది కాదు. అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై 1974 నుంచి విధించిన ఆంక్షలను అమెరికా ఎత్తివేయడానికి కూడా సంబంధించినది. ప్రపంచంలో నాలుగు కూటములకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్నంతటినీ శాసించగల సామర్థ్యం ఉంది. అవి- అణు ఇంధన సరఫరా బృందం, క్షిపణి సాంకేతిక పరిజ్ఞాన నియంత్రణ బృందం, వాస్‌నార్-ఆస్ట్రేలియా బృందాలు.**

భారత్‌కు 1947లో స్వాతంత్ర్యంవచ్చిన తరువాత-భారత్, అమెరికా సంబంధాలు ద్వైపాక్షికంగా ఒకరకంగా, అంతర్జాతీయంగా మరోరకంగా ఉంటున్నాయి. ప్రజాస్వామ్య విలువలు, నాగరికతా విలువలు రెండు దేశాలను ఒకటిగా చేయడానికి అప్పటి నుంచీ ప్రయత్నిస్తూనే ఉన్నాయి. అయితే అంతర్జాతీయ స్థాయి సంబంధాల్లో మాత్రం కాస్త ఎడమొహం, పెడమొహంగా వ్యవహరిస్తూ వచ్చాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడం, 1989లో అంతర్యుద్ధం లాంటి వాతావరణం తగ్గడం లాంటి పరిణామాల తర్వాత రెండు దేశాల మధ్య ఇచ్చిపుచ్చు కోవడానికి మార్గం సుగమమయింది.

అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు హయాం నుండి ప్రతి ప్రధాని కాలంలో ఈ దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయి. మధ్యలో ఒకసారి అంటే మే, 1998లో వాజ్‌పేయి హయాంలో భారత్ జరిపిన అణు పరీక్షలు రెండుదేశాల మధ్య ఓ పెద్ద అడ్డుగోడను నిలిపాయి. గ్లెన్ సవరణ కింద అమెరికా భారత్‌పైఆంక్షలు విధించేదాకా వెళ్ళింది. అయితే జస్వంత్‌సింగ్ - స్ట్రోబ్‌టాల్‌బోట్ చర్చలు ఈ పరిస్థితిని అధిగమించడానికి కొంతమేర తోడ్పడ్డాయి. ఆ తర్వాతే ప్రపంచస్థాయిలో భారత్‌స్థానాన్ని, దాని పాత్రను అమెరికా నిజాయితీగా గుర్తించడం ప్రారంభమయినప్పటి నుండి సన్నిహితత్వం మరింత పెరిగింది. నిఖార్సయిన శక్తితో ఎదుగుతున్న భారత్‌ను ప్రపంచంలోని ఇతర అణు, సాంకేతిక నియంత్రణ కూటములకు చెందని దేశంగా చూడడం ఇక కుదరదని అమెరికా గుర్తించింది. ప్రస్తుతమున్న ఆర్థిక, భద్రతా వ్యవస్థలో భారత్‌ను ఎలాగయినా సర్దడం లేదా ఇతర దేశాల మెడవంచయినా దానికి స్థానం కల్పించడం అవసరం అని కూడా అది గుర్తించింది. అంతర్యుద్ధ కాలంలో భారత్ అలీన దేశంగా ఉన్నప్పటికీ దానిని మిత్రదేశంగా పరిగణించినా, నమ్మదగిన భాగస్వామిగా పరిగణించలేదు. అంతకంటే ఘోరం ఏమిటంటే – 1971–72 బంగ్లాదేశ్ విముక్తిపోరాటం కాలంలోనూ, చైనా అమెరికాలు దగ్గరవుతున్న దశలోనూ భారత్‌ను పైకిప్రకటించని సోవియట్‌మిత్రదేశం గా భావించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న దేశాల హోదా నేపథ్యంలోనూ,

**కె.సి.సింగ్,** మాజీ సెక్రటరీ, విదేశీ వ్యవహారాల శాఖ, e-mail : ambksingh@gmail.com

భారత్ ఆర్థిక వ్యవస్థ పరిపక్వతను ప్రదర్శిస్తుండడంతోనూ భాగస్వామిగా భారత్ ఆకర్షణ మరింత ప్రస్ఫుట మయింది.

క్లింటన్ అధ్యక్షుడిగా ఉన్నకాలంలో, వ్యూహాత్మక సహకారానికి ఆర్థిక భాగస్వామ్యంపట్ల అమెరికా సుముఖత చూపింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం- భారత మార్కెట్‌ల సైజు, సామర్థ్యం చూసి తలపక్కకు తిప్పలేకపోవడమే ! ఇది అమెరికాలోని పెద్ద మార్కెట్లలో కదలిక తీసుకువచ్చింది. చివరకు 1999లో అమెరికా అధ్యక్షుడు స్వయంగా భారత్‌కు వ్యాపార అభివృద్ధి యాత్ర చేపట్టేలా చేసింది. దీనికి వాణిజ్య మంత్రి రోన్ డ్రౌన్ నాయకత్వం వహించారు. 1999నుంచి భారత్ అమెరికా సంబంధాల సరళిలో, వేగంలో చాలా మార్పు వచ్చింది. అధ్యక్షుడు బిల్‌క్లింటన్ 2000లో భారత్ సందర్శించగా, 2001లో వాజ్‌పేయి అమెరికా సందర్శించారు. అదికూడా జంట టవర్ల కూల్చివేత తరువాత ! ప్రభుత్వేతర శక్తులనుంచి ప్రపంచస్థాయిలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను అధిగమించడానికి భారత దేశ అవసరాన్ని అమెరికా గుర్తించనారంభించింది. అధ్యక్షుడు జార్జి బుష్ ఈ రెండు దేశాల సంబంధాలను సమీక్షిస్తూ – ఏషియాలోని కొత్త భద్రతా వలయంలో చైనా ఎదుగుదలను సమతుల్యం చేయాలంటే పటిష్టమైన భారత్ కీలకం అని విశ్వసించారు. ఈ రెండు ముఖ్య పరిణామాలు అమెరికా విదేశీ విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

ఇక అప్పటినుంచి రెండు దేశాలకు చెందిన కార్యాచరణబృందాలు ఉన్నత స్థాయిలో సమావేశమవుతూ ఇరుపక్షాలమధ్య సంబంధాలను నిర్మాణాత్మకంగా రూపొందించడం మొదలుపెట్టాయి. ఈ నేపథ్యంలోనే మోదీ ప్రభుత్వానికి అమెరికాకు మధ్యచోటుచేసుకుంటున్న సంబంధాలను చూడాల్సి ఉంటుంది. ఉదాహరణకు భారత్ అమెరికా పౌర అణు ఒప్పందం కేవలం అణుశక్తికి మాత్రం సంబంధించింది కాదు. అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై 1974నుంచి విధించిన ఆంక్షలను అమెరికా ఎత్తివేయడానికి కూడా సంబంధించినది. ప్రపంచంలో నాలుగు కూటములకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్నంతటినీ శాసించగల సామర్థ్యం ఉంది. అవి- అణు ఇంధన సరఫరా బృందం, క్షిపణి సాంకేతిక పరిజ్ఞాన నియంత్రణ బృందం, వాస్‌నార్- ఆస్ట్రేలియా బృందాలు. అభివృద్ధి చెందిన దేశాల స్థాయిని ముఖ్యంగా చైనాని అందుకోగల పోరాట స్ఫూర్తిని భారత్ చూపితే అంతర్యుద్ధకాలంలో వేసిన సంకెళ్లనుండి భారత్‌ను విముక్తి చేయడం అవసరమని అమెరికా గుర్తించింది.

అయితే ఆర్థికపరంగా, బ్యాంకుల పరంగా యూరోజోన్‌పరంగా తలెత్తిన సంక్షోభాలలో అమెరికా ఉండడంవల్ల, బయట ప్రతికూల వాతావరణం కారణంగా ఆర్థికపరంగా నిర్ణయాలు తీసుకోలేని నిస్సహాయత భారత్‌వైపునుండి ఉండడంవల్ల ద్వైపాక్షిక సంబంధాలు ఆ కాలంలో మందకొడిగా సాగాయి.

రెండుదేశాల మధ్య అద్భుతమైన ద్వైపాక్షిక సంబంధాలు స్తంభించిపోయి ఉన్న దశలో నరేంద్రమోదీ ప్రధాని పదవిని చేపట్టారు. ఉభయ పక్షాలూ కన్న పెద్ద కలలు కరిగిపోతున్న దశలో మళ్ళీ వ్యక్తిగత సంస్థలు, సాధారణ ప్రభుత్వ శాఖలు తమతమ రంగాల్లో పురోగతికి ప్రయత్నాలు ప్రారంభించాయి. తమ దగ్గర ఆహార నిల్వలు పేరుకుపోతున్నా అమెరికా దాని ఊసే ఎత్తడం లేదన్న కారణంతో దోహాలో జరిగిన వాణిజ్య చర్చలను భారత్ స్తంభింపచేసింది. భారత్ పార్లమెంట్ అణుచట్టాన్ని ఆమోదించడంతో అమెరికా అహం దెబ్బతిన్నది. ముడి ఇంధనం సరఫరాదార్లపై విధించిన ఆంక్షలను వారు నెరవేర్చలేరని అమెరికా అభిప్రాయపడింది. భారత్‌లోని మేధోపరమైన హక్కుల అంశంపై అమెరికా కాంగ్రెస్ దృష్టి పెట్టనారంభించింది. భారత ఐటిరంగం ఉద్యోగుల అవకాశాలను దెబ్బతీసే వీసా నిబంధనలను అమెరికా అధ్యక్షుడు ఎగదోస్తున్నారని భారత్‌లో అనుమానాలు మొదలయ్యాయి. ఉభయ పక్షాలు శిఖరాగ్రసమావేశాలద్వారా పైనుంచి కింది వరకు జోక్యం చేసుకోవడం ద్వారా తిరిగి సంబంధాలను బలపేతం చేసుకోవాల్సిన సమయం వచ్చేసింది.

గత సెప్టెంబర్‌లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటిస్తే, జనవరిలో అధ్యక్షుడు ఒబామా భారత్‌ను సందర్శించారు. అమెరికా అధ్యక్షుడు తనపదవీ కాలంలో రెండోదఫా భారత్ సందర్శించడం ఇదే ప్రథమం. అలాగే రిపబ్లిక్ దినోత్సవాల్లో ముఖ్యఅతిథిగా అమెరికా అధ్యక్షుడు పాల్గొనడం కూడా ఇదే ప్రథమం. ద్వైపాక్షికంగా చిగురిస్తున్న ఆశలకు ఈ రెండు పర్యటనలు మొగ్గతొడిగాయి.

ప్రపంచ వాణిజ్యసంస్థ ఆహార నిల్వల సమస్యను కూడా చేపట్టడానికి, అదికూడా వెంటనే చేపట్టడానికి అమెరికా అంగీకరించడంతో ఒక అడ్డంకిని దాటినట్లయింది. ఒబామా తదుపరి భారత పర్యటనలో అణు సమస్యను కూడా పరోక్షంగా పరిష్కరించడానికి రంగం సిద్ధమవు తున్నది. లోగడ ఉభయదేశాల నేతలు తమ పర్యటనలు ముగిసిన తర్వాత విడుదల చేసిన సంయుక్త ప్రకటనలు ఈ నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. ఒబామా విషయంలో మోదీ చూపుతున్న శ్రద్ధాసక్తులు గత ఏడాదికాలంలో భారత్- అమెరికా సంబంధాలకు ఒక ఊపునిచ్చాయి. గత సెప్టెంబర్‌లో వాషింగ్టన్‌లో జరిగిన చర్చల్లో మొత్తం అన్ని సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. వాటిని సంయుక్త ప్రకటనలో కూడా చేర్చారు. వాణిజ్యపరంగా 100 బిలియన్ డాలర్లున్న లావాదేవీలు ఐదు రెట్లుపెరిగాయి. మౌలిక సౌకర్యాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిఫార్సు చేశారు. మేధోహక్కుల సమస్య పరిష్కారానికి ఒక ఉన్నతస్థాయి కమిటీని

నియమించారు. హెచ్-1 వీసాల విషయంలో ఎటువంటి కచ్చితమైన హామీ లభించక పోయినా, సమాచార సాంకేతికరంగం అందిస్తున్న సేవలను గుర్తించారు. తయారీ రంగంలో, నైపుణ్యాల అభివృద్ధిరంగంలో కొత్త భాగస్వామ్యాలపై చర్చలకు తెరతీశారు. వాతావరణాన్ని ప్రభావితం చేయని పునరుత్పాదక ఇంధన వనరుల (సౌర, వాయు..) అభివృద్ధి దిశగా కృషి ప్రారంభమయింది. పారిస్‌లో ఇటీవల జరిగిన చర్చల్లో ఈ మేరకు భాగస్వామ్యాలు కూడా కుదిరాయి. భారత్‌లో కర్బనీకరణ తక్కువగా ఉండే వ్యవస్థకు మారడానికి అమెరికా వందకోట్ల డాలర్ల బ్యాంకు సహాయాన్ని ప్రకటించింది. రక్షణరంగంలోనూ, స్వదేశ భద్రత విషయంలోనూ ప్రస్తుత ఒప్పందాలను కొనసాగించాలని, మలబార్ నౌకాదళ విన్యాసాలు ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఉగ్రవాదాన్ని ఉమ్మడిగా, గట్టిగా ఎదుర్కోవడానికి రెండు దేశాలు తమ దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నాయి. భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ వెలుపలనుండి పనిచేస్తున్న లష్కర్-ఇ-తోయిబా, డి-కంపెనీలతో సహా అన్నింటి జాబితాను సిద్ధం చేశారు. సెప్టెంబర్ 26, 2011న పాకిస్థాన్ ప్రేరేపిత ముంబాయి దాడి నిందితులను త్వరగా పట్టుకోవాల్సిన ఆవశ్యకతను కూడా గుర్తించారు. ఇలా పాక్‌వైపు వేలుచూపుతూ ఈ రెండు దేశాలు కలిసిచేస్తున్న ప్రయత్నం ఆ దేశానికి సకాలంలో పంపుతున్న సందేశం అవుతుంది.

ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం, అంతరిక్షం, ఆరోగ్య సహకారం... రంగాలు భారత దేశ తయారీ రంగాన్ని 21వ శతాబ్దంలో కొత్త పుంతలు తొక్కిస్తాయని భావిస్తున్నారు. ఇంధన ధరలుతగ్గడంతో తయారీ రంగం నుండి చాలా ఉద్యోగావకాశాలు అమెరికాకు తిరిగి వెళ్ళినా, మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న మేక్ ఇన్ ఇండియా (భారత్‌లో తయారీ) విధానంతో నిర్దిష్ట రంగాలలో కొత్త భాగస్వామ్యాలను ఆకర్షించ వచ్చు. ప్రపంచంలో కాదు, ఆసియాలో కూడా ఉత్తమర్యాంకింగ్‌లకు చేరుకోలేని భారత విశ్వవిద్యాలయాలు చాలా వేగంగా పురోగతి సాధించడానికి మోడి చేపట్టిన **GIAN- Global Initiative of Academic Network** ఇతోధికంగా ఉపయోగపడుతుంది. ఈ పథకం కింద ఏటా వెయ్యిమంది అమెరికా విద్యావేత్తలు భారత్‌కు వచ్చి పాఠాలు బోధిస్తారు.

ఆరోగ్యరంగంలో-ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న అంటువ్యాధులకు వ్యాధినిరోధక మందులను (వ్యాక్సిన్లను) కనుగొనడంలో సహకరించుకోవాలని ప్రతిపాదించారు. భారత్‌లో ఆరోగ్యరంగానికి సంబంధించి నంతవరకు ధనికులకు ప్రపంచస్థాయి ఆసుపత్రులు అందుబాటులో ఉండగా, సామాన్యులకు కనీస ఆరోగ్య సౌకర్యాలుండడంలేదు.

మోడి ఆశిస్తున్న Act East (కార్యాచరణ తూర్పుకు మళ్లించండి), అలాగే ఒబామా ఆశిస్తున్న ఆసియాలో సమతుల్యతలను దృష్టిలో పెట్టుకుని వ్యూహాత్మక ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు సంయుక్త ప్రకటన సూచించింది. చైనా ప్రతిపాదిస్తున్న ఒక బెల్టు-ఒక రోడ్డుకు, హాబ్‌కు సమాధానంగా మధ్య, దక్షిణ, తూర్పు ఆసియాలతో అనుసంధానత పెంచాలని భారత్ అమెరికా భావిస్తున్నాయి. చైనాను దృష్టిలో పెట్టుకుని ఆసియా-పసిఫిక్‌లలో ప్రాంతీయ భద్రత, శాంతిని సిఫార్సుచేశారు. ముఖ్యంగా దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛా నౌకాయానం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు.

గత జనవరిలో ఒబామా భారత్ పర్యటించినప్పుడు మూడు సంయుక్త ప్రకటనలు జారీ చేశారు. లోగడ ప్రస్తావించిన అంశాలే అయినా వీటిని మరింత విపులంగా ప్రకటించారు. వాటిలో ప్రత్యేకంగా చెప్పుకోవలసింది మైత్రీ ప్రకటన. దాని ప్రకారం అంతర్జాతీయ భద్రత, ప్రాంతీయ, ప్రపంచ శాంతి, అభ్యున్నతి, సుస్థిరత సాధనకు మున్ముందు ఏకోన్ముఖ ప్రణాళికతో సాగాలని తీర్మానించినట్లు ఈ ప్రకటన తెలిపింది. ప్రజాస్వామ్య, ప్రాథమిక హక్కులవంటి వాటి విషయంలో ఉమ్మడి విలువలనుకూడా ఇందులో ప్రస్తావించారు. పారదర్శక, నియంత్రిత మార్కెట్లకు కట్టుబడి ఉండాలని, వాతావరణ మార్పులు, స్థిర అభివృద్ధివంటి బాధ్యతలను కూడా దీనిలో పేర్కొన్నారు. ప్రభుత్వాధినేతల మధ్య, జాతీయ భద్రతా సలహాదారుల మధ్య నేరుగా మాట్లాడుకునే (హాట్‌లైన్) సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని కూడా ప్రతిపాదించారు.

రెండో ప్రకటన ఆసియా పసిఫిక్‌లకు చెందిన ఉమ్మడి వ్యూహ ప్రణాళిక. ఈ ప్రాంతమంతా నియంత్రిత వ్యవస్థ ఉండేవిధంగా ప్రజాస్వామ్య దేశాలుగా రెండు పక్షాలు కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చారు. ప్రకటనలో పైకి చెప్పని దేశం చైనానే అయినా, సింగపూర్‌లో జరిగిన షాంగ్రీలా చర్చలకు భారత్ తమ రక్షణ మంత్రిని పంపినా, అమెరికా వైపు భారత్ మొగ్గుతున్నట్లు కనిపిస్తున్నది. ఆరు దశాబ్దాల అలీన విధానానికి ఇక తిలోదకాలేనని కొందరు రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తే మరికొందరు అలీనకాదు బహులీన అని చమత్కరించారు. (అలీన అంటే ఏ ఒక్క దేశంతోనో, కూటమితోనో అంటకాగక పోవడం : బహులీన అంటే అందరితో సఖ్యత నెరపడం).

రక్షణ రంగంలోకూడా అడుగులు వేగంగానే పడుతున్నాయి. అమెరికా విదేశాంగ మంత్రి ఆష్టన్‌కార్టర్ ఈ జూన్ 2, 3 తేదీల్లో భారత్‌వచ్చారు. కొత్తగా పదేళ్ళ ఒప్పందాన్ని కుదుర్చు కున్నారు. మేక్ ఇన్ ఇండియా కు అనుగుణంగా విమాన వాహన నౌకలు, జెట్ ఇంజన్లకు అమెరికా సాంకేతిక పరిజ్ఞానం ఇవ్వడానికి ఇది వీలు కల్పిస్తుంది. విమాన

*తరువాయి 16వ పేజీలో...*

# మోడీ ప్రభుత్వ ఏడాది పాలన - అంతర్జాతీయ సంబంధాల సారథిగా రక్షణ శాఖ

**ప్రధానమంత్రి నరేంద్రమోడీ దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా చేసిన సంయుక్త ప్రకటనలో 10 అంశాలలో ఏడు అంశాలు రక్షణ సహకారానికి సంబంధించినవే కావడం గమనార్హం. వీటిలో ప్రధానంగా నౌక నిర్మాణ కేంద్రాలు, నావికాదళాల మార్పిడితోపాటుగా భారత నావికా దళానికి యుద్ధనౌకలను మొదటగా దక్షిణ కొరియాలో నిర్మించి తర్వాత దేశీయంగా ఇతర పనులు చేపట్టడానికి ఇరు దేశాలు భాగస్వామ్యమయ్యాయి.**

అంతర్జాతీయ సంబంధాలలో గత సంవత్సరకాలంగా భారతదేశం అత్యున్నత స్థాయికి చేరుకుంది. గత ఏడాది పాలనలో మనదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేవిధంగా పనితీరు కనబర్చి అంతర్జాతీయ సంబంధాలు అభివృద్ధి చేసుకుంది అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. భిన్న దేశాలతో సౌభ్రాతృత్వ సంబంధాలను పెంచుకోవడం ద్వారా భారతదేశ ఉన్నతిని, ఎన్‌డిఎ ప్రభుత్వం తన సంవత్సర పాలనలో మరింత పెంపొందించింది. భద్రత మరియు విదేశీ విధానం అన్న రెండు అంశాలు ఒక దాని కొకటి తత్సంబంధం కలిగిన అంశాలు. కనుక, ఒక దేశం యొక్క భద్రత స్థాయి, అంతర్జాతీయ సంబంధాల పాలనను నియంత్రిస్తుంది. రక్షణ సన్నద్ధత అనేది భద్రతా అంశాలలో అతి ముఖ్యమైనది. ఎన్‌డిఎ ప్రభుత్వ భద్రత విషయాలు, రక్షణ శాఖ సన్నద్ధతను పెంచటానికి అంతర్జాతీయ సంబంధాలు ఏమేరకు ప్రభావితం చేశాయో ఈ వ్యాసం తెలియచేస్తుంది.

ముఖ్యంగా రక్షణశాఖలో రక్షణ పరికరాల దిగుమతుల్లో అతిపెద్ద దేశం భారతదేశం. ఈ మిలటరీ పరికరాలలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, వివాదాలతో ప్రభుత్వం తన విధానాలను మార్చుకునేంతగా ఒత్తిడులు వచ్చాయి. వాటికి ముఖ్య ఉదాహరణే ప్రఫాక్షన్ -2 పరీక్షల వలన విధించిన ఆంక్షలు. ఈ ఆంక్షల వలన రక్షణశాఖకు కత్తిమీద సాములాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుత ప్రభుత్వం, భారతదేశం మిలటరీ పరికరాల దిగుమతులలో అగ్రగామిగా ఉన్న ప్రతిపాదికను ఆధారం చేసుకొని విదేశీ సంస్థలను భారత్‌లో తయారీ అన్న నినాదానికి దగ్గరగా ఆకర్షించింది. భారత్‌లో తయారు చేయ దలచిన విదేశీ సంస్థలకు భారీగా ఆర్డర్లు ఇవ్వటమే గాక చౌకగా కార్మిక శక్తిని అందిస్తుండటం వలన, రక్షణ శాఖకు తమ అవసరాలకు తగినట్లు పరికరాలు అందటమేగాక అనేక మందికి ఉపాధి లభించి, భారత్‌లో కొత్త సాంకేతికతను పరిచయం చేయటం జరుగుతుంది. ఈసాంకేతికతను పరిచయం చేసే క్రమంలో ఏమైనా అడ్డంకులు ఏర్పడితే వాటిని తొలగించటానికి వీలుగా విదేశీ ప్రభుత్వాలతో సంబంధాలు మరింత సుదృఢంగా చేసుకోవడం మన ప్రభుత్వానికి ఎంతైనా ఆవశ్యకం.

**అలోక్ బన్సల్,** ఆచార్యుడు, న్యూఢిల్లీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, న్యూఢిల్లీ. e-mail : alokhansal-nda@yahoo.co.in

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రమాణ స్వీకారానికి పొరుగు దేశాలని ఆహ్వానించటం ద్వారా, భారత రక్షణ దళాలు వాటికి ప్రమాదకరం కాదనీ, ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ అంతర్జాతీయ ప్రమాద ఘటనలలోనూ వాటికి తోడ్పాటు నందిస్తాయని చెప్పకనే చెప్పినట్లయింది. అందుకు తగినట్లే నేపాల్ భూకంపం దుర్ఘటనలో భారత సేనలు అక్కడి సహాయక చర్యలలో నిమగ్నమై తమ తోడ్పాటుని అందించాయి. అదేవిధంగా ఇరాక్ మరియు ఒమెన్‌లో జరిగిన గొడవల సమయంలో మన దేశ పౌరులతోపాటుగా పొరుగు దేశాల పౌరులను కూడా అక్కడి నుండి తరలించటం జరిగింది. ఈ సంవత్సరం కూడా, భారత్ మిగతా దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలతో రక్షణ దళాలను బలోపేతం చేసేవిధంగా వ్యవహరిస్తోంది.

మొదటిసారిగా దక్షిణాసియాకు ఆవల జపాన్‌తో జరిగిన ఒక ద్వైపాక్షిక పర్యటనలో ప్రధానమంత్రి ఇరుదేశాల బంధాన్ని ప్రపంచస్థాయి కీలక భాగస్వామ్యం' స్థాయికి తీసుకెళ్ళి రక్షణ సహకారానికి సంబంధించిన ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇరుదేశాలు తమ ద్వైపాక్షిక రక్షణ సంబంధాలను పటిష్ఠం చేసుకోవడానికి, ముఖ్యంగా పరికరాలు, ఉపకరణాల మార్పిడికి నిర్ణయించాయి. దీనిలో భాగంగా జపాన్ తన అధునాతన యుఎస్-2 ఉభయచర విమానాలను భారతదేశానికి అందించడానికి చర్చలు వేగవంతం చేసింది. ఇరు దేశాలు తరచుగా ఉమ్మడిగా నౌకాదళ విన్యాసాలను నిర్వహించాలని కూడా నిర్ణయించారు. ముఖ్యంగా జపాన్, హెచ్ఎఎల్ సహా మరొక ఐదు భారత్ రక్షణ సంస్థలపై 1998లో ప్రొఖ్రాన్ అణు పరీక్షల తర్వాత విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. ప్రధానమంత్రి మోడీ జపాన్ కంపెనీలను భారతదేశంలో పెట్టుబడి పెట్టవలసిందిగా ఒత్తిడి చేసి వారికి అన్ని రకాలుగా తోడ్పాటుని అందిస్తామని హామీ ఇచ్చారు.

ఆ పర్యటన అనంతరం ప్రధానమంత్రి చేసే ప్రతి విదేశీ పర్యటన తరువాత విదేశీ మంత్రులు ఆయా దేశాలకి చేరుకోవటం ఆయా దేశాల ప్రతినిధులు మన దేశానికి పర్యటనకు రావడం జరుగుతున్నది. ఈ పర్యటనల వల్ల రక్షణ శాఖకు ఆయా దేశాల నుంచి సహకారం అందటంతో కీలక అభివృద్ధికి బాటలు వేసినట్లయింది.

**భారత అమెరికా రక్షణ సహకారం**

ప్రపంచానికే పెద్దన్న అయిన అమెరికా రక్షణ వ్యయం, మొత్తం ప్రపంచ దేశాలు రక్షణ వ్యయంలో మూడవ వంతు ఉంటుంది. దానికి తోడు వారి అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం రక్షణ రంగంలో ప్రపంచంలో వారిని మొదటిస్థానంలో నిలబెడుతున్నది. ఈ సంవత్సరం భారత అమెరికాలు రక్షణ రంగంలో మరింత సన్నిహిత సహకారానికి ఒక ప్రణాళిక రూపొందించాయి. భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని మరింతగా పెంచేందుకు ఒక పది సంవత్సరాల కాల ప్రణాళికపై గత జనవరిలో ఒబామా భారత పర్యటనలో సంతకాలు చేశారు. ఇదే సమయంలో మన సైన్యానికి జీవ రసాయన యుద్ధాలలో అవసరమయ్యే రక్షణ కవచాల తయారీపై ఒక ఒప్పందం కూడా కుదిరింది. ఇటీవలి కాలంలో రష్యాను పక్కకు నెట్టి అమెరికా మన దేశానికి ప్రధాన రక్షణ సరఫరాదారు అయింది. అంతేకాదు మిలటరీ సాంకేతిక పరిజ్ఞానాల ఉన్నతికి ఒక సంయుక్త కార్యాచరణను కూడా అంగీకరించింది. ఇరుదేశాలు సమానంగా చెరో మిలియన్ డాలర్ వ్యయాన్ని భరిస్తాయి. ఇరు దేశాల మధ్య మరింత రక్షణ సహకారానికి చెరొక అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేశాయి. అమెరికా కంపెనీలు ఈ ముఖ్యంగా రక్షణ, తయారీ రంగంలోనికి 'మన భారత్‌లోనే తయారీ' పథకాన్ని వినియోగించుకొని మన దేశంలో మరిన్ని ఉత్పత్తి యూనిట్లను ప్రారంభిస్తాయని సాంకేతికతలను బదలాయిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**భారత్ ఫ్రాన్స్ రక్షణ సహకార ఒప్పందం**

మన రక్షణ రంగానికి సంబంధించి ప్రధాని ఫ్రాన్స్ పర్యటన అతి ముఖ్యమైనది. ప్రధానమంత్రి మోదీతో ఫ్రాన్ అధ్యక్షులు ఫ్రూంకోయిస్ హోలాగ్‌తో విస్తృత చర్చలు అనంతరం భారత్ ఫ్రాన్స్ దేశాలు రక్షణ మరియు భద్రతలకు సంబంధించిన అంశాలతో పాటుగా మహారాష్ట్రలోని జైతాపూర్‌లో స్థాపించిన అణు ప్రాజెక్టు వరకు ఎన్నో విషయాల మీద ఒప్పందాలు చేసుకున్నాయి. జైతాపూర్ అణుప్రాజెక్టుకు సంబంధించి స్వదేశీ కథను పత్రాలపై ఎల్&టి మరియు అరెవా సంస్థలు సంతకాలు చేశాయి. భారత్‌లో అణుశక్తి పరిశ్రమకు కావాల్సిన సాంకేతికతను కూడా బదలాయించటం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులో నిమగ్నమైన అన్ని సంస్థలు తమ ఖర్చును తగ్గించి ప్రాజెక్టు వ్యయాన్ని తగ్గించాలని ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పందాలన్నీ పౌర వినియోగం కోసం అణుశక్తికి పరిమితమైనప్పటికీ, దానికి బదలాయించిన సాంకేతికతను మాత్రం రక్షణ శాఖలో వినియోగించుకొని, ప్రధానమంత్రి మోదీ సూచించిన భారత్‌లో తయారీ అన్న దానికి మరింత ఊతమిచ్చేట్లుగా ఉంది.

ఐదు దేశాల నాయకులు రక్షణ రంగానికి సంబంధించేగాక అంతరిక్షానికి సంబంధించి కూడా విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా 2011లో భారత్ నుండి ప్రయోగించిన పిఎస్ఎల్‌యు భారత్ ఫ్రెంచ్ మెగా ఉపగ్రహం నుండి మరింత సమాచార మార్పిడిని మరొక రెండు సంవత్సరాలు పొడిగించాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఫ్రాన్ అంతరిక్ష సంస్థ(సిఎన్ఇఎస్) మధ్య అవగాహన కుదిరింది. ముఖ్యంగా ఈ ఇరు దేశాల అంతరిక్ష సంస్థలు, ఉపగ్రహ రిమోట్ సెన్సింగ్, ఉపగ్రహ సమాచారం. అందిపుచ్చుకోవాలని ఒప్పందం చేసుకున్నాయి.

ఏది ఏమైనప్పటికీ, రక్షణ రంగానికి సంబంధించి అతి కీలక ఒప్పందం, 36 రాఫెల్ యుద్ధ విమానాలను ఎగరడానికి సిద్ధంగా ఉండే స్థితిలో అతతి త్వరగా అందించడానికి ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరింది. భారత వాయుసేన గతంలో తన అవసరాల నిమిత్తం పలు విషయాల కనుగుణంగా ఉండేందుకు రాఫెల్ యుద్ధ విమానాలను ఎంచుకుంది. అయితే మొదటి 18 విమానాలను అందించిన తరువాత నుండి మిగతావన్నీ హెచ్ఏఎల్ లోనే తయారు కావాల్సి ఉంది. కానీ, హెచ్ఏఎల్ ఉత్పత్తితో సంతృప్తి చెందని ఫ్రెంచి సంస్థ, ఎటువంటి భరోసా ఇచ్చేందుకు సుముఖత చూపలేదు. ఈ పరిస్థితుల్లో ఒప్పందం ప్రకారం చేయలేని పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో భారత వాయుసేన తన దగ్గర యుద్ధ సామర్థ్యం తగ్గడంతో విమానాల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటోంది. దీనితో ముందు కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం 36 యుద్ధ విమానాలకు (దీర్ఘకాలం) ఫ్రెంచి నిపుణులే పర్యవేక్షించే నిబంధనలతో) ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మిగిలిన వాటికి 'భారత్‌లో తయారి' నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చు.

**భారత్ – రష్యా రక్షణ సహకారం**

గత ఐదు దశాబ్దాలుగా యుఎస్ఎస్ఆర్, దాని విచ్ఛిన్నంతో రష్యా భారత్‌కు మిలిటరీ పరికరాల సరఫరాతో అగ్రభాగాన నిలిచాయి. కనుకనే రష్యాతో రక్షణ సహకారం మనకు ఎంతో ముఖ్యం.

రష్యా: నరేంద్రమోడీ ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా ఢిల్లీలో డిసెంబర్ 11, 2014న జరిగిన భారత రష్యా వార్షిక సహకార సమావేశానికి ఫ్యూటిన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో రష్యా సహకారంతో మనం రూపొందించుకొన్న ఐ.ఎన్.ఎస్. విక్రమాదిత్య విమాన వాహక నౌకను ప్రస్తావిస్తూ ఇరుదేశాల రక్షణ సహకారానికి ఇది ఒక ఉదాహరణ అని అన్నారు. అంతేకాదు ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత దీర్ఘకాలం కొనసాగుతుంది అని కూడా అన్నారు. తేలికపాటి విమానాలు నుండి, రష్యా సాంకేతికతతో తయారైన ఎంఐఎల్, ఎంఐ – ఎం మరియు కమేన్ కా–226 హెలికాప్టర్ల వరకు భారత్‌లో తయారీకి మొదలు పెట్టేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అదేవిధంగా సుకో – హెచ్ఏఎల్‌లు సంయుక్తంగా ఐదవ తరం యుద్ధ విమానాలను అభివృద్ధి చేసుకునే విధంగా చర్చలు జరిగాయి. ఈ విమానాల అంతిమ రూపం మీద ఒప్పందం పత్రాలపై సంతకాలు తొందర్లోనే జరుగనున్నాయి. ఇప్పటికీ సేవలందిస్తున్న ఆకుల శ్రేణి అణు సామర్థ్యం కలిగిన జలాంతర్గామిని ఇచ్చేందుకు రష్యా అంగీకరించింది.

ఇటీవల వార్తలలో వచ్చిన రష్యా, పాకిస్తాన్ రక్షణ సహకార ఒప్పందంలో భాగంగా ఎం.ఐ.-35 రకం ఎటాకెహెలికాప్టర్లను రష్యా పాకిస్తాన్‌కు విక్రయించడం పట్ల మన దేశం ఆందోళనను వ్యక్తం చేసింది. అయితే మన దేశంలో రష్యా రాయబారి ఈ వార్తలను నిరాధారమైనవిగా కొట్టి పారేశారు. భారతీయ రక్షణ ఆసక్తులకు వ్యతిరేకంగా రష్యా పాకిస్తాన్‌తో ఎటువంటి ఒప్పందం చేసుకోదని తెలియచేశారు.

**భారత్ ఆస్ట్రేలియా రక్షణ సహకారం**

గడచిన సంవత్సర కాలంలో భారత్ ఆస్ట్రేలియా కూడా పరస్పర భద్రతా సహకారం లో భాగంగా ఒక వ్యూహం రూపొందించు కున్నాయి. ప్రాంతీయ శాంతి, ఉగ్రవాద వ్యతిరేక రక్షణ సహకారంలో ముందడుగు వేశాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆస్ట్రేలియా ప్రతినిధి టోనీ అబ్బాట్ మధ్య జరిగిన చర్చల్లో, ఇరు దేశాలు భద్రత మరియు రక్షణ అంశాల గురించి ఒక వ్యూహం చేసుకొని తమ సహాయ సహకారాలను ఇచ్చపుచ్చు కోవాలని నిర్ణయించాయి. ప్రధానమంత్రి మోదీ ఆస్ట్రేలియా పార్లమెంటునుద్దేశించి మాట్లాడుతూ,సముద్ర జలాలపై భద్రతకోసం ఇరు దేశాలూ కృషి చేయాలని అందుకు తగినట్లుగా సముద్రాలపై భద్రతకు తోడ్పాటుని అందించుకుంటూ, అంతర్జాతీయ సంఘాలకు తోడ్పాటు అందించాలని కోరారు.

గతంలో మయన్మార్‌లో జరిగిన తూర్పు ఆసియా మరియు ఏషియన్ దేశాల సదస్సులో చెప్పిన విషయాలనే మళ్లీ గుర్తు చేసుకోవడం జరిగింది. తత్ఫలితంగా ఇరు దేశాల ప్రధానమంత్రులూ సత్వర కార్యాచరణకు తమ అంగీకారాన్ని తెలిపారు. ఈ కార్యాచరణ ప్రకారం, ఇరు దేశాల మధ్య వార్షిక సదస్సు నుండి, విదేశీ విధానాలు సహాయ సహకారాలను ఇచ్చి పుచ్చుకోవడం జరుగు తుంది. ఈ కార్యాచరణలో భాగంగా ఇరుదేశాలు సంవత్సరానికి ఒక సారి, తమ ప్రధానమంత్రులు, రక్షణ శాఖామంత్రులూ కలుస్తుంటారు. రక్షణ విధానాలకి సంబంధించి వార్షిక చర్చలు జరుగుతాయి. ఉన్నతాధికార పర్యటన నుండి సంయుక్త శిక్షణ, నావికా విన్యాసాలు, సిబ్బంది వార్షిక చర్చలు ఇత్యాదివన్నీ ఈ కార్యాచరణ ప్రణాళికలో రూపొందించారు. అంతేకాక రక్షణ పరిశోధనా అభివృద్ధిలో ఒకరికొకరు సహాయసహకారాలను అందించుకుం టుండాలని కూడా నిర్ణయించుకున్నాయి.

మరీ ముఖ్యంగా ఇరు దేశాలు ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు ఇతర అంతర్జాతీయ నేరాలలోనూ అధునాతన పేలుడు పదార్థాలను నిర్వర్యం చేయటంలో నిపుణులకు శిక్షణ తదితర అంశాలను సంయుక్తంగా నిర్వహించుకొని ఆయా అంశాలందు సాంకేతికతను మార్పిడి చేసుకుంటూ ఉండాలనే కార్యాచరణ ప్రణాళిక పొందుపరిచారు. ఈ కార్యాచరణ ప్రణాళిక యొక్క ఫలితాలను విదేశీ శాఖామంత్రులు రక్షణ శాఖామంత్రులు సమావేశంలో సమీక్షిస్తారు.

**ఇతర దేశాలతో రక్షణ సహకారం**

గడిచిన సంవత్సర కాలంలో భారత్ దక్షిణ కొరియాలు, రక్షణ సహకారం వైపు అడుగులు వేశాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా చేసిన సంయుక్త ప్రకటనలో 10 అంశాలలో ఏడు అంశాలు రక్షణ సహకారానికి సంబంధించినవే కావడం గమనార్హం. వీటిలో ప్రధానంగా నౌక నిర్మాణ కేంద్రాలు, నావికాదళాల మార్పిడితోపాటుగా భారత నావికా దళానికి యుద్ధనౌకలను మొదటగా దక్షిణ కొరియాలో నిర్మించి తర్వాత భారత్‌లో నౌకా నిర్మాన కేంద్రాలలో ఇతర పనులు చేపట్టేడానికి ఇరు దేశాలు భాగస్వామ్య మయ్యాయి.

అదేవిధంగా గడిచిన సంవత్సర కాలంలో భారత కెనడా పరిశ్రమల మధ్య అణుశక్తి, వైమానిక రక్షణ రంగాలకు సంబంధించి అనేక వాణిజ్య ఒప్పందాలు జరిగాయి. ఒక వాణిజ్య ఒప్పందంలో భాగంగా సస్కర్‌చెవాన్ కేంద్రంగా ఉన్న కామెకొ కంపెనీ భారత్‌కు రానున్న ఐదేళ్ళలో ఏడు లక్షల పౌండ్ల విలువైన యురేనియంని సరఫరా చేస్తుంది. కెనడా భారత్‌ల అణు సహకార ఒప్పందం చర్చల సమయంలో భారత ప్రభుత్వం చేసిన సంప్రదింపులతో ఇది సాధ్యమైంది.

అదేవిధంగా సంప్రదాయ కంగా భారత్‌తో సన్నిహిత సంబంధాలను నిర్వహిస్తున్న మారిషస్‌తో రక్షణ సంబంధాలు మరింత పటిష్ఠమయ్యాయి. మన విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మాస్వరాజ్ గత నవంబరు 25న జరిపిన పర్యటనలో కీలకమైన హిందూ మహాసముద్ర రక్షణకు భారతీయ నౌకాదళం, మారిషస్‌తో రక్షణ దళాల మధ్య ఒప్పందం కుదిరింది. నవంబరు 2, 2014న సుష్మాస్వరాజ్ ఆ ద్వీప దేశాలతో చేసిన పర్యటన సందర్భంలో భారత నావికా దళం, మారిషస్ తీర రక్షణ దళాలు మధ్య హిందూ మహాసముద్ర ప్రాంతం పై భద్రతకు సంబంధించి సహకార తోడ్పాటుని అందించాలన్న నిర్ణయం జరిగింది. మారిషస్ జరుపుకుంటున్న వేడుకలకు మరింత వన్నె తెచ్చేందుకు మూడు భారత భర్తీ యుద్ధ నౌకలను మారిషస్ జలాలో ప్రవేశించాయి. తత్ఫలితంగా భారత్ మారిషస్‌ల మధ్య నావికా దళాల మధ్య సహకార తోడ్పాటు మరింత మెరుగుపడింది.

అదేవిధంగా రక్షణ రంగంలో భారత్‌కు దగ్గర సంబంధం కలిగిన మరొక దేశం ఇజ్రాయిల్. ఈ ఇరు దేశాలు ఉగ్రవాద వ్యతిరేక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. అంతేకాకుండా ఇజ్రాయిల్ భారత్‌కు అత్యాధునిక సైనిక పరికరాలను అందిస్తున్న ముఖ్యదేశం. క్షిపణుల నుండి మానవ రహిత విమానాల వరకు ఈ సంవత్సరంలో ఈ భాగస్వామ్యాన్ని పొడిగించటం జరిగింది. అదే విధంగా వచ్చే సంవత్సరం లోపు ఇజ్రాయేల్‌తో సంబంధ బాంధవ్యాలను మరింత మెరుగు పరుచుకునేందుకు ప్రధానమంత్రి మోదీ ఇజ్రాయిల్‌లో పర్యటన చేయనున్నారు. ఇప్పటి వరకు ఇజ్రాయిల్‌ఉ పర్యటించబోతున్న మొదటి భారత ప్రధాని మోదీయే.

**ముగింపు**

రక్షణ సహకారానికి సంబంధించి మన దేశం ప్రపంచంలో వివిద దేశాలతో మంచి మెరుగైన సంబంధాలను కలిగి ఉంది. భారత రక్షణ శాఖ మీద ఉన్న నమ్మకంతో ప్రపంచదేశాలు భారత్‌కు తోడ్పాటుని అందించటం అనేది మంచి భవిష్యత్తుకు బాటలు వేసినట్లయింది. మరెన్నో దేశాలు ఈ అంశంలో భారత్‌తో చేతులు కలపడానికి ముందుకు వస్తున్నాయి. రాబోయే రోజులలో భారత్‌లో తయారీ అన్న అంశానికి మరింత సహకారాన్ని పెంచుకొని సమర్థమైన భారత నిర్మాణం జరగడానికి బాటలు పడుతున్నాయి. ■

*12వ పేజీ తరువాయి...*

**భారత అమెరికా భాగస్వామ్యం : నూతన బంధాలు**

వాహక నౌకల నుంచి విమానాలను ప్రయోగించే కాటపుల్ట్ టెక్నాలజీ అమెరికా వద్ద మాత్రమే ఉంది.

ఇదిలా ఉంటే BRICS దేశాల ద్వారా భారతదేశం రష్యా, చైనాలకుకూడా తలుపులు తెరిచే ఉంచింది. పరస్పర పోటీదారులు, అగ్రదేశాల మధ్య సమతౌల్యం కాపాడడం భారత్‌కు కత్తి మీద సామే అయినా, అలీన ఉద్యమం నాటి అనుభవం భారత్‌కు పుష్కలంగా ఉంది. గతంలో ఆ పాత్ర ప్రశంసనీయంగా పోషించింది.

ఇటువంటి గారడీని విజయ వంతంగా చేయగలిగిన వాడు–1873–1890లో జర్మనీని పాలించిన ఒట్టోవన్ బిస్మరాక్. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు అత్యంత శక్తివంతమైన దేశాలుగా ఉన్న ఆస్ట్రియా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్‌ల మధ్య జర్మనీ ప్రయోజనాలను కాపాడుతూనే దానిని కీలక స్థానంలో నిలిపాడు. ఇప్పుడు భారత్‌కూడా ఆయననుంచి స్ఫూర్తి పొందాలి. రెండు అంతకంటే తక్కువ కాకుండా, మూడు అంతకంటే ఎక్కువదేశాలతోనే ఈ గారడీ సుసాధ్యమవుతుంది. పనిలో పనిగా ఇక్కడ ఒక మాట చెప్పుకోవాలి. అమెరికా తన మార్కెట్లను, తన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పెట్టుబడులను, చైనాకు ధారాదత్తం చేసి ఉండకపోతే చైనా ఇప్పుడు మనం చూస్తున్నంత బలమైన దేశంగా ఉండి ఉండేదిగాదు. అదంతా సాంకేతిక పరిజ్ఞానం అందక తిరస్కారాలకు గురవుతూ క్రమంగా అడ్డంకులు అధిగమించడానికి భారత్ చెమటోడుస్తున్న కాలంలో జరిగింది. భారత్‌లో ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలుకూడా భారత్ పైకి ఎదగడానికి తమ వంతు శ్రమించాయి. ఇక ఇప్పుడు పరిస్థితి ఏమిటంటారా! ఇక భారతదేశ పురోగతిని ఆపగలిగే వారు ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క భారతదేశమే! ■

# ప్రపంచశాంతికి నూతన తేజం - ఆర్థిక దౌత్యం

**దౌత్యమంటే అధికారుల స్థాయిలో ప్రభుత్వానికి ప్రభుత్వానికి మధ్య సంబంధాలకు ఇక ఏ మాత్రం పరిమితం కాదు. అది విస్తరించి ప్రజలకు ప్రజలకు మధ్య సంబంధాలుగా విస్తరించింది. ఆధునిక సమాచార పరిజ్ఞానం, నూతన ప్రయాణ సౌకర్యాలు పెరగడమే ఇందుకు కారణం. ఇక రెండవ అంశం, దేశాల మధ్య జరిగే చర్చల్లో ప్రాథమికంగా రాజకీయ, రక్షణ, వ్యూహాత్మక సంబంధాలకు ప్రాధాన్యత ఉండేవి. ప్రపంచీకరణ, సరళీకరణ యుగంలో వాటి స్థానంలో క్రమంగా ఆర్థికపరమైన అంశాలు పెనవేసుకుంటున్నాయి. ఈ రెండు లక్షణాలు ఫలితంగా భారత్‌తో సహా అన్ని అంతర్జాతీయ కార్యక్రమాలు, చర్చల్లో ఆర్థికపరమైన దౌత్యం తెర మీదకు వచ్చింది.**

భారతీయ భౌగోళిక ఆర్థిక మంత్రాంగం భవిష్యత్తులో పైకెదిగే దిశగా కొత్త మలుపు తీసుకుంది. ఇందులో క్లిష్టమైన, బహుముఖ సంబంధాలు ఇమిడి ఉన్నందున చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పరిణామం విధాన రూపకల్పన ప్రక్రియ, మార్కెట్ కదలికలపై కీలక ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో విదేశీ దౌత్యం, ఆర్థిక దౌత్యం కొత్త అర్థాలను సంతరించుకుంటుంది.

**నూతన పరిస్థితుల్లో ఆర్థిక దౌత్యం**

స్వతంత్ర దేశాల ప్రభుత్వాల నడుమ మేధస్సును ఉపయోగించి లౌక్యంగా అధికారిక సంబంధాలను నెరపడమే దౌత్యం (సాటో, 1961). దౌత్యానికి ఉన్న అనేక అర్థాలలో ఇదొకటి. అయితే, గడిచిన కొంత కాలంగా దౌత్యం అనే కార్యక్షేత్రంలో అనేక మార్పులు సంభవించాయి. కొత్త అంశాలు చేరాయి. అందులో మొదటిది, దేశాల మధ్య దౌత్యమంటే అధికారుల స్థాయిలో ప్రభుత్వానికి ప్రభుత్వానికి మధ్య సంబంధాలకు ఇక ఏ మాత్రం పరిమితం కాదు. అది విస్తరించి ప్రజలకు ప్రజలకు మధ్య సంబంధాలుగా విస్తరించింది. ఆధునిక సమాచార పరిజ్ఞానం, నూతన ప్రయాణ సౌకర్యాలు పెరగడమే ఇందుకు కారణం. ఇక రెండవ అంశం, దేశాల మధ్య జరిగే చర్చల్లో ప్రాథమికంగా రాజకీయ, మిలిటరీ, వ్యూహాత్మక సంబంధాలకు ప్రాధాన్యత ఉండేవి. ప్రపంచీకరణ, సరళీకరణ యుగంలో వాటి స్థానంలో క్రమంగా ఆర్థికపరమైన అంశాలు పెనవేసుకుంటున్నాయి. ఈ రెండు లక్షణాలు ఫలితంగా భారత్‌తో సహా అన్ని అంతర్జాతీయ కార్యక్రమాలు, చర్చల్లో ఆర్థికపరమైన దౌత్యం తెర ముందుకు వచ్చింది.

బహుళ పక్ష, ప్రాంతీయ, ద్వైపాక్షిక స్థాయిలో సంస్థాగత మార్పుల ఫలితంగా ఆర్థిక దౌత్యం ప్రాధాన్యత సంతరించుకుంది. బ్రెట్టన్ వుడ్స్ సంస్థల్లో భ్రమలు కోల్పోయినప్పటికీ, లేదా ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యంలో జరిగే ఆర్థిక చర్చలు అర్థవంతం కానప్పటికీ, దోహా సహా డబ్ల్యుటివో చర్చల్లో అవసరమైనంత పురగోతి సాధించనప్పటికీ, ఈ పరిణామం

**రామ్ ఉపేంద్ర దాస్,** సభ్యుడు, అకడమిక్ అడ్వయిజరీ కౌన్సిల్, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ & టెక్నాలజీ

విస్తరిస్తూనే ఉంది. మరోవైపు ద్వైపాక్షిక, ప్రాంతీయ ఆర్థిక చర్చలు మునుపెన్నడూ జరగనంత వేగంగా సాగుతున్నాయి. కేవలం వస్తు వాణిజ్యంలోనే కాకుండా సేవలు, పెట్టుబడుల వాణిజ్యంలో కూడా ఆర్థిక సహకార ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా ఈ చర్చలు మరింత సమగ్ర రూపాన్ని సంతరించుకుంటున్నాయి. వారు మరింత వేగంగా చర్చలు సాగించడం ద్వారా స్వీయ చోదక శక్తిగా మారుతున్నారు(డాస్ ఎట్ అల్, 2012). ఈ అంశాలు ప్రపంచంలోని వివిధ దేశాలు పలు వ్యూహాలతో ఆర్థిక దౌత్యాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న తరుణంలో భారత్‌దేశం అందుకు మినహాయింపేమి కాదు.

**శాంతి స్థాపన దిశగా సైద్ధాంతిక మలుపు**

ఇతర దేశాలతో ఆర్థిక దౌత్యం నెరపేందుకు మన దృక్కోణంలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అంటే ద్వైపాక్షిక స్థాయిలో లేదా ఒక నిర్దిష్ట ప్రాంతంలో శాంతిని సాధించేందుకు ఆర్థిక దౌత్యం ఉపయోగించుకునే దిశగా ఆ మార్పు అవసరం. ఇది సుసాధ్యం చేసేందుకు 'శాంతి సృష్టించే సంపద' దిశగా ఆర్థిక దౌత్యం సాగించాలి. మొదట శాంతియుత సంబంధాలను సృష్టించేందుకు ప్రయత్నించి, తరువాత ఉచ్ఛ స్థాయిలో ఆర్థిక చర్చలను ప్రారంభించే బదులుగా పూర్తి విరుద్ధ దిశలో ప్రయత్నాలు సాగించాలి. అంటే ద్వైపాక్షిక, ప్రాంతీయ చర్చల ద్వారా ఆర్థికపరమెన పురోగతికి బాటలు వేయాలి. ఫలితంగా అది ప్రపంచ శాంతికి పునాదిగా పని చేస్తుంది. ఈ నేపథ్యంలో ఆర్థికపరమైన దౌత్యం ముందడుగు వేసేందకు అవసరమైన సందర్భోచిత సాహిత్యాన్ని పరిశీలించడం, అందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు దృక్కోణాన్ని మార్చుకోవడం కీలకం.

ఫ్రెంచి తత్వవేత్త మాంటెస్క్యూ (1748) చెప్పినట్లుగా శాంతి అనేది 'వాణిజ్యానికి సహజమైన కారణం'. దేశాల మధ్య శాంతి స్థాపనకు సంప్రదాయలు, సంబంధాలు ఉపయోగపడతాయని ఇటలీ ఆర్థికవేత్త పరెటో(1889) పేర్కొన్నారు. వీరి ప్రకటనలను పరిశీలించినట్లయితే ప్రాంతీయ ఆర్థిక కలయిక ఆయా సభ్య దేశాల మధ్య శాంతి అనే ప్రతిఫలాన్ని ఇస్తుందని ఎన్నో ఏళ్ళ క్రితమే గుర్తించినట్లుగా అవగతమవుతోంది.

తాజాగా బ్రౌన్ ఎట్ అల్.(2005) చెప్పిన ప్రకారం ప్రాంతీయ వ్యాపార సమ్మిళితం ద్వారా శాంతి సుసాధ్యమవుతోంది. ఇందుకు కొన్ని ఉదాహరణలు:

(1) ఆర్థిక కలయిక ఫలితంగా ఘర్షణలు ఆయా దేశాలకు వ్యక్తిగత స్థాయిలో నష్టాన్ని చేకూరుస్తుంది. పొరుగుదేశాలతో వ్యాపార లావాదేవీలపై ప్రభావం చూపి లాభాలను తగ్గిస్తుంది. (2) ప్రాంతీయ సహకారం కారణంగా వజ్రాలు, అక్రమ కలప వంటి వ్యాపార కార్యకలాపాల్లో ఘర్షణలు తగ్గుతాయి. ఉదాహరణకు 1998లో పశ్చిమాఫ్రికా దేశాల ఆర్థిక కూటమి (ఎకోవాస్) చిన్న ఆయుధాలపై ప్రపంచంలోనే మొదటిసారిగా మారటోరియం విధించింది. అలాగే సభ్య దేశాల సమ్మతి లేకుండా కొత్త ఆయుధాలను దిగుమతి చేసుకోవడాన్ని నిషేధించింది. (3) ప్రాంతీయ వ్యాపార ఒప్పందాల ద్వారా వివాదాలు మిలిటరీ అవసరం లేకుండా పరిష్కారమవుతాయి. ఇరు దేశాల మధ్య అవగాహన పెంపొంది, చర్చలకు దోహదం చేస్తాయి.

పరస్పర ఆధారిత ఆర్థిక అంశాలు శాంతికి దారి వేస్తాయని రాజనీతిశాస్త్రంలోని ''స్వేచ్ఛాయుత శాంతి'' దృక్కోణంలో పరిశీలించే మాంటెస్క్యూ, కాంట్, ఏంగెల్, షుంపీటర్ వంటి వారు కూడా అభిప్రాయ పడినట్లు లీ, పైయూన్(2009)లు వివరించారు. ద్వైపాక్షిక, అంతర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలు, అంతర్‌దేశాల సంబంధాలలో మిలిటరీని ఉపయోగించడాన్ని తగ్గిస్తాయని పేర్కొన్నారు. వ్యాపార, వాణిజ్య ఒప్పందం కలిగిన దేశాలలో ఏదైనా ఒక భాగస్వామ్య దేశంపై ఇతర దేశం ఘర్షణకు దిగినట్లయితే, మిగతా దేశాల నుండి ఆ దేశం వ్యాపార లబ్ధిని కోల్పోయే అవకాశం ఉంటుంది. షిఫ్, వింటర్స్(1998) ప్రకారం పొరుగు దేశాలతో వ్యాపార సంబంధాల ఫలితంగా ఆయా దేశాల మధ్య విశ్వాసం, సంబంధాలు మెరుగుపడి, అభద్రతకు తావులేకుండా చేస్తుంది. ప్రాంతీయ వ్యాపార ఒప్పందం(ఆర్‌టిఏ)పై సంతకం చేయాలా? వద్దా? అనే నిర్ణయం తీసుకునేందుకు ఎలాంటి అంశాలు పాత్ర పోషిస్తాయనే సులువైన సిద్ధాంతాన్ని మార్టిన్ ఎల్. అల్. (2010) వెల్లడించారు. స్థిరమైన వ్యాపార ప్రయోజనాలతో పాటు రాజకీయ నాయకులు రెండు రకాల శాంతి పెంపొందే భద్రతాపరమైన కారణాలను పరిగణలోకి తీసుకుంటారు. (1) వివాదాల పరిష్కారానికి ఆర్‌టిఏ ఒక రాజకీయ వేదికగా ఉపయోగపడుతుంది. (2) ఆర్‌టిఏలు యుద్ధం సంభవిస్తే వ్యాపారాన్ని, లబ్ధిని తగ్గించే అవకాశాన్ని ఆర్‌టిఏలు కల్పిస్తాయి.

సభ్య దేశాల మధ్య శాంతిని పెంపొందించాలనే ప్రాథమిక ఉద్దేశ్యంతో అనేక వ్యాపార ఒప్పందాలను రూపొందించారు. ఉదాహరణకు ఆగ్నేయాసియా దేశాల సంఘం(ఆసియాన్), దక్షిణ ఆసియా ప్రాంతీయ సహకార కూటమి(సార్క్) వంటివి తొలుత ఆర్థికేతర రంగాలలో సహకరించుకోవాలనే ఉద్దేశ్యంతో మొదలైయ్యాయి. చాలా కాలం చర్చల తరువాత వ్యాపార ఒప్పందాల ద్వారా అవి ఆర్థిక ఎజెండాను ముందుకు తెచ్చాయి. అదే విధంగా అర్జెంటీనా, బ్రెజిల్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించుకునేందుకు మెర్కోసుర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఆగ్నేయ

ఐరోపాలో 2000 సంవత్సరంలో స్వేచ్ఛాయుత వ్యాపార ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా యుద్ధంలో సర్వం కోల్పోయిన బాల్కన్ ప్రాంత ఐక్యతకు, ఆర్థికంగా పుంజుకునేందుకు కృషి జరిగింది. ఈజిప్టు, ఇజ్రాయెల్ దేశాలు 2004లో అమెరికాతో వ్యాపార అవగాహన(ట్రేడ్ ప్రోటోకాల్)ను కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా మార్కెట్‌లో ఈజిప్టు వస్తువులను అమ్ముకునేందుకు ఐదు ప్రత్యేక జోన్‌లను ఏర్పాటు చేశారు. అయితే ఈజిప్టు వస్తువుల్లో 35 శాతం ఇజ్రాయెల్-ఈజిప్టు సహకారంతో ఉత్పత్తి చేసిన వస్తువులు ఉండాలనే నిబంధన విధించారు(బ్రౌన్ ఎట్.అల్.2005).ఆఫ్రికా దేశాలలో హింసాత్మక ఘర్షణలను ప్రాంతీయ వ్యాపార ఒప్పందాల ద్వారా నివారించవచ్చని భావిస్తున్నారు. తద్వారా ఘర్షణకు కారణాలను తగ్గించవచ్చని పేర్కొంటున్నారు. పొరుగు దేశాల మధ్య ఘర్షణలను ప్రాంతీయ వ్యాపార ఒప్పందాలు తగ్గిస్తాయి. ప్రాంతీయ ఒప్పందాలలో సభ్యత్వం ద్వారా సభ్య దేశాల మధ్య ఘర్షణలు నివారించే ప్రోత్సాహకం లభిస్తుంది(ఆసియా అభివృద్ధి బ్యాంక్, 2000).

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రాంతీయ వ్యాపార ఒప్పందాల ద్వారా సభ్య దేశాల మధ్య మిలిటరీ ఘర్షణలు తగ్గించడంతో పాటు, శాంతిని పెంపొందిస్తుందనే విషయం స్పష్టమవుతోంది. అంతర్గత, బాహ్య స్థితిగతుల మధ్య అనుసంధానం కూడా వీలవుతుంది.

పైన పేర్కొన అంశాల నేపథ్యంలో ఆర్థిక దౌత్యానికి సంబంధించి అత్యంత కీలకమైన మరో అంశాన్ని ప్రస్తావించాలి. అదే దేశీయ ఆర్థిక స్థితిగతులు, బాహ్య ఆర్థిక పరిస్థితుల మధ్య బంధం.ఈ బంధం రెండు వైపుల నుండి కూడా కీలకమే. ఇటు స్వదేశీ, అటు విదేశీ ఆర్థిక ప్రమాణాలు పరస్పరం పెనవేసుకొని ఉంటాయి. ఆర్థిక దౌత్యం అంతర్జాతీయ ఆర్థిక అంశాలకు సంబంధించినది. సూత్రప్రాయంగా ఇదొక సరళమైన విశ్లేషణ. కాని దేశీయ, విదేశీ అనే అంశాలను వేరు చేస్తూ స్పష్టంగా గీత గీసి చెప్పడం కష్టసాధ్యం. 1950ల నుండి పెరుగుతున్న అంతర్‌ఆధారిత ఆర్థిక వృద్ధి ఇటీవల కాలంలో వేగం పుంజుకుంది. అంటే గతంలో దేశీయ(లేదా యూరోపియన్) అని భావించే ఆర్థికాంశాలు నేడు అంతర్జాతీయ చర్చల్లో కీలకాంశంగా మారాయి.

ఈ నేపథ్యంలో భారతదేశం చేపట్టిన కొన్ని దేశీయ ఆర్థిక అభివృద్ధి చర్యలను అంతర్జాతీయ కోణంలో చూడాల్సిన అవసరం ఉంది. తద్వారా ఆర్థిక దౌత్యం మరింత నిబద్ధతతో చేపట్టవచ్చు.

**'మేక్ ఇన్ ఇండియా'లో బాహ్య కోణాలు**

భారత ప్రధాన మంత్రి 'మేక్ ఇన్ ఇండియా' పేరుతో తీసుకున్న చొరవ ఎంతో కాలంగా భారత ఆర్థిక వ్యవస్థ ఎదురు చూస్తున్న అవసరాన్ని పరిపూర్తి చేస్తుంది. ఇది ప్రధానంగా తయారీ రంగ అభివృద్ధి తద్వారా ఉద్యోగ సృష్టిపై కేంద్రీకరించినప్పటికీ, కేవలం దేశీయ ఆర్థికవ్యవస్థ పరిధిలోనే దీనిని తప్పుగా అర్థం చేసుకోవద్దు. తయారీ రంగాన్ని దేశ ఆర్థిక వ్యవస్థలోని ఇతర రంగాల నుండి వేరుగా చూడొద్దు. ప్రస్తుతం వస్తువులు, సేవల వ్యాపారాలకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తోడై, వచ్చిన ఉత్పత్తి బైటికి వెళ్ళి తద్వారా భారత జిడిపిలో సగానికంటే ఎక్కువ శాతానికి దోహదం చేస్తుందని అంచనాలు చెబుతున్నాయి. విదేశీ పెట్టుబడి, పరిజ్ఞానం, నైపుణ్యం, మేనేజరియల్ అనుభవం, ప్రాంతీయ విలువల బంధనాలు వంటి అంశాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. 'మేక్ ఇన్ ఇండియా' లో దేశీయ, బాహ్య కోణాలతో పాటు పరస్పర ఆధారిత బంధనాలు కూడా ఉన్నాయి. ప్రత్యేకించి ఆర్థిక దౌత్య కోణం కూడా ఉంది.

తయారీ రంగం 'గ్రోత్ ఇంజిన్' అనేది స్పష్టం. ఇది ఉత్పత్తి, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభావం చూపడమే కాకుండా, అటు గిరాకీ, ఇటు సరఫరా వైపు వృద్ధిని సృష్టిస్తూ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. తయారీ రంగంలో వృద్ధికి ఉపకరించే ప్రత్యేక లక్షణాలు ఉన్నాయని, ఉత్పత్తిలో ప్రత్యేకత, సృజనాత్మకత, ఉపాధి సృష్టి వంటి అంశాల ద్వారా ఇది సాధ్యమవుతుందని అనేక అధ్యయనాలు తేల్చాయి. కేవలం ఒక దేశంలోనే తయారీకి పూనుకుంటే వృద్ధి సాధ్యం కాదు. ఎందుకంటే ఆ దేశ మార్కెట్, డిమాండ్, ప్రత్యేకత వంటి అంశాలలో పరిమితులు, పరిజ్ఞానంలో ఇబ్బందులు వంటివి ఎన్నో ఉంటాయి. అలాగే సరఫరా విషయంలో కూడా అనేక ఆటంకాలు ఎదురవుతాయి. ఇందుకు వివిధ దేశాలతో ఒప్పందాల ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థల సమ్మేళనం, ఎఫ్‌డిఐని ఆకర్షించడమనేదొక మంచి మార్గం. టారిఫ్, నాన్ టారిఫ్ సరళీకరణ, భాగస్వామ్య దేశాలకు ఉత్పత్తి సరుకులను సేవలకు సంబంధించి నియంత్రణలను సరళీకరించడం వంటివి డిమాండ్ వైపు నెలకొన్న పరిమితులను అధిగమించేందుకు ఉపకరిస్తాయి. మరోవైపు పంపిణీకి నెలకొన్న పరిమితులను ప్రాంతీయ ఎఫ్‌డిఐకి అవకాశాలు కల్పించడానికి ఉపకరిస్తుంది. దీని ద్వారా ఆర్థిక వనరులను సమకూర్చు కోవడమే కాకుండా ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని మేనేజరియల్ నైపుణ్యాన్ని సమకూర్చుకోవచ్చు. తయారీరంగం ఆర్థికవ్యవస్థకు ఊతమిచ్చేదైనప్పటికీ సమ్మిళిత వైఖరితో ప్రాంతీయ వ్యాపార ఒప్పందాలు, వ్యాపార పెట్టుబడుల అవసరం ఎంతైనా ఉంటుందనేది సుస్పష్టమైంది. ఇదంతా

ఆర్థికాభివృద్ధికి దోహదం చేయడంతో పాటు ఆర్థిక దౌత్యానికి వెసులుబాటు కల్పించి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థల సమ్మిళితానికి దోహదం చేస్తుంది.

ఈ విశ్లేషణను మరింత పరికించినట్లయితే సేవా వ్యాపారానికి సంబంధిత అవకాశాలకు సంస్థాగత యంత్రాంగం లేనట్లయితే ఉత్పత్తి వస్తువుల వ్యాపారం సాధ్యం కాదనేది అర్థమవుతుంది. ఉదాహరణకు పోస్ట్ షిప్‌మెంట్ క్రెడిట్, కన్‌సైన్‌మెంట్ ఇన్సూరెన్స్, బ్యాంక్ గ్యారెంటీ, షిప్పింగ్ వంటి సేవలు అందుబాటులో లేనట్లయితే వస్తు వ్యాపారం కష్టం. ఈ సేవలు కేవలం వ్యాపారానికి ఉపయోగపడడమే కాకుండా ఎగుమతుల్లో పోటీ వాతావరణాన్ని సృష్టించేందుకు దోహదపడతాయి. మరోవైపు వ్యాపారసేవలు వైద్య పరికరాలు,ఔషధాలు వంటి వస్తువులు అందుబాటులో ఉంచడంపై ఆధారపడి ఉంటాయి. కనుక ఏదైనా ప్రాంతీయ వ్యాపార ఒప్పందమనేది అటు వస్తు, ఇటుసేవా వ్యాపారాలు రెండు వైపుల సమ ప్రాధాన్యంతో ఉండడం అవసరం. కాని వాస్తవం అందుకు భిన్నంగా ఉంటోంది. ఉదాహరణకు రియల్ ఎస్టేట్ , ఫైనాన్షియల్ రంగాలలో వస్తు వ్యాపారం, సేవా వ్యాపారం వేటికవే స్వతంత్రంగా మనగలుగుతున్నాయి. ఏదేమైనప్పటికీ సేవా, వ్యాపార రంగాల్లో స్వయంప్రతిపత్తితో కూడిన వ్యవహారాన్ని పరిశీలించాలి. ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా మౌలికవసతుల సేవలను మెరుగుపరుచుకోవడం ద్వారా విక్రయ ఖర్చులు, ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందనే వాదన ఉంది.

వ్యాపార-పెట్టుబడి బంధాన్ని పటిష్టపరచడం ద్వారా ప్రాంతీయ వ్యాపార సంబంధాల వృద్ధిలో ఉన్నత స్థాయి చేరుకోవచ్చు. ఇలాంటి బంధాలు ప్రాంతీయ కూటమిలోని దేశాల మధ్య ఎగుమతి, పంపిణీ సామర్థ్యాలను ప్రోత్సహిస్తాయి. అంతే కాకుండా వ్యాపార సరళీకరణను అనుకూలంగా మార్చుకోవడం ద్వారా మరింత మందికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించవచ్చు. స్వేచ్ఛా వ్యాపార ఒప్పందం(ఎఫ్‌టిఏ) ద్వారా పెట్టుబడి ప్రాంతీయ సమర్థ పునర్వ వ్యవస్థీకరణకు ఉపకరిస్తుంది. ప్రాంతీయ ఎఫ్‌టిఏల ద్వారా జాయింట్ వెంచర్‌లకు ఆస్కారం ఉంటుంది. ఇది తయారీ రంగ వృద్ధిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది.

ఈ నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థల సమ్మేళనం, నైపుణ్యాల మార్పిడి, దేశాల మధ్య పెట్టుబడి ప్రవాహం వంటి అంశాలు వ్యాపార-పెట్టుబడి బంధాన్ని పటిష్టం చేస్తాయి. తద్వారా ఎక్కువ వ్యాపార, వాణిజ్యం జరిగి, పెట్టుబడి ప్రవహించి, అధిక ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి.

ప్రాంతీయ విలువ బంధాలు (రీజనల్ వాల్యూ చైన్స్-ఆర్‌విసి) సృష్టించడంలో పైన పేర్కొన్న అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాకుండా వస్తు విలువ పెంచేందుకు కూడా ఉపకరిస్తాయి. తయారీరంగంలో వస్తు విలువ పెంచడం ద్వారా ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే ఎక్కువ లాభాలు వస్తాయి. క్లుప్తంగా చెప్పాలంటే ఎఫ్‌టిఏలు తయారీ రంగంలో ఉపాధి అవకాశాపై ప్రభావం చూపుతాయి.

వీటన్నిటినీ పరిశీలించినట్లయితే "మేక్ ఇన్ ఇండియా" ప్రచారాన్ని సరిగ్గా అర్థం చేసుకున్నట్లయితే దీని వల్ల ఉపయోగాలు అర్థమవుతాయి. ఇందులో భాగంగా అంతర్జాతీయంగా జరుగుతున్న ఆర్థికపరమైన దౌత్యం మన దేశ ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పన, ఉద్యోగాల సృష్టి, పేదరిక నిర్మూలన, ప్రజల జీవన ప్రమాణాలు, జీవన నాణ్యత పెంచడంలో ఉపయుక్తంగా ఉంటుందన డంలో అతిశయోక్తి కాదు.

**ముగింపు :** ఆర్థిక దౌత్యం అర్థం మారిందని, దేశాల మధ్య సంప్రదాయంగా వస్తున్న ప్రభుత్వ స్థాయిలో చర్చలు రాజకీయ, మిలిటరీ చర్చల స్థానంలో ప్రజలకు ప్రజలకు మధ్య సంబంధాలు పెరగడం, ఆర్థిక చర్యలు కొనసాగడం వంటి ప్రధాన మార్పు చోటు చేసుకుంటున్నాయని అవగతమవుతోంది. కాబట్టి ద్వైపాక్షిక, ప్రాంతీయ స్థాయిలో శాంతి స్థాపనకు ఆర్థిక దౌత్యం ఉపయోగించుకుంటే అర్థవంతంగా ఉంటుందని, దేశాల మధ్య ఆర్థిక బంధాలు పెరుగుతాయని, అందుబాటులోఉన్న సాహిత్యం, పుస్తకాలు సూచిస్తున్నాయి. అంతే కాకుండా దేశీయ, అంతర్జాతీయ ఆర్థికాంశాల మధ్య స్పష్టమైన తేడాను చూడలేమని, రెండువైపులా కృషి జరగాలని కూడా చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ కోణంలో దేశీయంగా చేపట్టిన కార్యక్రమాల్లో ఒకటి 'మేక్ ఇన్ ఇండియా'. తయారీరంగాన్ని పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రపంచంలో ఎఫ్‌డిఐలకు ఆకర్షణీయమైన దేశాల్లో ఒకటైన భారతదేశంలో ఈ కార్యక్రమం ఉన్నత స్థాయి ఆర్థికాభివృద్ధికి చోదకశక్తిగా ఉంటుంది. కాని దీనికి తయారీరంగాన్ని ఆర్థిక వ్యవస్థలోని ఇతర రంగాలతో సమ్మిళితం చేయాలి. అదే సమయంలో అంతర్జాతీయ పరిణామాలతో అనుసంధానం చేయాలి. అందుకే ఆర్థిక దౌత్యంలో భాగంగా అంతర్జాతీయ చర్చల్లో, విదేశాంగా విధాన లక్ష్యాల్లో ఆర్థిక అవసరాలను ముఖ్యమైనవిగా భావించాలి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని దేశీయ ఆర్థిక ప్రాధామ్యాలను జత చేసి, బాహ్య అవకాశాలను ఉపయోగించుకొని ప్రపంచ ప్రధాన ఆర్థికశక్తిగా ఎదిగేందుకు ఆర్థిక దౌత్యాన్ని పరికరంగా వినియోగించుకోవాలి. ■

# సుపరిపాలన - విషయ పరిచయము

ప్రజలతో నేరుగా సంభాషించేందుకు మన్‌కీ బాత్ (మనసులోని మాట) అనే రేడియో కార్యక్రమం నిర్వహించాలనే నిర్ణయం, ప్రధానమంత్రి తారక మంత్రాలలో ఒకటి. ప్రతినెలా జరిగే ఈ రేడియో కార్యక్రమానికి ఎంత విశేష స్పందన వచ్చిందంటే ప్రజలు అందరూ రేడియోలకు అతుక్కునేంతగా, పదుల సంఖ్యలో ఛానళ్ళలో ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయటానికి పోటీపడేంతగా స్పందన లభిస్తోంది.

**భా**రత జాతీయ రాజకీయాలలో 1989 నుండి మొదలైన సంకీర్ణ శకముతో మన ప్రజాస్వామ్యం తన ఉద్దేశ్యాన్నీ స్పష్టతను కోల్పోతోందని చాలామంది అపోహపడ్డారు. ఈ భావన పాలనాపరంగా సామాజికంగానూ ఆర్థికంగానూ అందరి జీవితాలలో సమాన ప్రభావం చూపింది. ఈ రాజకీయ అనిశ్చితి పారదర్శకతలేని అసమర్థ పాలనకు దారి తీసింది. ఇటువంటి అనిశ్చితి భారతదేశంలో తప్ప ప్రపంచ దేశాలలో మరెక్కడాలేదు. అంతర్జాతీయ సదస్సులో సున్నిత స్పందనల కారణంగా పొరుగుదేశాలు ఒకస్థాయి లేని విధంగా చూపటంతో అంతర్జాతీయ సంఘాలన్నీ భారతదేశానికి ఒక సరైన నాయకుడు నాయకత్వం లేవని అనుకునే పరిస్థితి ఏర్పడింది.

మే 2014 ఎన్నికలలో ప్రజలు నరేంద్రమోడీ నాయకత్వం వహించిన జాతీయ ప్రజాస్వామ్య కూటిమి (ఎన్‌డిఎ)కి భారీ మెజార్టీతో చట్ట సభలకు ఎన్నుకోవడం ద్వారా, ఈ పరిస్థితులలో నాటకీయంగా చాలా మార్పు చోటు చేసుకుంది. గడిచిన 12 నెలల్లో ప్రధానమంత్రి పనితీరు గమనించిన వాళ్లలో చాలామంది, ఆయన నిబద్ధతతో కూడిన సంకల్పంతో ప్రజలను నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావటానికి ప్రోత్సహిస్తున్నారని తప్పక అంగీకరిస్తారు. గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికలలో చేసిన వాగ్దానాల వల్లనే ఎన్‌డిఎ ప్రభుత్వం భారీ మెజార్టీతో ఎన్నిక అయినప్పటికీ, ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చటంలో విఫలమైందని అనేక వాదనలు వినబడుతున్నాయి. కానీ గత ప్రభుత్వాలతో పోలిస్తే ఈ ప్రభుత్వం తన వాగ్దానాలను ఒక్కొక్కటిగా వేగవంతంగా నెరవేరుస్తూ ఫలితాలను కనబడురుస్తోందన్నది ఎవరూ కాదనలేని వాస్తవం.

సుపరిపాలన అనే ఈ ఆలోచన ఎన్నో ప్రయోజనాలను కూర్చింది. ప్రభుత్వ విజయాలను, వైఫల్యాలను బేరీజు పట్టిక వేయడం ద్వారా మొత్తం విషయాన్ని అవగతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది పాలనలో, ఇంతవరకూ స్పృశించని మూలాల లోకి వెళ్లి, పాలనలో ఉన్న ఆటంకాలను తొలగించటానికి ఉన్న అడ్డంకులను చెరిపి వేయటమైనది. ఈ ఏడాది పాలనలో, దీర్ఘకాలిక సమస్యలను నివారించేందుకు ఎన్నో జాతీయ స్థాయిలో కార్యక్రమాలను చేపట్టారు. లింగవివక్షత, పారిశుధ్యం, పరిశుభ్రత వంటివి వాటిలో కొన్ని మాత్రమే. కొన్ని కోట్ల మందిని బ్యాంకింగు లావాదేవీల్లో భాగస్వాముల్ని

**డా. ఎ. సూర్యప్రకాష్,** ఛైర్మన్, ప్రసారభారతి

చేశారు. మౌలిక సదుపాయాలైన రహదారులు, రైల్వే, విద్యుత్తు ఉత్పాదనవంటి విషయాల మీద దృష్టిని ఎక్కువగా కేంద్రీకరించటం జరిగింది. ప్రపంచ దేశాలతో సత్సంబంధాల కోసం విదేశీ వ్యవహారాలను మరింత ఉత్తేజపరచడమైనది. సంక్లిష్ట పరిస్థితుల లోనూ, ప్రకృతి విపత్తుల విషయంలోనూ నిర్వహణా కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతను గతంలో ఎన్నడూ లేనవిధంగా నేరుగా కేంద్రమంత్రులే నిర్వర్తిస్తుండటం గమనార్హం. ఈ రంగాలలో వచ్చిన మార్పును గమనించినట్లయితే, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానంలో నిజమైన స్పష్టతను చూడవచ్చు. స్వతంత్ర భారత చరిత్రలో ఈ విధంగా పేదలకు, వ్యవసాయ దారులకు, నిరుద్యోగు లకు అనుకూలంగా వినూత్న కార్యక్రమాలను ఈ సంవత్సరం చేపట్టడం జరిగింది.

**విదేశీ విధానం – సుడిగాలి పర్యటనలు**

ప్రధానమంత్రి తన ప్రమాణ స్వీకారానికి సార్క్ దేశాధినేతలు అందర్నీ ఆహ్వానించటం ద్వారా మొట్టమొదటిరోజు నుండీ, విదేశీ వ్యవహారాలపై ముందు చూపుతో వ్యవహరించారు అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అప్పటి నుండి కాల్పనిక సుడిగాలి పర్యటనలు అధికారిక పర్యటనలు సమావేశాలతో యుఎస్ అధ్యక్షుడు ఒబామా మొదలు రష్యా అధ్యక్షుడు వ్లాడిమర్ పుతిన్, చైనా అధ్యక్షులు ఫ్రాన్సాయిస్ హాలెండ్, జపాన్ ప్రధాన మంత్రి షింజో అబే, షిజిన్‌సింగ్, జర్మనీ ఛాన్సలర్ ఎంజెనూమెర్కెల్ ఆఫాన్సు అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హాలండ్, కెనడా ప్రధానమంత్రి స్టీఫెన్ హార్పర్ వరకు అందర్నీ కలిసి ఆ దేశాలతో వాణిజ్య సంబంధాలను మరింత దృఢపరిచారు. ప్రధానమంత్రి మోదీ తన మొదటి విదేశీ పర్యటన భూటాన్‌తో ప్రారంభించడం ద్వారా మన పొరుగు దేశాలపై ఆయనకున్న స్పష్టత తెలిసింది. ప్రపంచ దేశాధినేతలను ఆకర్షించి సత్సం బంధాలను నెలకొల్పడం మాత్రమే కాకుండా, న్యూయార్క్ లోని మాడిసన్ స్క్వేర్, ఫ్రాన్స్, జర్మనీ మరియు కెనడాలలో నిర్వహించిన బహిరంగ సభలో, ఆయన వాక్చాతుర్యంతో వేలాదిమంది ప్రజలను విశేషంగా ఆకర్షించారు. ఈ దేశాలేవీ గతంలో ఏ ప్రధానమంత్రి పర్యటన లోనూ ఇంత విశేష స్పందన చూసి ఉండలేదు.

**పాలనలో భిన్నత్వం**

అతిముఖ్యంగా గమనించాల్సిన విషయం, ప్రస్తుత ప్రభుత్వం యొక్క విధివిధానాలు, విపత్తుల నిర్వహణలో అవలంభిస్తున్న మానవీయత. ఇరాక్‌లో సంక్షోభ సమయంలో నర్సులను అక్కడి నుండి తరలించటంతో ఈ విధానానికి అంకురార్పణ జరిగింది. ఆ తర్వాత మెమెన్‌లో ఏర్పడిన పరిస్థితులతో భారత విదేశాంత శాఖ, భారత వాయు నావికా దళాలతో జత కలిసి అనేక క్లిష్ట పరిస్థితులలో ఉన్న మన దేశ ప్రజలను విదేశీ పౌరులను సైతం అధిక సంఖ్యలో అక్కడ నుండి తరలించడం జరిగినది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖామాత్యులుగా జనరల్ వి.కె. సింగ్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెంట తోడుగా నిలిచారు. అందువల్ల ఆ యుద్ధ భూమి నుండి 5600 మందిని తరలిస్తే వారిలో 41 దేశాలకు సంబంధించిన 960 మంది విదేశీ పౌరులున్నారు. భారతీయులతోపాటు వీరిని కూడా తరలించటంలో చూపిన చొరవకు ప్రపంచ దేశాలన్నీ కొనియాడాయి. భారతదేశం కానీ, ప్రపంచ దేశాలు కాని ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో నేపాల్‌లో వచ్చిన భారీ భూకంపంతో భారత ప్రభుత్వం తన దృష్టిని అటు మరల్చింది. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జాతీయ విపత్తు రక్షకదళం విషాద సంఘటన జరిగిన గంటలలోపే నేపాల్ చేరుకొని నిర్విరామంగా తమ రక్షణ చర్యలను చేపట్టి కొనసాగించింది.

అదేవిధానాన్ని మన దేశంలో ఏర్పడిన ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజలను కాపాడటంలో కూడా ప్రదర్శించారు. జమ్ముకాశ్మీర్‌లో వరద భీభత్సంలో అయినా, బీహార్‌లో ఏర్పడిన భూకంపంలో అయినా అదే విధివిధానాలను అనుసరించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చి, ఆదుకునేందుకు నేరుగా కేంద్ర మంత్రులే ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్‌లలో పర్యటించటం గమనార్హం.

ప్రజలతో నేరుగా సంభాషిం చేందుకు మన్‌కీ బాత్ (మనసులోని మాట) అనే రేడియో కార్యక్రమం నిర్వహించాలనే నిర్ణయం, ప్రధానమంత్రి తారక మంత్రాలలో ఒకటి. ప్రతినెలా జరిగే ఈ రేడియో కార్యక్రమానికి ఎంత విశేష స్పందన వచ్చిందంటే ప్రజలు అందరూ తిరిగి రేడియోలకు అతుక్కునేంతగా, పదుల సంఖ్యలో ఛానళ్ళ ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయటానికి పోటీ పడేంతగా స్పందన లభించింది.

విదేశాంగ శాఖామంత్రి సుష్మా స్వరాజ్ అందిస్తున్న కొన్ని విధానాలు ప్రభుత్వ పాలనకు ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గత చాలా సంవత్సరాలుగా ప్రవాస భారతీయులు, విదేశాలకు వెళ్ళే పౌరులు చేసే ఫిర్యాదులకు, భారత రాయబార కార్యాల యాలు, విదేశాంగ శాఖల యొక్క నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణిగా మారింది. ప్రస్తుతం విదేశాంగ శాఖమంత్రికి సమాచారం అందిస్తే, దగ్గరలోని సంబంధిత రాయబార కార్యాలయ యంత్రాం గాన్ని అప్రమత్తం చేయటం మాత్రమే కాకుండా వారికి పూర్తి సహాయం అందేవరకూ అర్ధరాత్రి 2 గం.లకి కూడా ప్రతి విషయాన్ని గమనిస్తూ, సూచనలు ఆదేశాలు జారీ చేయటం జరుగుతుంది. ఇబ్బందికర పరిస్థితుల నుండి బయటకి రావటానికి ప్రయత్నించే భారత కార్మికులు విదేశాలలో గృహహింసకి గురి కాబడ్డ ఒంటరి మహిళలు, విదేశాలలో పాస్‌పోర్టు పోగొట్టుకున్న వ్యక్తి కానీ, ఎవరైనా సరే, ఒక్క సమాచారం విదేశాంగ శాఖకు అందిస్తే చాలు. మొత్తం యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి సత్వర సహాయం అందించటం జరుగుతోంది. ఇప్పటి వరకు, భారత విదేశాంగ శాఖామంత్రులుగా ఉన్న ఎవరూ ఇంత సమర్థమైన మెరుగైన సేవలను అందించలేదు అనడంలో అతిశయోక్తి లేదు. షుష్మాస్వరాజ్

అవలంభిస్తున్న తీరు మిగతా ప్రజాస్వామ్య దేశాలు ఆదర్శ ప్రాయంగా తీసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి.

**ఆర్థిక వ్యవస్థకు సరైన తోడ్పాటు**

ప్రభుత్వానికి సంబంధించి మరొక ముఖ్య అంశం భారత ఆర్థిక వ్యవస్థ. గత పది సంవత్సరాలుగా వరుస కుంభకోణాలు పాలనా వైఫల్యం కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారత్ మీద నమ్మకాన్ని కోల్పోయారు. ఒక ప్రభుత్వం యొక్క విజయం లేదా వైఫల్యం అన్నది ఆ దేశపు వృద్ధిరేటు మీద ఆధారపడి ఉంటుంది. ఈ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక వ్యాపార దిగ్గజాలను కలిసి భారత్‌లో పెట్టుబడికి వ్యాపార లావాదేవీలకు ఎంతో అనువైనదిగా వివరించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఫలితంగా ఆర్థిక శాఖామంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్, ఈ విషయాలలో ఎంతో ప్రణాళిక భాగంగా ఉంది. ఈ బడ్జెట్‌లోనే వ్యాపారస్తులను, పారిశ్రామిక వేత్తల నుండి పెట్టుబడులను ఆకర్షించే విధంగా ఉంది. వారందరూ కూడా దానికి సంబంధించి అంతర్లీనంగా దాగిఉన్న సందేశాన్ని గమనించి స్వాగతించడంతో పాటు పెట్టుబడిదారుల భయాలను తొలగించి, వ్యాపార రంగంలో ధీటుగా నిలబడేందుకు వీలుగా, కనబడని చిక్కుముడులను విప్పి ప్రగతికి బాటలో వేస్తోంది, ఆర్థికశాఖ. అంతేకాకుండా మూడేళ్ళలో జిడిపిలో మూడు శాతం ఖజానా లోటును భర్తీ చేయాలని ఆర్థికశాఖా మంత్రి వ్యూహం రచించుకున్నారు.

ఈ విధంగా వేసిన అన్ని అడుగులూ పెట్టుబడికి అనుకూల వాతావరణాన్ని సృష్టించి సమీప భవిష్యత్తులో సంవత్సరానికి 9శాతం వార్షిక జిడిపి వృద్ధితో అభివృద్ధిలో చైనాని దాటి పోగలదన్న భావనను కల్పించారు. ప్రస్తుత ప్రభుత్వం కొన్ని నియమాలతో స్పెక్ట్రమ్, బొగ్గుగనుల మూలాన్ని పార దర్శకంగా చేసింది.

మిగతా అంశాలతో సమానంగా ప్రాముఖ్యత పొందిన అంశం అవినీతి రహిత పాలన. ఇటీవల వరకు దేశం అంతటా కుంభకోణాల వెల్లువ జరిగింది అన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. ప్రస్తుత ప్రభుత్వ చొరవతో మారక నిల్వలు కూడా 350 బిలియన్ అమెరికన్ డాలర్ల భారీ స్థాయికి చేరాయి. ఫలితంగా ఈ విషయాలకు సంబంధించిన వేలంపాటలలో ఎటువంటి పైరవీలకు చోటు లేకుండా సాఫీగా నిర్వహిస్తూ భారీ ఆదాయాలను గడిస్తోంది.

పాలనకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న మరొక ముఖ్య నిర్ణయం దేశ అభివృద్ధికి సన్నాహక ఆలోచనలు తెలుపలేని, కాలం చెల్లిన సామ్యవాదభావ సిద్ధాంతాలతో చరమ దశలో ఉన్న ప్రణాళికా సంఘాన్ని రద్దు చేయటం. ఈరోజు వరకూ కూడా అవే పాత భావాలతో అభివృద్ధికి దోహదపడని ఆ సంఘాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించగానే ఎటువంటి నిరసన, వ్యతిరేకతా ఎక్కడా వ్యక్తం కాలేదు. ఆ ప్రణాళికా సంఘం స్థానంలో నీతి అయోగ్‌ను స్థాపించారు. అధునాతన భారత నిర్మాణానికి సంబంధించి ఈ సంఘం ప్రభుత్వానికి సరైన సలహాలు సూచనలను అందిస్తుంది. ఆర్థిక, సామాజిక విషయాలలో సలహాలు, సూచనలు చేయటం మాత్రమే కాక, ఆర్థిక విధి విధానాలను రూపొందించటంలో రాష్ట్రాలను సైతం భాగస్వాముల్ని చేయటానికి ఈ సంఘం దోహదం చేస్తుంది. ఈసంఘానికి మేధావుల మద్దతుకోసం కొలంబియా విశ్వ విద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ఆచార్యులు డా. అరవింద్ పనాగరియాను ఉపాధ్యక్షుడి గానూ మరికొందరు మేధావులు విజ్ఞులను ఈ సంఘంలో సభ్యులు గాను నియమించడం జరిగింది. ఈ సంఘం తన పనితీరులో భాగంగా సమాఖ్య వాద విధానానికి అనుగుణంగా కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య మరింత సన్నిహితంగా సంబంధాలను మెరుగు పరిచేవిధంగా అడుగులు వేస్తున్నది. 14వ ఆర్థిక సంఘం చేసిన బలమైన సిఫార్సులతో, కేంద్ర పన్నుల ఆదాయంలో రాష్ట్రాల వాటా 32 శాతం నుండి 42 శాతానికి పెరిగింది. ప్రధానమంత్రి మరియు ఆర్థిక శాఖామంత్రి ఈ సంఘం చేసిన సిఫార్సులను ఆమోదించటం వలన 2015-16 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు అదనంగా 1 లక్షా 78 వేల కోట్ల రూపాయలు వచ్చాయి. దీనిపై ఆర్థికమంత్రి జైట్లీ మాట్లాడుతూ రాష్ట్రాల వాటాలను పెంచటం అనేది ఎప్పుడూ జరగలేదని, వ్యాఖ్యానించారు. సహకార సమాఖ్యవాదానికి కేంద్ర ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో, ఈ సంఘం సిఫార్సులను ఆమోదించటం ద్వారా తెలియపరిచారు.

**మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రోత్సాహం**

భారతదేశం నిర్దేశించుకున్న ప్రగతిని సమీప భవిష్యత్‌లో సాధించాలంటే మౌలిక సదుపాయాలు ఎంతో అవసరం. మౌలిక సదుపాయాలను మనం అభివృద్ధి చేసుకొన్నట్లయితే మనం నిర్దేశించుకున్న ప్రగతిని సాధించటం కష్టతరం అవుతుంది. సరైన మౌలిక సదుపాయాలు లేని కారణంగానే విదేశీ పెట్టుబడిదారులు వెనుకడుగు వేస్తుంటే, ప్రధాన మంత్రి తన పాలనలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయబడుతుందని ఇచ్చిన హామీ అనేక మంది విదేశీ పెట్టుబడి దారులను వ్యాపార పారిశ్రామిక వేత్తలను ఆకర్షించింది. అందు గురించే మౌలిక సదుపాయాలైన బొగ్గు, విద్యుత్, రహదారులు, రైల్వే మరియు నౌకాశ్రయాలు వంటి విషయాలలో ప్రధానమంత్రి కార్యాలయం స్వయంగా వాటి అభివృద్ధి పనులను, ఆయా శాఖల మంత్రులకు లక్ష్యాలను నిర్దేశించి, దగ్గరగా పర్యవేక్షిస్తున్నది.

అదేవిధంగా, ప్రధానమంత్రి కార్యాలయం విద్యుత్ ఉత్పత్తికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించటం ద్వారా, 10శాతంగా ఉన్న విద్యుత్తు లోటును 3.6శాతానికి తగ్గించారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ వంటి ఎన్నో రాష్ట్రాలవరకు కేంద్రప్రభుత్వం 24 గంటల నిరంతర విద్యుత్తును అందిస్తున్నది. విద్యుత్తు మంత్రిత్వశాఖ మరింత విద్యుత్ ఉత్పాదనకై 12వ ప్రణాళిక అమలుకు సిద్ధమైంది. అదేవిధంగా, గత 10 సంవత్సరాల యుపిఏ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రహదారుల నిర్మాణాన్ని ఇప్పుడు చేపట్టటం కూడా

జరిగింది. ముఖ్యంగా అన్ని మంత్రిత్వ శాఖలకు మంత్రులకై నిర్దిష్ట గడువుతో లక్ష్యాలను నిర్దేశించి సాధించవలసినదిగా ఆదేశించటం జరిగింది. ఏ మంత్రి కూడా పాతపద్ధతిలో విలాసాలు కానీ పైరవీలు కానీ చేయకూడదని ఆదేశించారు.

**ప్రేరణోద్యమాలు**

దేశీయంగా ప్రారంభించిన అనేక కార్యక్రమాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమము మరియు, పారిశుధ్య కార్యక్రమం ముఖ్యమైనవి. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గాంధీ జయంతి రోజున ప్రారంభించారు. ఇబ్బందికరంగా అనిపించే విషయాల మీద కూడా ప్రజల మధ్యన చర్చకు వచ్చే విధంగా ప్రధానమంత్రి తెగువ చూపారు. దేశంలో 70శాతానికి పైగా గృహాలకు మరుగుదొడ్లు లేని విషయాన్నీ అలా లేకపోవటం వలన మహిళలకు గౌరవానికీ, భద్రతకు వాటిల్లే ముప్పు గురించి ప్రజలు ఆలోచించేవిధంగా చేశారు. ఈ ఉద్యమంతో భారీ ఎత్తున మరుగుదొడ్లు నిర్మించాలని పేదలకు వారి గృహాలలో మరుగుదొడ్లను నిర్మించు కునేందుకు అధిక రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలని మొత్తంగా 6 కోట్ల మరుగుదొడ్లను నిర్మంపచేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

అసాధారణ విజయాన్ని సాధించిన మరొక కార్యక్రమం ప్రధానమంత్రి జన్‌ధన్‌యోజన. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పేదలను బ్యాంకింగ్ లావాదేవీలలో భాగస్వాములను చేయటం. ఈ పథకం వలన పేదలకు దూరంగా ఉన్న బ్యాంకింగు సేవలు, వారికి కూడా ఆర్థిక సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఎవరూ ఊహించని రీతిలో 15కోట్ల మంది తమ ఖాతాలను తెరవటం ద్వారా 15 వేల 800కోట్ల రూపాయలను దాచి, ఈ కార్యక్రమాన్ని విశేషంగా విజయవంతం చేశారు. ఈ పథకంలో ఉన్న ప్రతి ఖాతాదారుడికీ అదనంగా "రూపే డెబిట్ కార్డుతో" పాటుగా లక్షరూపాయలు ప్రమాద బీమా కూడా లభిస్తుంది. ఆరు నెలల సంతృప్తికర బ్యాంకు లావాదేవీలతో 5000 రూపాయలు అదనపు రుణం పొందే వెసులుబాటు ప్రతి ఖాతాదారుడికీ లభిస్తుంది. జన్‌ధన్ యోజన విజయవంతం కావటంతో ప్రభుత్వం సామాజిక భద్రతను నూతన పరిధిలోకి తీసుకెళ్ళి పేదలకు ఊరట కలిగే విధంగా మరొక మూడు పథకాలను ప్రవేశ పెట్టింది. సంవత్సరానికి 12 రూపాయలు ప్రీమియంతో 2 లక్షల రూపాయలు ప్రమాదబీమా అందచేసే ప్రధానమంత్రి సురక్షాబీమా యోజన పథకం. దీనికి అందరూ అర్హులే. సంవత్సరానికి 330 రూపాయల ప్రీమియం చెల్లింపుతో జీవిత బీమా అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన. వృద్ధులు విరామ వేతనం (పెన్షన్) నెలకు 1000-5000 వరకు వారు శ్రమించిన కాలంలో వారు దాచుకున్న నగదుకు తగ్గట్టుగా పొందే వెసులుబాటుతో ప్రవేశపెట్టిన పథకం అటల్ పెన్షన్ యోజన. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం చేసిన మరొక వినూత్న ఆలోచన స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా (భారత నైపుణ్యం, భారత తయారీ) యువతకు ఉపాధి మరియు మెరుగైన అవకాశాలను అందించటంకోసం ఈ వినూత్న ఆలోచనను చేశారు. వీటన్నిటితో పాటుగా మోదీ దేశంలో మరొక విధానం ప్రవేశపెట్టే ఆలోచన చేస్తున్నారు. ఆ ఆలోచనే తక్కువ నిస్తుంది. ఎక్కువ పాలన (లెస్ గవర్నమెంట్ మోర్ గవర్నెన్స్). వాస్తవానికి, పూర్తి పారదర్శకతతో తక్కువ విధానాలతో అధికార యంత్రాంగం బాధ్యతతో మెరుగైన ప్రభుత్వ పాలనను అందించటం అని ఈ నినాదానికి అర్థం.

**కేంద్ర మంత్రివర్గం - కొన్ని వరుస మార్పులు**

ప్రధానమంత్రి గత కొన్ని నెలల క్రితం చేసిన మంత్రివర్గ మార్పులలో భాగంగా, సురేష్ ప్రభును రైల్వేశాఖామంత్రిగా నియమించటం ప్రత్యక్షంగా గమనించాం. ప్రభు తన రైల్వే బడ్జెట్‌తో కొంతమంది ఎంపిల మెప్పుకోసం కాక, స్థూలంగా రైల్వే ఆర్థిక పరిస్థితిని చూడాలన్న ఆయన నిర్ణయాన్ని అందరూ అభినందించారు. ఆయన ముందు చూపు ఎంతైనా అభినందనీయం.

**ఉపసంహారం**

ఇక్కడి కొన్ని విశాల పర్యావసానాలను గమనించాలి. మొదటిది నరేంద్రమోదీ తన అనుచరులను, విమర్శకు లనూ కూడా తను కేంద్ర ప్రభుత్వాన్ని నడిపే తీరుతో సంతృప్తి పరిచి ప్రశంసలు అందుకున్నారు. ఆయన విమర్శకులు మొదట అయోమయ స్థితిలో ఉన్నారు. కారణం గత ప్రభుత్వం అవలంభించిన నిర్లక్ష్యం. ఈ విధమైన ఆయన విలక్షణ ధోరణి, పాలన పట్ల ఆయనకి ఉన్న ధృడత్వం, బాధ్యత తెలిపాయి. పాలనకు, జాతీయ భద్రతకు మరియు విదేశీ విధానాలకు అధిక మొత్తంలో కేటాయించటం ద్వారా ఈ విధానంలో మార్పులు చేశారు.

కానీ విమర్శకులకు అది సరిపోలేదు. బేరీజు పట్టికతో ప్రభుత్వ పాలన అంత బాగా లేనట్లుగా భావిస్తున్నారు. వాళ్ళు ఇది టీ-20 క్రికెట్ మ్యాచ్ కాదు అన్నది మరచినట్లున్నారు. భారీ మెజార్టీతో ఎన్నికై పార్లమెంటుకు వచ్చిన ప్రధాని, ఐదు రోజుల టెస్టు మ్యాచ్ ఆడేజట్టుకు సారథి లాంటివాడు. మొదటి సంవత్సర పాలన ఆట మొదటి రోజు లాంటిది. మొగతా నాలుగు రోజుల ఆటకీ మొదటిరోజునే దిశానిర్దేశం జరుగుతుంది. అదేవిధంగా మిగతా నాలుగు సంవత్సరాల పాలనతో సాధించాల్సిన వాటికి తొలి సంవత్సరం దిశానిర్దేశం జరుగుతుంది. మోడీ చేసిన ప్రమాణాలను అమలు చేసేందుకు ఇంకా నాలుగు సంవత్సరాలు ఉన్నాయి. అన్నిటి కంటే ముఖ్యంగా దేశానికి తిరిగి ప్రజలలో ఆశని నింపి యువతని ఉత్తేజపరిచి, దేశ స్థితిగతులను మార్చే ఉద్యమాలను చేసి ప్రజలలోనూ, దేశంలోనూ గొప్ప మార్పులను తెచ్చే నాయకుడు దొరికారు. ఇలాంటి భారీ విజయాలు సాధించినపుడు చిన్న చిన్న వైఫల్యాలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ■



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. AMRUT విస్తరించండి? వివరాలేవి?
(ఏ) అటల్‌మిషన్ ఫర్ రిజువ్యూవేషన్ & అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (బి) ఒక లక్షకన్నా ఎక్కువ జనాభాఉన్న నగర, పట్టణాలలో మౌలిక సదుపాయాల లేమి లేకుండా చేస్తారు (సి) ఇందుకోసం కొన్ని నగరాలు / పట్టణాలు మాత్రమే సెలక్ట్ చేస్తారు (డి) పైవన్నీ
2. BBIN(ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్స్ మీటింగ్, థింపూ భూటాన్‌లో జూన్‌లో ఏర్పాటు చేశారు. BBIN లో గల దేశాలేవి?
(ఏ) బంగ్లాదేశ్ (బి) భూటాన్
(సి) ఇండియా, నేపాల్ (డి) పైవన్నీ
3. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఏ) NHDP : నేషనల్ హైవేస్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు (బి) DBFOT : డిజైన్, బిల్డ్, ఫైనాన్స్ ఆపరేట్ & ట్రాన్స్‌ఫర్ (సి) BOT : బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ (డి) పైవన్నీ
4. విక్టోరియా ఫాల్స్ ఏ దేశంలో ఉన్నాయి? వివరాలు ఏమిటి?
(ఏ) జింబాంబ్వే (బి) మోసీ ఓవా టున్యా (Mosi oa Tunya)అని ఆ దేశంలో పిలుస్తారు (సి)ఇది UNESCO వరల్డ్ హెరిటేజ్ స్థలం (డి) పైవన్నీ
5. బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్ ఇటీవల ఎవరికి నైట్ కమాండర్, రాయల్‌విక్టోరియన్ ఆర్డర్ ఇచ్చారు?
(ఏ) ప్రిన్స్‌హారీ (బి) థామస్ బాఛ్
(సి) పెడ్రో కె టెరియానో (డి) సురేంద్రకుమార్
6. యాంగ్జీనది ఏ దేశంలో ఉంది?
(ఏ) జపాన్ (బి) చైనా
(సి) ఫిలిప్పైయిన్స్ (డి) బ్రూనీ
7. గోల్డ్ మానిటైజేషన్ స్కీం ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి?
(ఏ) ప్రైవేటు వ్యక్తుల దగ్గరున్న బంగారాన్ని, సర్క్యులేషన్‌లోకి తీసుకురావడం & బంగారం కలిగిఉన్న వారికి ఆదాయం చేకూర్చటం. (బి) 40 టన్నుల బంగారం సేకరించడం (సి) 350 హాల్‌మార్కింగ్ సెంటర్లు ప్రారంభించటం (డి) భారతదేశంలో 22,000 టన్నుల బంగారం ఉందని అంచనా
8. చందేల్ జిల్లా ఏ రాష్ట్రంలో ఉంది?
(ఏ) మధ్యప్రదేశ్ (బి) మణిపూర్
(సి) ఛత్తీస్‌ఘడ్ (డి) జార్ఖండ్
9. FSSAI లో F అక్షరం ఏ పదాన్ని సూచిస్తుంది?
(ఏ) ఫుడ్ (బి) ఫైండ్
(సి) ఫ్రీ (డి) ఫ్రెండ్
(FSSAI ఫుడ్ సేఫ్టీ & స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) (గత 4 ఏళ్ళుగా పని చేస్తోంది)
10. MSG పూర్తి పేరు ఏది?
(ఏ) మోనోసోడియం గ్లూటామేట్
(బి) మీడియం సుగర్ గ్లూటాయేట్
(సి) విస్ సుగర్ గర్ల్ (డి) ఇవేవికావు
11. ఫుడ్‌సేఫ్టీ & స్టాండర్స్ యాక్ట్ ఎప్పుడు ఆమోదించారు?
(ఏ) 2010 (బి) 2006
(సి) 2015 (డి) 2014
12. FSSAI 2014 – 15 వార్షిక రిపోర్ట్ ప్రకారం ఏఏ పదార్థాలలో కలుషిత పదార్థాలున్నాయి?
(ఏ) పాలు (బి) పాల ఉత్పత్తులు
(సి) వంటనూనెలు & మంచినీళ్ళు (డి) పైవన్నీ
13. ఇండియా మయన్మార్ సరిహద్దు పొడవు సుమారు (కి.మీ.లలో)?
(ఏ) 4000 (బి) 1643
(సి) 1500 (డి) 2000
14. కొవ్వాడ న్యూక్లియర్ పవర్ స్టేషన్ వివరాలేమిటి?
(ఏ) NPCIL నిర్మిస్తోంది (బి) 2,126 ఎకరాల స్థలంలో 9600మెగావాట్ల (6×1600) విద్యుత్‌శక్తి స్థాపిత సామర్థ్యంతో నిర్మిస్తారు (సి) రూ. ఒక లక్షకోట్ల పెట్టుబడి పెడతారు (డి) పైవన్నీ
15. విశాఖపట్నం పోర్టు, కమర్షియల్ ఆపరేషన్స్ ఎపుడు ప్రారంభించింది?
(ఏ) 1933 (బి) 1947
(సి) 1972 (డి) 1999
16. మలబార్ రివర్ ఫెస్టివల్ ఎక్కడ నిర్వహిస్తారు?
(ఏ) తుషారగిరి, కేరళ (బి) త్రివేంద్రం
(సి) కన్యాకుమారి (డి)మాంగళూర్
17. మార్క్ రట్టే ఏ దేశ ప్రధానమంత్రి?
(ఏ) ఫ్రాన్స్ (బి) నెదర్లాండ్
(సి) స్వీడన్ (డి) నార్వే
18. హజ్రత్ షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎక్కడుంది?
(ఏ) పాకిస్తాన్ (బి) ఢాకా, బంగ్లాదేశ్
(సి) ఆఫ్ఘనిస్తాన్ (డి) ఇరాన్
19. కొత్త చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఎవరు?
(ఏ) ఎం. శ్రీధర్ (బి) విజయ్‌శర్మ
(సి) హెచ్‌ఎస్ ఆహ్లూవాలియా(డి) ఎంఎంజోషి
20. నార్డిక్ దేశం అని దేనిని అంటారు?
(ఏ) స్వీడన్ (బి) బ్రిటన్
(సి) రష్యా (డి) టర్కీ
21. కోల్‌కతా – ఢాకా – అగర్తలా బస్ సర్వీస్ వివరాలేమిటి?
(ఏ) ప్రయాణ దూరం 560 నుండి 570 కిమీ తగ్గుతుంది (బి) 17 గంటలలో గమ్యస్థానం చేరుకోవచ్చును (సి) బంగ్లాదేశ్ & పశ్చిమ బెంగాల్ మధ్యగల పెట్రాపోల్, బంగ్లాదేశ్ & త్రిపుర మధ్యగల అఖౌరా అంతర్జాతీయ చెక్‌పోస్టులుంటాయి (డి) పైవన్నీ
22. అమీనా గురిబ్ –ఫాకిం ఏ దేశ అధ్యక్షురాలిగా పదవి చేపట్టారు?
(ఏ) సీషెల్స్ (బి) మారిషస్
(సి) శ్రీలంక (డి) మాల్దీవులు
23. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఆయుష్ మంత్రిత్వ శాఖకు రెండు గిన్నీస్ ప్రపంచ రికార్డులు లభించాయి? ఒకటి ఒకే చోట 35,985 మందికి యోగా శిక్షణ ఇవ్వడానికి, మరొకటి దేనికి?
(ఏ) ఇందులో 84 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు (బి) ప్రపంచ వ్యాప్తంగా 177 దేశాల్లో యోగా దినోత్సవం నిర్వహించినందుకు (సి) ఒక కార్యక్రమాన్ని భారీ ఎత్తున ప్రసారం చేసినందుకు (డి) ప్రధానమంత్రి నేతృత్వం వహించినందుకు
24. కాటన్ టెక్స్‌టైల్స్ ఎక్స్‌పోర్టు ప్రామోషన్ కౌన్సిల్ (టెక్స్‌ప్రోసిల్) ప్రకారం 2014–15లో భారతదేశం ఎంత విలువగల వస్త్రాలు ఎగుమతి చేసింది?(బిలియన్ కోట్ల రూపాయలలో)
(ఏ) 41.4 (బి) 45
(సి) 30 (డి) 25
25. బిసిసిఐ ఎడ్వైజరీ పానెల్‌లో ఎవర్ని తీసుకున్నారు?
(ఏ) సచిన్ టెండూల్కర్ (బి) సౌరవ్‌గంగూలి
(సి) వివిఎస్ లక్ష్మణ్ (డి) పైవన్నీ
26. సార్క్ దేశాలు ఏర్పాటు చేస్తున్న సౌత్ ఏషియన్ యూనివర్సిటీ (ఎస్‌ఏయు)కి ఎక్కడ భూమిపూజ చేశారు?
(ఏ) ఖాట్మాండ్ (బి) న్యూఢిల్లీ
(సి) ఢాకా (డి) థింపూ
27. బెలారస్ దేశ రాజధాని ఏది?
(ఏ) మిన్స్క్ (బి) టెహ్రాన్
(సి) బాగ్దాగ్ (డి) డెమాస్కస్
28. తూర్పు యూరప్‌లో "లాండ్‌లాక్‌డ్" దేశంగా ఉన్న బెలారస్ దేశ అధ్యక్షుడు ఎవరు?
(ఏ) క్రిస్టోఫర్ బేలీ (బి) ఎజి లుకషెంకో
(సి) రిఛీబెనాడ్ (డి) కరీం అగాఖాన్

29. మల్టిలేటరల్ కాంపిటెంట్ అథారిటి ఎగ్రిమెంట్ ఆన్ ఆటో మేటిక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎకౌంట్ ఇన్ఫర్మేషన్ మీద భారతదేశం సంతకం చేసింది. ఇంతవరకు ఎన్ని దేశాలు సంతకాలు చేశాయి?
(ఎ) 60 (బి) 94
(సి) 54 (డి) 20

30. ఇచ్చమతినది & సోనాయ్ నదులు, భారత దేశానికి ఏదేశానికి సరిహద్దులో ఉన్నాయి?
(ఎ) పాకిస్తాన్ (బి) చైనా
(సి) బంగ్లాదేశ్ (డి) నేపాల్

31. ఈ కిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) CERN : యూరోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్ రిసెర్చ్ (ఇంగ్లీష్‌లో) (బి) CMS : కాంపాక్ట్ మ్యుయాన్‌సోలినాయిడ్ (సి) LHC : లార్& హేడ్రాన్ కొల్లైడర్ (డి) పైవన్నీ

32. 2010-11, 2013-14లలో ఏ దేశం నుండి అత్యధికంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) భారత్‌కి వచ్చాయి?
(ఎ) మారిషస్ (బి) సింగపూర్
(సి) USA (డి) నెదర్లాండ్స్

33. బంగాళాఖాతంలో కలిసే నదులు ఏవి?
(ఎ) గంగ, బ్రహ్మపుత్ర, ఇర్రవాడి
(బి) మహానది, గోదావరి, కృష్ణ
(సి) పెన్నా, కావేరి (డి) పైవన్నీ

34. అమితావ్‌ఘోష్ రాసిన పుస్తకాలు ఏవి?
(ఎ) ఫ్లడ్ ఆఫ్ ఫైర్ (బి) సీ ఆఫ్ పాపీస్
(సి) రివర్ ఆఫ్ స్మోక్ (డి) పైవన్నీ ( ఇబిస్ ట్రియాలజీ (3 పుస్తకాలు)

35. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఎం.కె. గాంధీ : జాతిపిత (బి) మొహమ్మద్ ఆలి జిన్నా : పాకిస్తాన్ జాతిపిత (సి) షేక్ ముజిబూర్ రెహమాన్ : బంగ్లాదేశ్ జాతిపిత (డి) పైవన్నీ

36. బంగ్లాదేశ్ అధ్యక్షుడు ఎవరు?
(ఎ) అబ్దుల్ హమీద్ (బి) షేక్ హసీనా
(సి) ఎ.కె. మహమూద్ చౌధరి (డి) హానత్‌సింగ్

37. తిపాయ్ ముఖ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుని ఏ నది మీద నిర్మించదలిచారు?
(ఎ) పద్మానది
(బి) బారాక్‌నది (బంగ్లాదేశ్ తూర్పుసరిహద్దులో భారత భూభాగంలో నిర్మించాలి)
(సి) గంగానది (డి) నర్మదానది

38. జాన్ నాష్ తయారు చేసిన గేమ్‌థియరీలో ప్రధాన భాగం అయిన నాష్ ఈక్విలిబ్రియం వల్ల ఎవరికి 2007లో ఎకనామిక్స్‌లో నోబుల్ బహుమతి దక్కింది?
(ఎ) రోజర్ మేయర్ సన్ (బి) విలియంవిక్రీ
(సి) లియోనిడ్ హుర్‌విక్జ్ (డి) ఎరిక్‌మాక్సిన్

39. రుపేకార్డ్ ని ఎవరు ఇస్తారు?
(ఎ) నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) (బి) SEBI
(సి) CCI (డి) IRDAI

40. ఫ్రెంచ్ ఓపెన్ 2015 పురుషుల సింగిల్స్ విజేత ఎవరు?
(ఎ) నోవాక్ డిజెకోవిచ్ (బి) స్టాన్ వావ్‌రింకా
(సి) మాగ్నస్ నార్మన్ (డి) ఆండీముర్రే

41. లాలిగాట్రోఫీ ఏ క్రీడలో ఇస్తారు?
(ఎ) ఫుట్‌బాల్ (బి) బ్యాట్‌మింటన్
(సి) క్రికెట్ (డి) వాలీబాల్

42. హోగెనక్కల్ జలపాతం, ధర్మపురి, తమిళనాడు, ఏ నదిమీద ఉంది?
(ఎ) కావేరి నది (బి) నర్మదానది
(సి) పెన్నానది (డి) ముళ్ళపెరియార్

43. నూతన సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ఎవరు?
(ఎ) రంజిత్‌కుమార్ (బి) కె.వి. చౌదరి
(సి) రాజీవ్ టోప్‌నో (డి) శేఖర్ దత్

44. ప్రసార భారతి ఛైర్మన్ ఎవరు?
(ఎ) డా. సూర్యప్రకాష్ (బి) జవహర్ సర్కార్
(సి) వీణాజైన్ (డి) ఎ.ఎస్ కిరణ్ కుమార్

45. నలంద యూనివర్సిటీ నూతనఛాన్సలర్ ఎవరు?
(ఎ) అమర్త్యసేన్ (బి) జార్జ్ యో
(సి) శక్తికాంతదాస్ (డి) వి.కె. రాజా

46. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) LAC : లైన్ ఆఫ్ యాక్చ్యువల్ కంట్రోల్
(బి) CBM : కాన్ఫిడెన్స్ బిల్డింగ్ మెజర్స్
(సి) SALT : స్ట్రాటజిక్ ఆర్మ్స్ లిమిటేషన్ టాక్స్
(డి) పైవన్నీ

47. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.6.2015 నాడు వేటిని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది?
(ఎ) రెపో రేట్ : 7.25% & రివర్స్ రెపో రేట్ 6.25% (బి) కాష్ రిజర్వ్ రేషియో (సిఆర్ఆర్) (సి) స్టాట్యుటరీలిక్విడిటి రేషియో (ఎస్‌సిఆర్) (డి) ఇవేవికావు

48. సెప్ బ్లాటర్ ఏ సంస్థ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేశారు?
(ఎ) FIFA (బి) IOC
(సి) IOA (డి) CCI

49. 1991 - 2013 మధ్యకాలంలో భారతదేశానికి పర్యాటకం వల్ల విదేశీ మారకం ఎంత పెరిగింది?
(ఎ) 18,445 (బి) 1861
(సి) 48,000 (డి) ఇవేవికావు

50. ఇటీవల జి-7 దేశాల సమావేశం ఎక్కడ నిర్వహించారు?
(ఎ) మాస్కో (బి) బవేరియా క్రూయెన్, జర్మనీ
(సి) సెయింట్‌పీటర్స్ బర్గ్ (డి) కాన్ బెర్రా

51. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) SDR : స్ట్రాటజిక్ డెట్ రిస్ట్రక్చరింగ్
(బి) JLF : జాయింట్ లెండర్స్ ఫోరం
(సి) NCDRC : నేషనల్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రెసల్ కమిషన్ (డి) పైవన్నీ

52. దాశరథి రంగాచార్య రాసిన పుస్తకాలేవి?
(ఎ) మోదుగపూలు (1971)
(బి) చిల్లర దేవుళ్ళు
(సి) జానపదం (డి) పైవన్నీ

53. పర్మినెంట్ జుడీషియల్ మ్యూజియం ఎక్కడుంది?
(ఎ) ముంబయ్ (బి) కోల్‌కత
(సి) చెన్నయ్ (డి) న్యూఢిల్లీ

54. బాంబే హైకోర్టుని దేని ప్రకారం 1862లో ఏర్పాటు చేశారు?
(ఎ) రెగ్యులేటింగ్ యాక్ట్ (బి) ఛార్టర్ ఆఫ్ క్వీన్ విక్టోరియా, (జారీ చేసిన తేదీ జూన్ 26, 1862) (సి) మింటోమార్లే సంస్కరణలు
(డి) మాంటేగ్ ఛెమ్స్‌ఫోర్డ్ సంస్కరణలు

55. నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ పేరుని దేనిగా మార్చబోతున్నారు?
(ఎ) భారత్ నైట్ (బి) ఇంటర్నెట్
(సి) డబ్లుడబ్ల్యుడబ్లు (డి) ఫేస్‌బుక్

56. NOFN వివరాలేమిటి?
(ఎ) 2011లో ఆమోదించారు (బి) 2013 చివరికి అన్ని గ్రామ పంచాయితీలకు నెట్‌వర్క్ కనెక్షన్ ఇవ్వాలనుకున్నారు (సి) కాని మార్చి 31, 2015 నాటికి 50,000 గ్రామాలు నెట్‌కనెక్షన్ అందుకున్నాయి. మరో లక్ష గ్రామలను మార్చి 31 2016నాటికి నెట్ వర్క్‌తో కలుపుతారు (డి) పైవన్నీ

57. ఇటీవల జి-7 ఫైనాన్స్ మినిస్టర్స్ మీటింగ్ ఎక్కడ నిర్వహించారు?
(ఎ) డ్రెస్‌డెన్, జర్మనీ (బి) సీటెల్
(సి) టోక్యో (డి) పారిస్

58. ఒత్తైకల్‌మందు, ఊతకమందుగా తర్వాత "ఉదగమండలం", తర్వాత ఊటీగా మారింది. నీలగిరి మౌంటైన్ రైల్వేస్ ని రిగ్గెన్ చాఫ్ ప్రతిపాదించారు. దీన్ని పూర్తిస్థాయిలో ఎప్పుడు ప్రారంభించారు?
(ఎ) 1873 (బి) 1854
(సి) 1899 (డి) 2005

59. క్రొత్త ఇన్‌కంటాక్స్ ఫారం నెంబర్ ఏది?
(ఎ) ఐటిఆర్-2 & ఐటిఆర్ -2ఎ (బి) సరళ్
(సి) సహజ్ (డి) పహల్

60. భారత్ బంగ్లాదేశ్ ఎన్‌క్లేవ్ ఎక్ఛేంజ్ కోఆర్డినేషన్ కమిటి (BBEECC) చీఫ్ కోఆర్డినేటర్ ఎవరు?
(ఎ) దీప్తిమాన్‌సేన్ గుప్తా (బి) దినేష్‌గుప్తా
(సి) అబుల్‌హొసైన్ (డి) భారతిదాస్

61. వరల్డ్ నో టొబాకో డే ఎప్పుడు?
(ఎ) జనవరి 30 (బి) మే 31
(సి) అక్టోబర్ 31 (డి) మార్చి 15

62. జూన్ 23న మరణించిన సిస్టర్ నిర్మలాజోషికి భారత ప్రభుత్వం ఏ సంవత్సరంలో పద్మవిభూషణ్‌తో సత్కరించింది?
(ఎ) 2006 (బి) 2014
(సి) 1997 (డి) 2009

63. ఎప్పుడూ మండుతూ ఉండే బొగ్గు గనులున్న ఝరియా గనులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
(ఎ) ఛత్తీస్‌గర్ (బి) జార్ఖండ్
(సి) ఒడిషా (డి) తమిళనాడు

64. కింగ్‌కార్ల్ 16 గుస్తాఫ్ క్వీన్ సిల్వియా ఏ దేశ రాజు మరియు రాణి?
(ఎ) బెలారస్ (బి) స్వీడన్
(సి) సౌదీ అరేబియా (డి) కువైట్

65. కేంద్రప్రభుత్వం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కి ఏ అంశాలపై అధికారాలు ఉన్నాయని ప్రకటించింది?
(ఎ) సర్వీసెస్ (బి) పబ్లిక్ ఆర్డర్
(సి) పోలీస్ & లాండ్ (డి) పైవన్నీ

66. అక్కమహాదేవి గుహలు, శ్రీశైలం నుండి ఎంత దూరంలో ఉన్నాయి?
(ఏ) 18 కిమీ (కృష్ణానది జలమార్గంలో)
(బి) 50 కిమీ (సి) 60 కిమీ (డి) 70 కిమీ
67. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఎక్కడ ప్రయాణించే డీజిల్ & పెట్రోల్ కార్లపై రూ. 2500 & రూ. 1000 ఎన్విరాన్‌మెంట్ సెస్ విధించింది?
(ఏ) మనాలి నుండి రోహతాంగ్ పాస్ వరకు
(బి) జమ్ము నుండి శ్రీనగర్ వరకు (సి) డార్జిలింగ్
(డి) డెహ్రాడూన్
68. భారత రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ ప్రకారం ఢిల్లీ మీద ఎక్కువ పరిపాలనా అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఉన్నాయి?
(ఏ) 239 (ఏఏ & బిబి)
(బి) 356 (సి) 357 (డి) 369
69. మాండోవి నది ఏ రాష్ట్రంలో ప్రవహిస్తోంది?
(ఏ) గోవా (బి) గుజరాత్
(సి) కేరళ (డి) తమిళనాడు
70. యాంఫిబియన్ సీప్లేన్స్ (సముద్ర విమానాలు) సేవలు ఏ రాష్ట్రాలలో ప్రారంభించారు?
(ఏ) గోవా & మహారాష్ట్ర (బి) ఆంధ్రప్రదేశ్
(సి) ఒడిషా (డి) పశ్చిమబెంగాల్
71. రక్షణమంత్రిత్వశాఖ సాంకేతిక సలహాదారుడిగా ఇటీవల ఎవర్ని నియమించారు?
(ఏ) డా. జి. సతీష్ రెడ్డి (బి) నచికేత్ మోర్
(సి) పార్థసారథి షోం(డి) అరవింద్ మాయారాం
72. ప్లాన్డ్ ఎకనామి ఫర్ ఇండియా పుస్తకాన్ని రచించింది ఎవరు?
(ఏ) అమర్త్యసేన్ (బి) ఎం. విశ్వేశ్వరయ్య
(సి) జవహర్‌లాల్‌నెహ్రూ(డి) సి. చిదంబరం
73. హాత్ (మార్కెట్)ను త్రిపురలో (సరిహద్దు ప్రాంతంలో) ఎక్కడ ఏర్పాటు చేశారు?
(ఏ) సెపాహిజలాలా & బ్రహ్మణ్ బారియా
(బి) గౌహతి (సి) కొహిమా (డి) ఈటానగర్
74. డిఆర్‌డిఓ నూతన డైరెక్టర్ జనరల్ ఎవరు?
(ఏ) డా. ఎస్. క్రిస్టోఫర్
(బి) డా. అవినాష్ చందర్
(సి) వికె సారస్వత్
(డి) డా. ఎపిజె అబ్దుల్ కలాం
75. మోరాన్, తాయ్ అహోం, సూటియా, కోచ్, రాజ్‌బోంగ్షిస్, 36టీ తెగలవారు ఏ రాష్ట్రంలో ఉన్నారు?
(ఏ) అస్సోం (బి) పశ్చిమబెంగాల్
(సి) బీహార్ (డి) యుపి
76. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఏ) OTT : ఓవర్ ది టాప్ ప్లేయర్స్
(బి) PPI-MTS : ప్రిపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్స్ – ఫర్ మాస్ ట్రాన్సిట్ సిస్టం(సి) NSFR : నెట్ స్టేబుల్ ఫండింగ్ రేషియో (డి) పైవన్నీ
77. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్? (క్రేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో బహుమతులు)
(ఏ) బెస్ట్ యాక్టర్ : విన్ సెంట్ లిండాన్
(బి) పామేడిఓర్ అవార్డ్ : ధీపన్ (జాక్వెస్ ఆడియార్డ్ : డైరెక్టర్) (సి) ఉత్తమ నటి : ఎమ్మాన్యుయేల్ బెర్కాట్ (సినిమా : మనోరాయ్) (డి) పైవన్నీ
78. ఐపిఎల్ –8 (2015) ఫైనల్స్ గెలిచింది ఎవరు?
(ఏ) ముంబయ్ ఇండియన్స్
(బి) చెన్నయ్ సూపర్ కింగ్స్
(సి) దక్కన్ సన్ రైజర్స్
(డి) కోల్‌కతా నైట్ రైడర్స్
79. తమిళనాడు ముఖ్యమంత్రిగా జయలలిత ఇప్పటికి ఎన్నిసార్లు ప్రమాణ స్వీకారం చేశారు?
(ఏ) 2 (బి) 5 సార్లు (3 సార్లు ఎన్నికలలో గెలుపొందిన తర్వాత 2 సార్లు కోర్టు కేసుల నుండి విముక్తి పొందిన తర్వాత)
(సి) 3 (డి) 4
80. గంగ–బ్రహ్మపుత్ర నదుల బేసిన్‌లో ఎంత నీరు ఉంటుంది (క్యూబిక్ కిలోమీటర్లలో) సుమారు?
(ఏ) 960 (బి) 410 (సి) 550 (డి) 200
81. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఏ) SMS : షార్ట్ మెసేజింగ్ సర్వీస్
(బి) DM : డైరెక్ట్ మెసేజ్
(సి) ఇ–మెయిల్ : ఎలక్ట్రానిక్ మెయిల్
(డి) పైవన్నీ
82. కొండవీటి వాగు వివరాలేమిటి?
(ఏ) లాం గ్రామంలో ప్రారంభమైన కొండవీటి వాగు 30 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది (బి) కో టెలవాగు, పాలవాగు, ఎర్రవాగు, అయన్నవాగు ఇందులో కలుస్తాయి
(సి) ప్రతి ఏటా సుమారు 5వేల క్యూసెక్కుల నీరు, 12,500 ఎకరాలలోని పంటను ముంపుకి గురి చేస్తుంది (డి) పైవన్నీ (ఏపి నూతన రాజధానికి దీని ముంపు లేకుండా పెద్దరిజర్వాయర్ నిర్మించబోతున్నారు)
83. నెలాంగ్‌వాలీ (లోయ) వివరాలేమిటి?
(ఏ) 1962 యుద్ధం తర్వాత ఎవర్ని ఇక్కడకి అనుమతించలేదు (బి) ఉత్తరాఖండ్‌లో ఉత్తరకాశీ జిల్లాలో గంగోత్రి నేషనల్ పార్క్ ఏరియాలో ఉంది (సి) 11,600 అడుగుల ఎత్తులో ఉన్న నెలాంగ్ లోయ కోల్డ్ డిజర్ట్ (శీతల ఎడారి) (డి) పైవన్నీ (ఇటీవలే ప్రభుత్వం, యాత్రికులను అనుమతించింది, ఇది ఇండియా – చైనా సరిహద్దుకి దగ్గర్లో ఉంది)
84. ప్రాచీన పాల్మీరా సిటి ఎక్కడుంది?
(ఏ) సిరియా రాజధాని డెమాస్కస్ కి 215 కిమీ దూరంలో ఉంది (బి) ఇరాక్
(సి) ఇరాన్ (డి) ఈజిప్ట్
85. ఎక్కడి యూరియా కర్మాగారం ఇటీవల పునరుద్ధరించారు?
(ఏ) సింద్రి (జార్ఖండ్) (బి) రామగుండం
(సి) తాల్చేర్ (డి) నెల్లూరు
86. భారతదేశంలో 2014 ఏప్రిల్ నుండి ఫిబ్రవరి, 2015 మధ్య కాలంలో ఎఫ్‌డిఐ లు ఎంత శాతం పెరిగాయి?
(ఏ) 39% (లేక) 2.8.81 బిలియన్ డాలర్లు
(బి) 20శాతం (సి) 30శాతం (డి) 15శాతం
87. టాలెంట్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ వింగ్ (క్రికెట్ కోసం) ఎపుడు అమలులో ఉండేది?
(ఏ) 2002 – 2006 మధ్య కాలంలో
(బి) 2010 (సి) 2012 (డి) 2014
88. ఉఖ్రల్ & ఛందేల్ జిల్లాలు, మయన్మార్‌కి సరిహద్దుగా ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
(ఏ) మణిపూర్ (బి) అస్సోం
(సి) అరుణాచల్ ప్రదేశ్ (డి) నాగాలాండ్
89. ఐసిఐసిఐ బ్యాంక్ కొత్త చైర్మన్ ఎవరు?
(ఏ) కెవి కామత్ (బి) ఎం.కె. శర్మ
(సి) ఆనంద్ మహీంద్ర (డి) సి రాధాక్రిష్ణన్
90. ఛింగీస్‌ఖాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఎక్కడుంది?
(ఏ) ఉలాన్ బతార్, మంగోలియా
(బి) బీజింగ్ చైనా (సి) కజికిస్తాన్
(డి) ఉజ్‌బెకిస్తాన్
91. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఏ) ఇండియా – సెంట్రల్ ఏషియా రిలేషన్స్ : అమియాచంద్ర (బి) గాంధి ఎట్ ఇన్‌స్ట్ సైట్ : థామస్ వెబర్ (సి) 'దివాల్యా ఎలిఫెంట్' : సంజయ్ కులకర్ణి (డి) పైవన్నీ
92. ఏ సంవత్సరం జయలలిత మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు?
(ఏ) 1991 (బి) 2001 (సి)2011(డి) 1988

**జవాబులు (జూలై 2015)**

| | | | |
|---|---|---|---|
| 1 – డి | 24 – ఏ | 47 – ఏ | 70 – ఏ |
| 2 – డి | 25 – డి | 48 – ఏ | 71 – ఏ |
| 3 – డి | 26 – బి | 49 – ఏ | 72 – బి |
| 4 – డి | 27 – ఏ | 50 – బి | 73 – ఏ |
| 5 – ఏ | 28 – బి | 51 – డి | 74 – ఏ |
| 6 – బి | 29 – ఏ | 52 – డి | 75 – ఏ |
| 7 – ఏ | 30 – సి | 53 – ఏ | 76 – డి |
| 8 – బి | 31 – డి | 54 – బి | 77 – డి |
| 9 – ఏ | 32 – ఏ | 55 – ఏ | 78 – ఏ |
| 10 – ఏ | 33 – డి | 56 – డి | 79 – బి |
| 11 – బి | 34 – డి | 57 – ఏ | 80 – ఏ |
| 12 – డి | 35 – డి | 58 – సి | 81 – డి |
| 13 – బి | 36 – ఏ | 59 – ఏ | 82 – డి |
| 14 – డి | 37 – బి | 60 – ఏ | 83 – డి |
| 15 – ఏ | 38 – ఏ | 61 – బి | 84 – ఏ |
| 16 – ఏ | 39 – ఏ | 62 – డి | 85 – ఏ |
| 17 – బి | 40 – బి | 63 – బి | 86 – ఏ |
| 18 – బి | 41 – ఏ | 64 – బి | 87 – ఏ |
| 19 – బి | 42 – ఏ | 65 – డి | 88 – ఏ |
| 20 – ఏ | 43 – బి | 66 – ఏ | 89 – బి |
| 21 – డి | 44 – ఏ | 67 – ఏ | 90 – ఏ |
| 22 – బి | 45 – బి | 68 – ఏ | 91 – డి |
| 23 – ఏ | 46 – డి | 69 – ఏ | 92 – ఏ |

# దర్పణం

### ఆదర్శానికి ప్రతిఫలం



మహారాష్ట్రలోని అకోలా జిల్లా, బాలాపూర్ తెహసిల్ అందుర గ్రామానికి చెందిన చైతాలిగలఖే అనే ఒక నూతన వధువు, అత్తవారు తనకు ఇవ్వవలసిన ఆభరణాలకు బదులుగా ఇంటిలో ఒక మరుగు దొడ్డిని కట్టించమని కోరింది. ఇంతవరకూ వారి ఇంటిలో ఈ సౌకర్యం లేదు. బహిరంగ మాలవిసర్జనను ఒక దురలవాటుగా గుర్తించిన ఆ వధువు యొక్క సామాజిక చైతన్యానికి ముగ్ధుడై, సులభ్ ఇంటర్నేషనల్ సంస్థ అధినేత బిందేశ్వరిదుబే పది లక్షల రూపాయల నగదు పురస్కారంతో పాటుగా ఒక రెడీమేడ్ మరుగుదొడ్డిని కూడా ఆమెకు అందచేశారు. మరో సంఘటనలో ఇదే రాష్ట్రానికి చెందిన సంగీత ఆహ్వాలే తన మంగళ సూత్రాన్ని తాకట్టు పెట్టి ఇంట్లో మరుగుదొడ్డి కట్టించింది. కుటుంబ సభ్యులెవరూ దీనికి ప్రోత్సాహం ఇవ్వకపోయినా ఆమె దృఢ దీక్షతో ఈ లక్ష్యాన్ని పూర్తి చేసింది. మన హిందూ సమాజంలో మంగళసూత్రానికి ఉన్న ప్రాధాన్యమేమిటో మనకందరకూ తెలుసు, ఇలా భర్త బతికి ఉన్నపుడే మంగళ సూత్రాన్ని తీసినందుకు మరో సందర్భంలో ఆమె ఒక పెద్ద తుఫానునే ఎదుర్కోవలసి వచ్చేది. కానీ, ఇక్కడ ఆమె చేసిన పనికి సంతోషించి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పంకజ్ ముండే మరొక బంగారు తాళిబొట్టును బహూకరించి ఆహ్వాలేని సత్కరించారు. ప్రధాని నరేంద్ర మోడి స్వచ్ఛ భారత్ ఉద్యమానికి సామాన్యుల స్పందన ఈ స్థాయిలో ఉన్నది.

### ఉరకలెత్తుతున్న ఆర్థికాభివృద్ధి

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మన దేశ ఆర్థికాభివృద్ధి రేటు ఉరకలెత్తుతున్నది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న చైనా వారి వృద్ధి రేటు (7శాతం) కన్నా, అధికంగా 7.7శాతానికి పైగా మన వృద్ధి రికార్డు కాగలదని ఐక్యరాజ్యసమితి వారి ప్రపంచ ఆర్థిక నివేదిక అంచనా వేస్తున్నది. ఇటీవలి కాలంలో చమురు, ఆహార ధాన్యాల ధరలలో తగ్గుదల, దక్షిణ ఆసియా ప్రాంతంలో మొత్తం మీద తగ్గిన ద్రవ్యోల్బణ రేటు దీనికి కారణమని అంచనా! ప్రపంచ ప్రఖ్యాతి చెందిన హార్వర్డ్ విశ్వ విద్యాలయం వారి అంచనాల ప్రకారం కూడా మన దేశ ఆర్థికాభివృద్ధి రేటు వేగంగా పెరుగుతూ, చైనా వృద్ధి రేటును మించి దాదాపు రెట్టింపు




స్థాయిలో వుండవచ్చుని తెలుస్తున్నది. అంత వరకూ భారీ స్థాయిలో వృద్ధి రేటును నమోదు చేసినప్పటికీ, చైనా వృద్ధి రేటు గత రెండు దశాబ్దాలుగా స్థబ్దుగా ఉన్నది. ఈ విశ్వ విద్యాలయం ప్రతి సంవత్సరమూ 128 దేశాల వృద్ధి రేటును అన్నీ రంగాలనూ సమగ్రంగా విశ్లేషించి రికార్డు చేస్తుంది. వీరి అంచనాలు ఎప్పుడూ యదార్థానికి చాలా దగ్గరగా ఉంటాయని ప్రసిద్ధి. ఇక మన దేశానికి చెందిన కేంద్ర గణాంక శాఖ వారి అంచనాల ప్రకారం, 2013-14 సంవత్సరంలో 6.9 శాతంగా నున్న ఈ వృద్ధి రేటు, 2014-15 నాటికి 7.3 శాతానికి చేరింది. వర్తమాన ఆర్థిక సంవత్సరానికి 7.5 శాతానికి పైగా వృద్ధిని రికార్డు చేస్తూ, చైనా ఆర్థిక వృద్ధి రేటును అధిగమిస్తుందని అంచనా!

### వృద్ధులకు ఆరోగ్య బీమా పథకం

కేంద్ర ప్రభుత్వం తన సామాజిక భద్రతా ప్రణాళికలో భాగంగా వృద్ధులకు ఒక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రారంభించనున్నది. దేశంలో ఎవరూ క్లెయిమ్ చేయని పొదుపు మొత్తాలు దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు ఉన్నాయనీ, ఈ మొత్తాలను వృద్ధుల బీమా




కు ఉపయోగించడానికి తగిన చట్టపరమైన సవరణలను ప్రతిపాదిస్తున్నారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ఒక ప్రస్తావన కూడా చేశారు. పథకం విధి విధానాలను ఇంకా రూపొందించవలసి ఉన్నది.

### తారక మంత్రం



ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా అకాల వర్షాల వల్ల పంటలు నాశనం కావడం మనందరికీ బాధ కలిగించింది. అయితే, ఉత్తరాఖండ్ రైతులు మాత్రం బారానాజ విధానంతో ఈ సమస్యను అధిగమించి మంచి దిగుబడులను సాధించారు. అతి పురాతనమైన ఈ విధానంలో సాగుబడి ప్రకృతి ప్రతికూలంగా ఉన్నా కూడా, రైతు ముఖాన చిరునవ్వును చెరగనీయదు. ముందుగా అసలు ఈ పేరుకు అర్థం తెలుసుకుందాం. హిందీ లో బారహ్ అంటే పన్నెండు. అనాజ్ అంటే గింజలు. బారానాజ్ అంటే పెన్నెండు రకాల గింజలు అంతే, 12 రకాల స్థానిక పంటలకు ఇది అనుకూలము అని అర్థం. పైగా ఈ అన్నిరకాల పంటలనూ ఒకే సారి పండించవచ్చు. చాలా మంది రైతులు అధిక దిగుబడి కోసం రసాయన ఎరువులను వాడటానికి తొందర పడతారు. అయితే

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని తెహ్రీ గఢ్వాల్ ప్రాంత రైతులు మాత్రం పూర్తిగా వర్షాధారం పైననే ఆధారపడి, ఈ విధానంలో సాగుచేసి అద్భుత ఫలితాలను సాధిస్తున్నారు. ఈ విధానంలో రైతులు ఒకే సారి 12 రకాల పంటలను సాగు చేస్తారని ముందే చెప్పుకున్నాం కదా! అయితే ఈ పంటలు విభిన్న రకాలకి చెందినవి అయివుండాలి ఎలాగంటే, ఒక ధాన్యం, ఒక సుగంధ ద్రవ్యం, ఒక కూరగాయ రకం, ఇలాగన్న మాట! కేవలం రెండు ఎకరాల విస్తీర్ణంలో ఇలాంటి సాగుబడి చేస్తే కనీసం ఐదుమంది గల కుటుంబం సులభంగా జీవనం సాగించవచ్చు. ఈ విధానానికి మూల పురుషుడు విజయ్ జధారి అనే "సేవ్ ద సీడ్" ఉద్యమ కర్త. ఈ విధానం వల్ల ఏదో ఒక పంట దిగుబడి బాగా వచ్చి, పంటలోని పౌష్టికాహార విలువలు కూడా నశించకుండా ఉంటాయి. ఈ విధానాన్ని ఒక్క సారి ప్రయత్నించి చూడమని మొత్తం దేశ రైతు లోకాన్నంతటినీ ప్రార్థిస్తున్నాను అంటున్నాడు అతను. ఆ రాష్ట్రంలో 3.5 మిలియన్ల రైతులకు ఇది గిట్టుబాటుగా రుజువు అయింది. రైతులకు ఖచ్చితంగా గిట్టుబాటు అవుతున్దని అతని విశ్వాసం. మనమూ ప్రయత్నించి చూస్తే పోలా?

### కిసాన్ చానల్

ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఇటీవల వ్యవసాయ దారుల కోసం ప్రత్యేక కిసాన్ చానల్ ను ప్రారంభించారు. దేశంలోని అన్నీ దూరదర్శన్ కేంద్రాలూ తప్పనిసరిగా రిలే చేసే ఈ చానల్ లో రైతులకు సంబంధించిన అన్నీ సంక్షేమ పథకాలూ, కార్యక్రమాలూ, పంటలపై నిపుణులతో సలహాలూ, సూచనలు, ప్రాంతీయ భాషలో లభ్యమవుతాయి. 24×7 విధానంలో ప్రసారమయ్యే ఈ చానల్ లో రైతుల సందేహాలను తీర్చే సౌలభ్యం కూడా ఉంటుంది.

### దేశ ఆహార కొరత నివేదిక



ఈ సంవత్సరపు ఐక్యరాజ్య సమితి వారి, ఎఫ్ ఏ ఓ "ప్రపంచ ఆహార కొరత నివేదిక-2015" మే 27 వ తేదీన విడుదలయ్యింది. దీని ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ఆహార ధరలు మనదేశం లో మాత్రం అదే స్థాయిలో ప్రతిఫలించలేదు. మనదేశం 1984-2013 సంవత్సరాల మధ్య కాలంలో అధిక ఆహార దిగుమతులను చేసుకుంది. ఈ నివేదిక ప్రకారం, మనదేశంలో దాదాపు 194.6 మిలియన్ల మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారు. ఇది ఇప్పటికీ ప్రపంచంలో అతి పెద్ద క్షుదార్తుల సంఖ్యలో రెండవ స్థానంలో ఉన్నది.

### ఇక ఆధార్-పాన్ కార్డుల అనుసంధానం




దేశంలో ఆదాయపు పన్ను వారి పాన్ (పర్మినెంట్ అక్కౌంట్ నెంబర్) కార్డుతో ఆధార్ కార్డును అను సంధానం చేసే ప్రక్రియ ప్రారంభమయ్యింది. దీనివల్ల చట్టవిరుద్ధమైన ఆర్థిక లావాదేవీలను అరికట్టడంతో పాటు, దొంగ పాన్ కార్డులను, పన్ను ఎగవేత దారులను గుర్తించడానికి కూడా ఉపయోగ పడుతుంది. ఇకపై కొత్తగా పాన్ కార్డుకోసం దరఖాస్తు చేసుకునే వారు ధరఖాస్తు ఫారం లో ఆధార్ నెంబర్ ను కూడా పూరించవలసి వస్తుంది. ఇప్పటికే పన్ను చెల్లిస్తున్న వారు తమ పన్ను చెల్లింపు చలాన్లలో ఇకపై ఆధార్ నెంబర్ కూడా ఇవ్వవలిసి ఉంటుంది. తమ వివరాలలో కొద్దిపాటి మార్పులతో రెండు, అంతకన్నా ఎక్కువ పాన్ కార్డులను పొందిన వారి ఆట కట్టించడానికి ఇకపై బయో మెట్రిక్ కార్డులను జారీ చేస్తారు. ప్రభుత్వోద్యోగులు తమ ఆధార్ నెంబర్లను తమ సర్వీస్ రిజిస్టర్ లో నమోదు చేయించు కోకపోతే, ఇకపై, 30 శాతం పన్ను విధింపునకు గురవుతారు.

### ఇంటి నుంచే పోస్టల్ ఉత్తరాలూ

ఇంతవరకూ మనం ఏదైనా ఉత్తరం పోస్ట్ చేయాలన్నా, ఒక పార్శిల్ ను వేరొక చోటికి బుక్ చెయ్యాలన్నా, పోస్ట్ ఆఫీసుకు వెళ్లవలసి వచ్చేది. ఇకపై పోస్టల్ సిబ్బంది మనఇంటికే వచ్చే వీటిని తీసుకెళతారు. అంతే కాదు, ఇండియా పోస్ట్ డిపార్ట్మెంట్ వారి వివరాలతో మన ఉత్తరాలు, పార్సిల్లు గమ్యస్థానం చేరడంలో ఏ స్థితిలో ఉన్నాయో కూడా తెలుసుకోవచ్చు. దీనికోసం టాటా కన్సల్టెన్సీ సంస్థ ఒక సాఫ్ట్ వేర్ను రూపొందిస్తున్నది. ముందుగా ఈ విధానాన్ని మహారాష్ట్ర, గోవాలలో ప్రవేశపెడు తున్నారు. పార్సిల్లకు ఆన్-లైన్ బుకింగ్ సౌకర్యం కూడా ఉంటుంది. ముందుగా పుణె లో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా వచ్చే సెప్టెంబర్లో ప్రారంభిస్తారు.

### జన ఔషధి ఉపాధి

బి. ఫార్మసీ, ఎం.ఫార్మసి చదివిన విద్యార్థులకు ఉపాధి కల్పిస్తూ ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధరల కన్నా, 60-70 శాతం తక్కువ ధరలలో ప్రాణావసర మందులను అందచేయడానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా 1000 జన ఔషధశాలలను ప్రారంభించనున్నది. కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రి హన్స్ రాజ్ అహిర్ ఈ విషయాన్ని తెలియచేస్తూ, మొత్తం వెయ్యి ఔషధశాలలనూ ఒకేరోజు ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. మొదటగా 2008 లో ప్రారంభమయిన ఈ జన ఔషధీ శాలల విధానం కాపీరైట్ కాల పరిమితి ముగిసిన ప్రముఖ కంపెనీల తయారీ మందులను అవే రసాయనాలతో చిన్న కంపెనీలచే తయారు చేయించి తక్కువ ధరకు ప్రజలకు అందుబాటు లోకి తెచ్చే విధానానికి శ్రీకారం చుట్టింది.

*యోజన సంపాదకవర్గం*

# ఆసియా తూర్పు మరియు ఆగ్నేయం

చైనాతో లానే, మనదేశం జపాన్‌తో కూడా సన్నిహిత సంబంధాలను నెరుపుతున్నది. ఇరుదేశాల మధ్య, బౌద్ధమతం ఒక బంధంగా నిలిచింది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో జపాన్ అమెరికా వారి చట్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. దీనితో అలీన ఆలోచనలున్న మనతో వారికి దూరం పెరిగింది. నెహ్రూ, సుకర్నో, నాజర్, టిటో మరియు సిహనౌక్‌లు కలిసి ప్రపంచంలో మొదటిసారిగా అగ్ర రాజ్యాలైన అమెరికా, రష్యాల ప్రాపకం నుండి విడిగా అలీన విధానాన్ని ఒక శక్తిగా రూపొందించారు.

గత కొన్ని దశాబ్దాలుగా మనదేశం తూర్పు ఆసియా ప్రాంతానికి అధిక ప్రాధాన్యమిస్తూ మాట్లాడ సాగింది. అయితే, నరేంద్ర మోడి గారు ప్రధాన మంత్రి అయినప్పడినుండీ కేవలం మాటలు కాక, చేతలలో ప్రాధాన్యం ద్యోతకమవుతున్నది. తూర్పు ఆసియా అంటే, చైనా తో పాటు, జపాన్, వుభయ కొరియాలు, మంగోలియా దేశాలు ఉంటాయి అంటే వాటి ప్రాధాన్యం ఇంకా చెప్పనే అక్కరలేదు.

చైనా ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం మాత్రమే కాదు, అత్యంత ధనవంతమైన దేశం కూడా! ఐక్యరాజ్య సమితి వారి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్నది. పైగా, మన దేశంతో వేల కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటున్నది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చైనాతో సంబంధాలలో మనం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నాము. వాళ్ళతో ఒక యుద్ధాన్ని కూడా చేశాము. అయితే, ఇవేమీ మనను చైనాతో సన్నిహిత వాణిజ్య భాగస్వామి కావడానికి ఆటంకపరచలేదు. చైనా-ఇండియా దేశాల సాంస్కృతిక భాగస్వామ్యం 15 వందల సంవత్సరాల క్రితం నాటిది. వలస పాలన దురంతాలను రెండు దేశాలూ అనుభవించాయి. శతాబ్దాల బంధం ఒక్క సారి సరిహద్దు వివాదంతో చిన్నాభిన్నమైంది. హిమాలయాలలో 1962 లో పూర్తి స్థాయి యుద్ధానికి దారి తీసింది. అప్పటినుండి పరస్పరం అపనమ్మకము పెరిగి ఇప్పటికీ ఈ సరిహద్దు వివాదం ఇరు దేశాల సంబంధాలలో పెద్ద ఆఘాతంగానే ఉన్నది. దెబ్బతిన్న ద్వైపాక్షిక దౌత్య సంబంధాలను చాలా వరకూ మెరుగు పరిచినా, చెదురుమదురుగా సరిహద్దులలో గొడవలు, ఒకరు మరో దేశ సరిహద్దులలోకి అనుమతిలేకుండా చొచ్చుకుపోవడం వంటివి జరుగుతూనే ఉన్నాయి, సరిహద్దులలో ఉద్రేకాలను పెంచుతూనే ఉన్నాయి. అరుణాచల ప్రదేశ్ తనదేనని చైనా వాదిస్తూనే ఉన్నది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని చైనాకు దత్తత చేసిన భాగంలో తన దళాలను చైనా మోహరిస్తూనే ఉన్నది. అదే విధంగా, మన జాతీయ భావాలు దెబ్బతినే విధంగా చైనీయులు వీసాల జారీలో వివక్షత, కొన్ని కొన్ని సార్లు వీసాలను నిరాకరించడం చేస్తూనే ఉన్నారు. మన దేశ సరిహద్దుల చుట్టూ మ్యాన్మార్ నుండి పాకిస్తాన్ వరకూ చుట్టుముట్టి మనను అష్ట దిగ్బంధనం చేయాలని చైనా ప్రయత్నిస్తున్నట్లు అనుమానాలున్నాయి. ఇప్పుడు, తూర్పు ఆసియా వైపు ప్రాధాన్యమిచ్చినా, అక్కడి దేశాలతో మన సంబంధాలను మరింత పటిష్ట పరుచుకున్నా, ఆ ప్రాంతంలోని అత్యంత శక్తివంతమైన దేశం

---

**పుష్పేష్ పంత్,** అతిథి ఆచార్యుడు, ఇండియన్ అకాడమి ఆఫ్ ఇంటర్నేషనల్ లా & డిప్లమసీ, న్యూఢిల్లీ
e-mail : pushpeshpant@gmail.com

మన పట్ల శతృత్వం చూపు తున్నప్పుడు ఏమి ప్రయోజనము అనేది అసలు ప్రశ్న! ఈ విషయాన్ని లోతుగా పరిశీలించే ముందు, ఒక్క సారి మన దృష్టిని మళ్ళిద్దామ్.

పశ్చిమ దేశాల విధానంలో తన ఆర్థిక, మిలటరీ సంపత్తిని ఆధునికీకరించుకుని ఆసియాలో మొదటగా జపాన్ ఒక మెగా శక్తిగా అవతరించింది. రష్యాను యుద్ధంలో ఓడించి తాను కూడా పశ్చిమార్ధంలోని బలమైన శక్తులతో సమానమని నిరూపించుకుంది. చైనాను కూడా 1919 నుండి 1939 వరకూ జరిగిన యుద్ధాలలో ఓడించి, తూర్పు ఆసియాలో ఒక బలమైన శక్తిగా అవతరించింది. ప్రపంచ యుద్ధంలో జర్మనీ తరఫున పోరాడి, నేటి వియత్నాం, ఇండోనేసియా, సింగపూర్, మ్యాన్మార్ లలో ఫ్రెంచి, డచ్చి, ఇంగ్లిష్ వారి సైన్యాలను ఓడించి తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది. అయితే రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా వారి అణు బాంబుల తాకిడికి చిన్నాభిన్నమైనా, తరువాత బూడిద నుండి తిరిగి లేచే ఫీనిక్స్ పక్షి లాగా, తిరిగి పూర్తి శక్తియుక్తులను కూడగట్టుకుని మరల 1960ల నాటికే ఒక ఆర్థిక మహాశక్తిగా అవతరించింది. ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్ మరియు, ఆప్టిక్స్ లో తిరుగులేని శక్తిగా నిలిచింది. చైనాతో లానే, మనదేశం జపాన్ తో కూడా సన్నిహిత సంబంధాలను నెరుపుతున్నది. ఇరుదేశాల మధ్య, బౌద్ధమతం ఒక బంధంగా నిలిచింది. ముఖ్యంగా బ్రిటీషువారి పాలనలో వారి దమన నీతిని ప్రతిఘటించడంలో జపాన్ వారు మనకు అందచేసిన సహాయ సహకారాలు మరువలేనివి. నేతాజీ సుభాష్ చంద్రబోసుకు, ఆయన భారత జాతీయ సైన్యాని (INA) కి వారు అందచేసిన సహాయం అనన్యము. అదేవిధంగా జపాన్ వారు కూడా తమ తరఫునుండి, టోక్యో యుద్ధనేరాల ట్రిబ్యునల్ లో ఒక భారతీయ న్యాయమూర్తి తన తీర్పులో జపాన్ వారు గుడ్డిగా నేరాలకు పాల్పడలేదని చెప్పడం మరువలేదు. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో జపాన్ అమెరికా వారి చట్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. దీనితో అలీన ఆలోచనలున్న మనతో వారికి దూరం పెరిగింది. కాలక్రమేణా, ఆర్థిక సంబంధాలు మెరుగుపడి, మరిన్ని సహకార ఒప్పందాలు రూపుదాల్చి, సుజుకి, నేషనల్ పానసోనిక్, సోని, యమాహా, హోండా, నికాన్, కానన్ వంటి భారీ పారిశ్రామిక సంస్థలతో బంధం బలపడింది. దాదాపు 1970 ల నాటికి ఈ కంపెనీలన్నీ మనదేశంలో ఇంటింటా చొచ్చుకుపోయాయి.

భౌగోళికంగా మన ప్రాంతంలో ఉన్న జపాన్, చైనా అనే ఈ రెండు భారీ ఆసియా శక్తులతో మనం సంబంధ బాంధవ్యాలను సమతౌల్యం చేసుకోగలిగాము. చరిత్ర ప్రసిద్ధి గాంచిన గెరిల్లా యుద్ధం తరువాత, చైనా ఆసియా ఖండంపై పశ్చిమ దేశాల వివక్షతతో కూడిన ఆధిపత్యాన్ని కొంతవరకూ తగ్గించగలిగింది. ముఖ్యంగా కొరియా యుద్ధం తరువాత, అమెరికా, దాని చెలికాడు జపాన్ లను పూర్తిస్థాయి శత్రువులుగా పరిగణించింది. ఈ సవాలును సమర్థంగా ఎదుర్కొడానికి సోవియెట్ రష్యాతో సన్నిహిత సంబంధ బాంధవ్యాలను నెరిపింది. అయితే మళ్ళీ 1960 ల నాటికి సైబీరియాలోని ఉస్సూరి నదికి సంబంధించిన ఘర్షణతో ఇరువురి సంబంధాలు దెబ్బతిన్నాయి. వారి ఘర్షణకు సంబంధించిన విషయాలు మనకు అనవసరం కనుక, కేవలం మావో పాలనలో ఆ దేశం తాను స్వతంత్రంగా విషయాన్ని తేల్చుకుందామనుకున్న ధోరణిని గమనిస్తే చాలు. రాజరికంలో చైనా తన అధికారాన్ని దేశ సరిహద్దులను దాటి వ్యాపింపచేసింది. ప్రస్తుతమున్న ఆగ్నేయాసియా, మధ్య ఆసియా లలో తన అధికారాన్ని విస్తరింపచేసుకుంది.

ప్రపంచములో అధిక జనాభా కలిగిన మూడో దేశం ఇండోనేషియా. ప్రపంచంలో అధిక ముస్లిం జనాభా కలిగిన దేశం కూడా అదే! మన దేశ సరిహద్దులలోని అండమాన నికోబార్ దీవుల సమీపంనుండి, పసిఫిక్ నైరృతి ప్రాంతంలోని చిన్న దీవుల వరకూ ఇది ఒక దీవుల సమూహము. ఈ దీవులలో కొన్ని ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ దేశాల సరిహద్దులను కూడా తాకుతున్నాయి. ప్రాక్పశ్చిమ సంస్కృతుల మేలుకలయికతో రూపొందిన సున్నిత నాగరికత ఇండోనేషియా సొంతం. అదే సమయంలో బౌద్ధ, హిందూ, అరబిక్, డచ్చి సంస్కృతుల మేళవింపు కూడా! వలస పాలన కాలంలో డచ్చి వారు ఆ దేశాన్ని పాలించారు. వారి స్వతంత్ర్య సంగ్రామంలో మనదేశం బలమైన మద్దతునిచ్చింది. అప్పటినుండీ ద్వైపాక్షిక సంబంధాలు వికసింపనారంభించాయి. నెహ్రూ, సుకర్నో, నాజర్, టిటో మరియు సిహనౌక్ లు కలిసి ప్రపంచంలో మొదటిసారిగా అగ్ర రాజ్యాలైన అమెరికా, రష్యాల ప్రాపకం నుండి విడిగా అలీన విధానాన్ని ఒక శక్తిగా రూపొందించారు. అయితే దురదృష్ట వశాత్తూ, అనతికాలంలోనే, అంటే బెల్గ్రేడ్ సమావేశం జరిగిన ఐదు సంవత్సరాల లోపే, ఇండోనేసియా చైనా, పాకిస్తాన్లకు దగ్గరై, ఇండియాకు వ్యతిరేకంగా పెకింగ్-జకార్తా-పిండి కుట్రకు బీజం వేసింది. కొన్నాళ్ళకు సుకర్నో ప్రజాకర్షణ నశించి, అభ్యుదయ కమ్మ్యునిస్ట్ పార్టీ ప్రభావంతో పాలనపై తన పట్టు కోల్పోయారు. అనతికాలంలోనే, ఒక మిలిటరీ తిరుగుబాటులో సుకర్నో పదవిని కోల్పోవడంతో, సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకుంది. ఇదే సమయంలో వియత్నాం లో యుద్ధం తీవ్రమైంది. దీనితో ఇండోనేసియాలోని నూతన ప్రభుత్వం అమెరికా అడుగుజాడలలో నడవడమే క్షేమమని నిర్ణయించుకుంది. తరువాత అమెరికా ప్రాపకాన వెలుగులోకి వచ్చిన ప్రాంతీయ సంస్థ ఏసియాన్ (అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఆసియన్ నేషన్స్) లో చురుకుగా పాల్గొంది. 1970 నుండి 1990 ల మధ్య కాలంలో వారి ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకున్నది. చమురు నిల్వలు ఈ ఆర్థిక ఉద్దీపనలో ముఖ్య పాత్ర వహించాయి. మలేషియా తో ఉన్న సరిహద్దు వివాదం సంపూర్ణంగా పరిష్కరించబడకపోయినా, ఇరు దేశాల సంబంధాలూ మెరుగయ్యాయి. వియత్నామ్ పునరేకీకరణ, భారత-చైనా సంబంధాలలో సాధారణ స్థితి నెలకొన్న తరువాత, భారత ఇండోనేసియా దేశాల మధ్య నాటకీయంగా సంబంధాలు చక్కబడ్డాయి. అయినా, ఇండోనేసియా, ఇతర

ఆగ్నేయాసియా దేశాలతో సంబంధాలను భారత విదేశీ విధానం పక్కన పెట్టటం ఆశ్చర్యకరమే! తరువాత దాదాపు మొదటగా 1990లలో తూర్పు ఆసియా ప్రాంతాలపై దృష్టి ప్రాధాన్యతను సంతరించుకున్నది. అయినప్పటికీ ఏవో కొన్ని నాయకుల పర్యటనలు తప్ప సరైన విధానం వెలుగులోకి రాలేదు. బహుశ, పాకిస్తాన్, చైనాలతో ఎదుర్కొంటున్న సమస్యలు దీనికి వీలు కలగచేయలేదేమో! మరో మాటలో అగ్ర రాజ్యాల పై మన ఆకర్షణ కూడా దీనికి తోడయ్యింది. నెహ్రూ కాలం నుండీ Common Wealth ఒక తెల్ల ఏనుగు లాగా అయింది. భారత విదేశీ విధాన కర్తలు సుదూరంగా ఉన్న అంతర్జాతీయ సంక్షోభాల కు ఎక్కువ ప్రభావితమై, మన పొరుగున జరుగుతున్న ప్రధాన మార్పులను/పరిణామాలను పట్టించుకోలేదు. తూర్పు ఆసియా కు ప్రాధాన్యం బంగ్లాదేశ్, మ్యాన్మార్ లతో మన గడపనుండే ప్రారంభమవుతుంది. చైనా, జపాన్ , కొరియాలను చేరుకోకముందే, మనం మలేషియా, సింగపూర్, ఇండోనేసియా, థాయ్లెండ్, లావోస్, కంబోడియా మరియు వియత్నాం దేశాలను అధిగమించాలి. జపాన్, కొరియాలకు మనదేశంతో ఉన్న సంబంధాలు మనకు చైనాతో ఉన్న సంబంధాలతో ప్రభావితం కావు. అమెరికా దృష్టిలో మనదేశం ఆసియాలో చైనాకు పోటీ అయితే, మంగోలియా లాంటి దేశాలు తమ స్వయం సమృద్ధి, ఆర్థికాభివృద్ధి కోసం మనదేశం వైపు చూస్తున్నాయి. తూర్పు దేశాలతో సంబంధాలు మెరుగుపరుచుకోవడం అంటే, ఆయా దేశాల జాతీయ ఆసక్తులను గమనించి, శాంతి యుతంగా వాటితో సఖ్యతను, సహకారాన్ని సాధించడం. దీనికి అనుసరించాల్సిన విధానమే మంటే, దేశ సంస్కృతి, వాణిజ్య ఆసక్తులు వేరు వేరు కాదు అని భావించి, సంయుక్తంగా మన ఆసక్తులను కాపాడు కోవడం. గత సంవత్సరంగా ప్రధాన మంత్రి మోడీ చేసింది కూడా ఇదే! భారత జాతీయ ఆసక్తులను సమగ్రంగా పరిరక్షిస్తూనే, చైనాతో సంబంధాలను మరింత మెరుగు పరుచుకునేందుకు ప్రయత్నించారు. అందుకే వారితో మనకు ఉన్న సరిహద్దు సమస్యను,ఇతర ప్రాధాన్య విషయాలనూ సులభంగా పక్కన పెట్టరాదని సూచించారు. వాణిజ్య అసమతౌల్యాన్ని వెంటనే సరిచేయాలి. అన్నిటికన్నా ముఖ్యమైనదేమంటే, మన ప్రధాన మంత్రి, తూర్పు ఆసియాలో మనకు ఎన్నో అవకాశాలున్నాయని స్పష్టంగా చెప్పారు. చైనా పర్యటనకు వెళ్లకముందే, జపాన్‌కు వెళ్ళి వారి ప్రధాన మంత్రిని కలిశారు. ఈ పర్యటనలో నిజమైన కీలక భాగస్వామి అన్నట్లు జపాన్ తో అనేక కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలను చేసుకున్నారు. ఇక్కడ ఆసక్తి కరమైన విషయమేమంటే, గతంలో జపాన్, చైనాలు ఎన్నోసార్లు "సెంకక్కు" దీవుల ఆధిపత్యం విషయంపై దాదాపు యుద్ధ పరిస్థితుల వరకూ వెళ్ళాయి. ఇక్కడ మన సంయుక్త ప్రకటనలో వర్తమాన రాజకీయా లలో విస్తరణ కాంక్షకు తావు లేదని మనం అంటే, ఎంతోమంది మనం చైనాకు సవాలు విసురుతున్నామేమో అని సందేహపడ్డారు. అదే విధంగా దక్షిణ చైనా తీరంలో వియత్నాం తో కలిసి సంయుక్తంగా చమురు వెలికి తీత కార్యక్రమంలో పాల్గొనడానికి మనం ఒప్పందం చేసుకోగానే, చైనా వెంటనే తన అసంతృప్తిని వెల్లడించింది. నిజానికి ఇండియా చైనాతో ఎటువంటి అభిప్రాయ బేధాన్నీ కోరు కోవడం లేదు. రాబోయే రోజులలో ఇండియా చైనాలు విద్యుత్తు, ఆహార భద్రత రంగాలలో ప్రాధాన భూమిక నిర్వహించాల్సి ఉన్నట్లు ఇటీవలి కాలంలో మనదేశం లో చాలా మంది గ్రహిస్తున్నారు. మరో మాటలో చెప్పాలంటే, ద్వైపాక్షిక సంబంధాలలో "సాధారణ పరిస్థితులు", మరియు "మెరుగుపరచడం" అనే పదాలకు కొన్ని పరిమితులున్నాయి. ఒక్కక్షణంలో చైనా తాను దశాబ్దాల పాటు పెంచి పోషించిన విషపురుగు పాకిస్తాన్ ను మనకోసం పక్కన పెడుతుందంటే నమ్మదగిన విషయం కాదు. ఎందుకంటే, మనదేశం పై వొత్తిడి పెంచడానికి చైనాకు పాకిస్తాన్ అవసరము. అంతే కాదు, ప్రస్తుతం రష్యా, మధ్య ఆసియాలలో నెలకొన్న పరిస్థితుల వల్ల కూడా పాకిస్తాన్ సాంగత్యం వారికి ఎంతో అవసరము.

మోడీకి ఈ విషయం స్పష్టంగా తెలుసు. అందుకనే ఆయన తెలిసీ, దక్షిణాసియా తూర్పు ప్రాంతంలోనూ, ఆగ్నేయాసియా, తూర్పు ఆసియాల సరిహద్దుల విషయంలో సంప్రదాయ నమ్మకాలను తోసిరాజన్నారు. మొట్టమొదటిగా ఆయన నేపాల్‌ను సందర్శించినపుడు, ఇరు దేశాల ఉమ్మడి అంశమైన బౌద్ధం గురించి మాట్లాడారు. భూటాన్, శ్రీలంకలలో కూడా మన ప్రధాన అనుసంధాన అంశం బుద్ధిజమే అయింది. దీనికి తోడు, జపాన్, కొరియా, మంగోలియాలలో కూడా ఇదే ధోరణి. చైనా లో కూడా, ముందుగా మండల విధానాన్ని ప్రస్తావిస్తూ ఇతర విషయాలలోకి వెళ్ళడం జరిగింది. ఇది ఒక వ్యూహం మాత్రమే! మన ప్రధానమంత్రి హిందూ మహా సముద్రంలో ఉన్న దీవుల రాజ్యాల సందర్శన ఉద్దేశం కేవలం మన జాతీయ ఆసక్తులకోసమే గాని ప్రాంతీయ ఆధిపత్యం కోసం కాదు. అదే విధంగా తూర్పు ఆసియాతో సంబంధాలు అంటే, పశ్చిమాసియాను నిర్లక్ష్యం చేయడం కాదు.

భారత ప్రధాని అమెరికా ఖండ యాత్ర, ముఖ్యంగా అమెరికా, కెనడాలలో ఎంతో విజయవంతం అయింది. ఫ్రాన్సు, జర్మనీలతో కూడా మన ఆర్థిక సాంకేతిక సంబంధాలను మరింత బలపరిచారు. సంప్రదాయ సంకెళ్ళను ఛేదించి ఆయన ఇజ్రాయెల్ తో మన సంబంధాలను మరింత పటిష్ట పరిచారు. అఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఇరాక్, సిరియా దేశాలతో గల సంబంధాలను పెద్దన్న అమెరికా వలలో పడకుండానే పటిష్ట పరిచేందుకు ధైర్యంగా ముందుకు వెళ్లారు. క్లుప్తంగా చెప్పాలంటే, పశ్చిమ సంబంధాలను పటిష్టపరుచుకునే ఆయన తూర్పు దేశాల వైపు తిరిగారు. ■

# దేశాభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్ర

**నేటి భారత ప్రగతిని చూపించి ఎప్పుడో దేశం వదిలి వెళ్ళినవారిని స్వదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములను చేయాలని స్వాగతించేందుకు ప్రవాసీ భారతీయ దివస్ ఒక వేదికగా నిలిచింది.**

**కొంత కాలం క్రితం విదేశాల్లో స్థిరపడిన భారతీయులు స్వదేశానికి కుటుంబ సభ్యులను పంపే దేశాల్లో చైనా ప్రథమ స్థానంలో ఉండేంది. అయితే, తాజా గణాంకాల ప్రకారం ఇప్పుడు ఆ స్థానాన్ని మనదేశం ఆక్రమించింది.**

**వీటన్నింటిని మించి ప్రవాస భారతీయులు స్వదేశానికి, తామున్న దేశానికీ మధ్య సుహృద్భావ వారధులుగా నిలుస్తున్నారు.**

ఇప్పుడే కాదు. ఎప్పటి నుంచో భారతీయులు ప్రపంచ దేశాలను చుట్టి వస్తూనే ఉన్నారు. అయితే, భారతీయ సంతతికి చెందిన వారు విదేశాలలో స్థిర నివాసం ఏర్పరచుకోవడం, ప్రవాస భారతీయులుగా జీవించడం మాత్రం ఇటీవల కాలంలో చోటు చేసుకున్న నూతన పరిణామం. ఒక 150 సంవత్సరాలు వెనక్కి వెళ్లి చూస్తే, భారతీయుల శ్రమ శక్తిని, నైపుణ్యాలను గుర్తించి బ్రిటిష్ వలస వాదులు ఉపాధి కోసం వారిని ఆఫ్రికా, వెస్ట్ ఇండీస్,అలాగే, హిందూ మహాసముద్రలోని ద్వీపాలకు తీసుకు పోయేవారు. ఆ తర్వాత భారతీయలు ఆర్థిక ప్రయోజనాలు ఆశించి ఉత్తర అమెరికా, యూరప్, ఆగ్నేయ ఆసియా, మధ్య ప్రాచ్య దేశాలకు, తదనంతరం ఉత్తమ విద్య కోసం పశ్చిమ దేశాలకు తరలి పోవడం ప్రారంభమైంది. ఇక ప్రస్తుతానికి వస్తే ఇప్పుడు ప్రపంచంలో ఏ మూల చూసినా భారతీయులే! భారతీయులకు గల సమాచార – సాంకేతిక (ఐ టీ) ప్రావీణ్యం, సహజాత ఆర్థిక ప్రవృత్తి, సామర్థ్యాలు ప్రపంచ దేశాలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి.

ఆదిలో ఒప్పంద కార్మికులుగా విదేశాలకు వెళ్ళిన వారు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారు. అనేక కష్టాలు అనుభవించారు. ఓ వంక ఎడతెగని శరీర శ్రమ మరో వంక తన వారంటూ ఎవరూ లేని ఒంటరి తనం, ఇలా ఒక్క మాటలో చెప్పాలంటే దుర్భర జీవితాన్ని అనుభవించారు అలాంటి చీకటి రోజుల్లో వారికీ వారే అండగా నిలిచారు. వారి పై వారికిగల విశ్వాసంతో పాటు, తమ సంస్కృతీ, సంప్రదాయాల పై ఉన్న విశ్వాసం వారిని చీకటి గడప దాటించాయి. అంతటి అట్టడుగు స్థాయి నుంచి సింహాలలాగా జూలు విదిల్చిఅనేక వలన దేశాల్లో భారతీయులు ఇటు పరిపాలనలో, అటు ఆర్థిక,, రాజకీయ రంగాలలో ఆధిపత్య స్థాయికి చేరుకున్నారు. ఇప్పుడు పైన పేర్కొన్న అనేక దేశాలలో భాతరీయ సంతతికి చెందిన వారు దేశాది నేతలయ్యారు.

ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నింటి లోనూ కలిపి సుమారు 20 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నారు. ఇక్కడ

---

**శశి ఉబన్ త్రిపాఠి,** మాజీ సభ్యులు, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, e-mail : shashiubantripathi @gmail.com

ఉన్నారు, అక్కడ లేరు అన్న తేడా లేకుండా భూగోళం అంతటా ప్రవాస భారతీయులు ఉన్నారు. చివరకు మంచు వ్యర్థాలతో కప్పబడిన ఉత్తరధ్రువ (ఆర్కిటిక్) కెనడా ప్రాంతాలలోనూ తూర్పు ఆఫ్రికా నుంచి వలస వచ్చిన భారతీయ సంతతికి చెందిన వ్యక్తి ఉత్తర అమెరికా అలస్కా ప్రాంతానికి చెందిన సంచార జాతి స్త్రీని వివాహ మాడి అక్కడే స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు.పర్యాటకుల కోసం ఓ చక్కటి అతిథి గృహాన్ని నిర్వహిస్తున్నారు. ప్రవాస భారతీయుల శక్తి సామర్థ్యాలను, స్వదేశ సంస్కృతీ సంప్రదాయాలతో వారికి గల అనుబంధ, బాంధవ్య బంధాన్ని, బలాన్ని మన దేశం చాలా కాలం పాటు గుర్తించనే లేదు.కేవలం ఒక దశాబ్దానికి ముందు నుంచే ప్రవాస భారతీయుల శక్తి సామర్థ్యాలు వెలుగు లోకివచ్చాయి. భారతీయం, భారత దేశ సంస్కృతీ, సంప్రదాయలో ఏదో తెలియని మహత్తు, మహిమ లేదా ఓ గొప్ప అయస్కాంత శక్తి దాగున్నాయి.భారతీయులు ఎక్కడ ఉన్నా, ఎక్కడ స్థిర పడినా ఎప్పటికి భారతీయులే. ప్రపంచ దేశాలలో ఉన్న ప్రవాస భారతీయులను ఇక్కడి ఆహారపు అలవాట్లు, ఇక్కడి భాష, ఇక్కడ సంగీత, నృత్య సంస్కృతులు, ఇక్కడ పండగలు, భారతీయ తత్వ శాస్త్రం, ఇక్కడి విలువలు తమ తమ మూలాలతో కట్టిపడేస్తున్నాయి.వసుధైక కుటుంబ భావన ప్రవాస భారతీయుల భారతీయతకు మూలాధారంగా నిలుస్తోంది. అదే సమయంలో అనేక సంస్కృతీ, సంప్రదాయాలు, విభిన్న జాతులు, ఎన్నో మతాలు, సమ్మిళిత సమాజం నుంచి వచ్చినా, ప్రపంచ మంతా ఒకే కుటుంబం, వసుధైక కుటుంబం అనే భావన ఇచ్చే ప్రేరణతో వారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అక్కడి పరిసర వాతావరణానికి ఇట్టే అలవాటు పడుతున్నారు. ఇప్పుడు అమెరికాలో ఉన్న ప్రవాస భారతీయులు, భారతీయ సంతతికి చెందిన వారు అక్కడ అన్ని విధాల హారతులు అందుకుంటున్నారు. ఇటు చట్టాలను గౌరవించే పౌరులగా, అటు విద్యావంతులుగా, ప్రభావిత సమాజంగా అన్ని విధాల అందరి గౌరవ మర్యాదలను అందుకుంటున్నారు. అంతే కాదు, ఆర్థికంగాను అత్యధిక ఆదాయం కుటుంబాలుగానూ గౌరవాన్ని పొందుతున్నారు. మన దేశం సంక్షోభాలను లేదా ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కున్న సమయంలో మేమున్నామని ముందుకొచ్చి సహాయం చేస్తున్నారు. 2001 లో గుజరాత్ రాష్ట్రాన్ని భూకంపం అతలాకుతలం చేసింది. ఆ సమయంలో అమెరికా లోని ప్రవాస భారతీయులు ముందు కొచ్చి నగదు రూపేణ, వస్తు రూపేణా ఎంతో సహాయం అందించారు. మారిషస్ లో అయితే ఆ దేశ జనాభాలో 60శాతం మంది ప్రవాస భారతీయులే ఉన్నారు. అంతే కాదు ఆ దేశ ప్రధాన మంత్రి కుడా ప్రవాస భారతీయుడే కావడం విశేషం. అలాగే, ఆ దేశ రాజకీయాలను పరిపాలనను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు అక్కడి ప్రవాస భారతీయులు. భారతీయ పండుగలను, మరీ ముఖ్యమగా శివరాత్రి పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ఆ వేడుకను చూడవలసిందే కానీ మాటలతో వర్ణించడం కుదరదు.

సుమారు ఒక దశాబ్దం క్రితం ప్రవాస భారతీయ దివస్ భావన మొగ్గ తొడిగింది. ప్రవాస భారతీయులు, భారతీయ సంతతికి చెందిన వారు ఒక దగ్గర చేరి పర్సస్పర ప్రయోజనకరంగా ఉండే వారి వారి అనుభవాలను పంచుకునే వేదికగా ప్రవాస భారతీయ దివస్ ప్రారంభమైంది. ఫలితంగా, వేర్వేరు ఖండాలలో జీవిస్తున ప్రవాస భారతీయులు, భారతీయ సంతతికి చెందిన వారి మధ్య ఎన్నో ప్రయోజనకర భాగస్వామ్య ఒప్పదలు ఏర్పడ్డాయి. అదే సమయంలో భారత దేశం సాధించిన ప్రగతిని చూపించి ఎప్పుడో దేశం వదిలి వెళ్ళిన భరత మాత బిడ్డలను స్వదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలని స్వాగతించేందుకు కూడా ప్రవాస భారతీయ దివస్ ఒక వేదికగా నిలిచింది.

సహజంగా ఎక్కడైనా, ఏ దేశంలో అయినా ఎంతటి ఉన్నత స్థితికి చేరినా, అమ్మా -నాన్నల మెప్పు కోసమే పిల్లలు పరితపిస్తారు. అలాగే, విదేశాలలో ఉన్నా భారతీయులు, వారి పిల్లల్లు అక్కడ ఎంతటి విజయం సాధించినా, స్వదేశంలో గుర్తింపు కోసమే పరితపిస్తూ ఉంటారు. ప్రవాస భారతీయులు, భారతీయ సంతతికి చెందిన వారు అందుకుంటున్న పురస్కారాలు, వారికి లభిస్తున్న గౌరవ మర్యాదలు మనకు, మన దేశానికీ ఎంతో గౌరవాన్ని తెచ్చి పెడుతున్నాయి. మన నాయకులు ఏ దేశం వెళ్ళినా అక్కడి ప్రవాస భారతీయులను కలవడం, వారితో సమావేశం కావడం ఒక ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే గత సంవత్సర కాలంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అనేక ప్రపంచ దేశాలలో పర్యటించారు. ఏ దేశమేగినా ..ఎందు కాలిడినా .. పొగడరా నీ తల్లి భూమి భారతిని, అన్నట్లుగా అక్కడి ప్రవాస భారతీయులతో, భారత సంతతకి చెందిన వారితో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. పరస్పర గౌరవ మర్యాదలను ఇచ్చి పుచ్చుకున్నారు. ప్రవాస భారతీయుల ప్రాధాన్యతను ఇప్పుడు అందరు గుర్తిస్తున్నారు. దేశాభివృద్దిలో ఇప్పుడు ప్రవాస భారతీయులు ప్రధాన భాగస్వాములయ్యారు.

విదేశాలలో నివసించే భారతీయులు మరీ ముఖ్యంగా అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, పశ్చిమ ఆసియా, దేశాలలో గల భారతీయులలో అత్యధికులు భారత దేశంతో

నిత్య సంబంధాలను కొనసాగిస్తున్నారు. భార్య పిల్లలు, తల్లి తండ్రులు స్వదేశంలోఉన్న వారైతే వారి అవసరాలకు డబ్బును పంపుతున్నారు. కొంత కాలం క్రితం వరకు విదేశాలలో స్థిర పడినవారు స్వదేశానికి, స్వదేశంలోని కుటుంబ సభ్యులకు పంపే మొత్తంలో చైనా ప్రథమ స్థానంలో నిలిచింది. అయితే, తాజా గణాంకాల ప్రకారం ఇప్పుడు ఆ స్థానాన్ని మన దేశం ఆక్రమించింది. అలాగే విదేశాలలో ఉన్న భారతీయులు ఎఫ్ డీ ఐ లలో పెట్టుబడులు పెట్టడంలోనూ ముందున్నారు. అలాగే వారిలో చాలా మంది అక్కడి కార్పొరేట్, బహుళ జాతి సంస్థలలో కీలక పదవులలో ఉన్నారు. భారత దేశంలో ఉత్పత్తి

కార్యకలాపాలు చేపట్టేలా తము పనిచేస్తున్న సంస్థలు నిర్ణయం తీసుకునేలా చేయగల అధికార హోదాలలో ఉన్నారు. అలాగే, భారత దేశంలో పెట్టుబడుల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్న రంగాలలో పెట్టుబడులు పెట్టేలా నిర్ణయాలను మలచగల స్థితిలో ఉన్నారు. తద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థ ముందడుగు వేసేందుకు చోదక శక్తిగా నిలబడుతున్నారు. వీటన్నింటిని మించి ప్రవాస భారతీయులు స్వదేశానికి, తామున్న దేశానికీ మధ్య సుహృద్భావ వారధిగా నిలుస్తున్నారు. అలాగే ప్రవాస భారతీయులు భారత దేశ ప్రయోజనాల పరిరక్షణలో అక్కడి ప్రభుత్వా లతో సంప్రదింపులు జరిపి సానుకూల ఫలితాలు సాధించ గలరు. ఎన్నో ఏళ్ల అనుభవంతో అక్కడి ప్రభుత్వాలపై తాము ఎలాంటి ప్రభావం చూపగలరో వారికి ఈపాటికే అర్థమైపోయింది. ఇందుకో చక్కటి ఉదాహరణ భారత్ – అమెరికా దేశాల మధ్య అణు ఒప్పందం పై చర్చలు జరుగుతున్న సందర్భంలో మన దేశానికి వ్యతిరేకంగా కొన్ని శక్తులు విష ప్రచారం సాగించాయి. ఆ సందర్భంలో అమెరికాలోని ప్రవాస భారతీయులు, భారతీయ సంతతికి చెందిన వారు ఆ విష ప్రచారాన్ని సమర్ధవంతంగా తిప్పి కొట్టారు. ఇప్పుడు ప్రవాస భారతీయులు రాజకీయంగా మరింత పరిపక్వతను సాధించారు. తమ మనసులకు చేరువగా ఉండే భారతీయ ప్రయోజనాల పరిరక్షణకు మరింతగా గట్టిగా కృషి చేస్తున్నారు. ఈ విషయంలో అమెరికాలోని భారతీయులు యూదుల బాటలో పయనిస్తున్నారు. అమెరికాలోని యూదులు అమెరికా అధికార కేంద్రాలలో తమకు గల పలుకుబడిని ఇజ్రాయిల్ ప్రయోజనాల పరిరక్షణ కోసం వినియోగించుకోవడం తెలిసింది. ఇప్పుడు ప్రవాస భారతీయులు కుడా అదే బాటలో పయనిస్తున్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ వాస్తవాలను పూర్తిగా అవగాహన చేసు కున్నారు. అందుకే, గత సంవత్సరం సెప్టెంబర్ లో అమెరికాలో పర్యటించిన సందర్భంగా ఆయన న్యూ యార్క్ లోని మాడిసన్ స్క్వేర్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రవాస భారతీయుల పట్ల తనకుగల గౌరవాన్ని, విశ్వాసాన్ని స్పష్టంగా తెలియ చేశారు. అంతే కాదు, స్వదేశం (భారత్)లో చోటు చేసుకున్న తాజా పరిణామాలను వారికి విశదపరిచారు. దేశ భవిష్యత్ పట్ల తమకు గల ఆలోచనలను, దృక్పధాన్ని విస్పష్టంగా వారి ముందుంచారు. ఇందుకు ప్రతిగా అక్కడి భారతీయ సమాజం ఆయనకు కనీవినీ ఎరగని రీతిలో ఘన స్వాగతం పలికింది. సుమారు 20 వేల మందితో ఆ ప్రతిష్ఠాత్మక ప్రాంగణం నిండిపోయింది. సమీప వీధులు కూడా మోడీ నామ జపంతో మారుమోగిపోయాయి. ఇదొక అపూర్వ ఘట్టం. అద్వితీయ సంఘటన. సామాన్య అమెరికా ప్రజలు మాత్రమే కాదు, ఆ దేశ మేధావులు, మీడియా కూడా ప్రధాన మంత్రి మోడీకి లభించిన అపూర్వ ఆదరణను చూసి ఆశ్చర్య పోయారు.

ఇప్పుడు, స్వదేశం పట్ల ప్రవాస భాతీయుల్లో ఇంతటి ఆసక్తి, అనురాగం ఎందుకు పెరిగింది, అని ఆలోచిస్తే, ఒకే ఒక విషయం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. గత సంవత్సరం జరిగిన భారత్ పార్లమెంట్ ఎన్నికల తీరు తెన్నులను, ఫలితాలను ప్రవాస భారతీయులు చాలా క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత ప్రధాన మంత్రి అప్పటి ఎన్డీఏ ప్రధాని అభ్యర్ది నరేంద్ర మోడీ అభివృద్ధి, సుపరిపాలన జంట అంశాలనే ప్రధాన ప్రచార అంశాలుగా ప్రచారం సాగించారు. ఆ ఎన్నికలలో ప్రజలు మోడీ కి బ్రహ్మరథం పట్టారు. ప్రస్తుత ప్రభుత్వానికి లభించిన ఈ అనూహ్య స్పందన భారతీయులు అభివృద్ధి, సుపరి పాలనలకే పెద్ద పీట వేసారన్న విషయం స్పష్టమైంది. విదేశాలలోని భారతీయులను కూడా ఈ రెండు అంశాలు ఎంతగానో ఆకర్షించాయి. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తమకు కూడా ఈ అంశాలు ఏదో ఒక రూపంలో లాభిస్తాయని వారు సైతం గుర్తిచ్చారు. అదే భారత దేశంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం పట్ల వారి విశ్వాసాన్ని వెయ్యింతలు చేసింది. మరో మారు భారత

దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందనే విశ్వాసం వారిలో ఏర్పడింది. భారత దేశంలోని తమ బంధు, మిత్రుల జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయనే ఆశలు వెలుగు చూశాయి. అందుకే మోడీ

మాట వారిని మంత్ర ముగ్ధులను చేసింది. ఆ విధంగానే, వారు తాము విదేశాలలో జీవిస్తున్నా, అక్కడ పనిచేస్తున్నా, మరో దేశం పాస్‌పోర్ట్ కలిగిఉన్నా, ఇక్కడ భారతదేశంలో ఉన్న వారిలానే విదేశాలలో ఉన్న భారతీయులు కూడా అదే మాతృ భూమి పట్ల మక్కువను పెంచుకున్నారు. అందుకే ప్రవాస భారతీయులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఇప్పుడు ఒక రక్షకుడిగా చూస్తున్నారు. గతిశీలమైన ఆయన ప్రసంగం, ఆయన పలికే పలుకులు, వాస్తవ దృక్పథం క్రియాశీలంగా మారి భారత దేశ సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తాయి. తద్వారా భారత దేశం ప్రపంచ వేదికపై తనదైన ఉన్నత స్థానానికి తిరిగి చేరుకుంటుందని విశ్వసిస్తున్నారు.

అమెరికాలో లాగానే, కెనడాలో కూడా ప్రవాస భారతీయులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి అపూర్వ స్వాగతం పలికారు. నిజానికి , కెనడాలో భారతీయులు వంద సంవత్సరాలకు పైగా ఒక ప్రత్యేక ప్రాధాన్యత గల సమాజంగా జీవిస్తున్నారు. అత్యంత క్లిష్టతరమైన "కమగట మారు" రోజులలో కెనడా పశ్చిమ తీర ప్రాంతానికి భారతీయులు గుండెల నిండా ధైర్యం, పెదవులపై ప్రార్థనలుమినహ మరేమీ లేని పరిస్థితులలో చేరుకున్నారు. ఇది గతానికి సంబంధించిన విషయం. ఇక ప్రస్తుతానికి వస్తే, ఇప్పుడు కెనడాలో భారతీయులు తమ శక్తి సామర్థ్యాలను, మానవీయ విలువలను నిరూపించుకుని అత్యంత గౌరవనీయ సమాజంగా గుర్తింపు పొందారు. ఇప్పుడు కెనడా జనాభాలో భారతీయ సంతతికి చెందిన వారు ఇంచు మించుగా పదిలక్షల వరకు, అంటే, ఆ దేశ జనాభాలో మూడు శాతం ఉన్నారు. అలగే ఆ దేశ రాజకీయాలలోనూ కీలక భూమికను పోషిస్తున్నారు. మంత్రులుగా ఇతరత్రా ఉన్నత పదవులలో ఉన్నారు. ఈ సంవత్సరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కెనడాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా టొరంటో లో జరిగిన సమావేశంలో వీరంతా మోడితో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మోడికి ఘన స్వాగతం పలికారు. ఇది ఒక రకంగా చూస్తే వారు తమ మాతృభూమి అభివృద్ధిలో భాగస్వాము లవుతామని చేసిన ప్రతిజ్ఞ లాంటిదని అనుకో వచ్చును. భారత - కెనడా దేశాల మధ్య ఒడిదుడుకులుగా సాగుతున్న దౌత్య, స్నేహ సంబంధాల నేపథ్యంలో చూస్తే, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు వచ్చిన స్పందన నిస్సందేహంగా మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. 1985 జూన్ 23 వ తేదీన, టొరంటో నుంచి ఢిల్లీ వస్తున్న ఎయిర్ ఇండియా విమానం ''కనిష్క'' ను ఉగ్రవాదులు ఐర్లాండ్ తీర ప్రాంతంలో పేల్చివేసారు. ఈ దారుణ ఘటనలో ఆ విమానంలో ప్రయాణిస్తున్న 329 మంది చని పోయారు. ఈ దుర్ఘటన ఉభయ దేశాల సంబంధాలను ప్రమాదకర స్థాయికి దిగ జార్చింది. ఈ అకృత్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ముందుగా కెనడ ప్రభుత్వం చొరవ చూపలేదు సరి కదా సంసిద్ధతనూ కనబరచలేదు. అయితే, కాల క్రమంలో కెనడా కాస్త మెత్తబడింది, ఆ తర్వాతనే మళ్లీ ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు, పునరుద్దరణ పురుడు పోసుకుంది.

అయితే, ఇదంతా కూడా ఇప్పుడు చరిత్ర. గతం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విజయవంతమైన కెనడా పర్యటన దౌత్య సంబంధాలను పటిష్ట పరిచింది. అదలా ఉంటే, ఉభయ దేశాల మధ్య చాల చాలా సారూప్యతలున్నాయి. రెండు దేశాలు వలస పాలనా నించి విముక్త మయ్యాయి. ఉభయ దేశాలలో ఒకే విధమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలున్నాయి. రెండు దేశాలూ విభిన్న సంస్కృతులను అవలంభి స్తున్నాయి. అలాగే, ఇంగ్లీష్ భాష విషయంలోనూ రెండు దేశాల మధ్య సారుప్యత ఉంది. ఈ నేపథ్యంలో సాగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కెనడా పర్యటన, సందర్భంగా రెండు దేశాల మధ్య అనేక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఇందులో అత్యంత కీలక మైనది, అణు ఇంధన ఒప్పందం. రానున్న ఐదు సంవత్సరాలలో మన దేశంలో అణు ఇంధన తయారీకి అవసరమైన 3000 మెట్రిక్ టన్నుల యురేనియం సరఫరా చేసేందుకు కెనడా అంగీకరించింది. ఈ మేరకు ఉభయ దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఒకప్పుడు మన అణు ఇంధన కార్యక్రమాన్ని తీవ్రంగా తప్పు పట్టిన కెనడా ఇప్పుడు ఈ ఒప్పందం పై సంతకం చేయడం నిజంగా ఒక గొప్ప సంచలన విజయంగా పేర్కొనవచ్చును. చివరగా,"ఒక భారతీయుడు భారత దేశం విడిచి పోవచ్చును గానీ, ఒక భారతీయుడి నుంచి భారతీయతను విడతీయడం అయ్యే పనికాదు. ఎట్టి పరిస్థితులలోను సాధ్యం కాదు", అన్న మాట ఎంత మాత్రం అతిశ యోక్తి కాదు. అక్షర సత్యం. విదేశాలలో ఉన్నప్పటికీ భారతీయు లకు తమ మాతృ భూమి పట్ల అచంచల, అవాజ్య ప్రేమ ఉంది. ఉంటుంది. ఇది నిజం. మూలాలతో వారికి గల అనుబంధం అనుక్షణం వారి గుండెలను సుతిమెత్తగా తాకుతూనే ఉంటుంది. ఇది వాస్తవం. గత సంవత్సర కాలంలో చోటు చేసుకున్న పరిణామాలు వారిలో నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని ద్విగుణీకృతం చేశాయి అనడంలోనూ సందేహం లేదు. ఇక ఇప్పుడు ఈ శక్తి సామర్థ్యాలను, ఈ ద్విగుణీకృత ఉత్సాహాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఉభయ తారకంగా ముందుకు సాగడమే కీలక అంశం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక రంగాలలో అభివృద్ధికి మరింత సానుకూల వాతావరణాన్ని నిర్మించుకుంటేనే, కన్న కలలు సాకారం అవుతాయి. ■

# ఆగ్నేయాసియాతో నూతన సంబంధాలు

**ఏసియాన్ దేశాలతో భారత్ సంబంధాలు 2002లో నిర్వహించిన భారత్-ఏసియాన్ సమ్మిట్‌తో బలపడ్డాయి. ఈ దేశాలకు రాయబారిగా జకర్తాలోని ఏసియాన్ సెక్రటేరియట్‌లో భారత్ కీలక బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదిగింది. ఇప్పుడు భారత్ ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సీఈపీ)పై పది ఏసియాన్ దేశాలను, చైనా, దక్షిణ కొరియా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి భాగస్వామ్య దేశాలను ఏకత్రాటిపైకి తీసుకొని రావడానికి ప్రయత్నాలు చేస్తోంది. ప్రపంచ ఆర్థిక సామర్థ్యంలో నాలుగో వంతున్న ఈ పదహారు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరితే అది భారత్‌కి పెద్ద విజయంగా భావించాలి.**

**తూ**ర్పున ఉన్న దేశాల పట్ల మన ధోరణిలో పెను మార్పులు సంభవించాయి. సోవియట్ రష్యా కుప్పకూలిన తరువాత, రెండు ధృవాల ప్రపంచం అంతమైన తరువాత ఆగ్నేయాసియా దేశాలతో భారత్ సంబంధాలు మారుతూ వచ్చాయి. 1991లో తూర్పు అనుకూల విధానాన్ని భారత్ రూపొందించుకుంది. దాన్ని ఇటీవలే “తూర్పుకి స్పందించండి” (యాక్ట్ ఈస్ట్ పాలసీ) విధానంగా మార్చుకుంది. ఆగ్నేయాసియా దేశాల మండలి(ఏసియాన్)లో పది దేశాలుంటే అందులో ఎనిమిది దేశాలు పూర్తి స్థాయిలో చర్చల భాగస్వాములుగా లేదా పరిశీలకులు ఉన్నాయి. ఈ దేశాలతో భద్రత, వాణిజ్యం, ఆర్థిక, రవాణ సంబంధాల్లో వచ్చిన పరిణీతికి భారత్ వైఖరిలో వచ్చిన మార్పే రుజువుగా ఉంటోంది. ఆగ్నేయాసియా దేశాలతో భారత్‌కి శతాబ్ధాల తరబడి అనుబంధం ఉంది. అయితే అది ఆధునిక కాలంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యత్యాసాల కారణంగా రూపాంతరం చెందింది. 1991 నుంచి ఆగ్నేసియా దేశాల పట్ల భారత్ వైఖరిలో వచ్చిన మార్పు కారణంగానే ఒక్క బ్రూనైలోనే దౌత్య కార్యాలయాన్ని తెరవడం జరిగింది. దీనికి థాయ్‌లాండ్, మలేసియా విదేశాంగ మంత్రులు ముందుకు రాగా, చిరకాల మిత్రుడైన వియత్నాం స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. ఆగ్నేయాసియా మండలిలోకి కొరియన్ ద్వీపకల్పం, చైనా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలను కూడా భాగస్వాములను చేసే ప్రయత్నం మొదలైంది.

ఇక ఆగ్నేయాసియా మండలి కూడా తన పాత ధోరణి నుంచి బయటపడి మారిన అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ఆలోచించడం మొదలెట్టింది. 1967లో ఈ ఏసియాన్‌లో థాయ్‌లాండ్, మలేసియా, సింగపూర్, ఫిలిప్పైన్స్, ఇండోనేసియా వంటి అయిదు దేశాలే ఉండగా, 1984లో ఆరో సభ్యురాలిగా బ్రూనై చేరింది. తొంభైవ దశకం మధ్య భాగానికి ఏసియాన్ సభ్యులు పదిమందికి పెరిగారు. లావోస్, కాంబోడియా, వియత్నాం, మియన్మార్ (వీటిని ఎల్‌సీవీఎమ్ దేశాలంటారు) ఏసియాన్‌లో సభ్యత్వం తీసుకున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏసియాన్‌లో సభ్యులు పదిమందే ఉన్నా ఇతర పొరుగు దేశాలతో, ఇతర ఖండాల్లోని దేశాలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకుంది. అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, దక్షిణ కొరియా, జపాన్, చైనా వంటి పద్దెనిమిది దేశాల తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశంలో 10

**సునందా దీక్షిత్,** సీనియర్ జర్నలిస్ట్, e-mail : sandeep4731@gmail.com

ఏసియాన్ దేశాలతో పాటు భారత్ కూడా పాలు పంచుకుంది. దీంతోపాటు 25 సభ్యదేశాలున్న ఏసియాన్ ప్రాంతీయ సదస్సులో భారత్ కూడా భాగస్వామిగా ఉంది. ఏసియాన్ దేశాల రక్షణ మంత్రులు ఒక బృందంగా ఏర్పడడంలో, ప్రాంతీయ రక్షణ, రక్షణ సంబంధిత వ్యవహారాల్లో చర్చలు జరపడానికి భారత్ కీలక పాత్ర పోషించింది. దీనికి తోడు ఈ దేశాల ఆర్థిక మంత్రులతో శిఖరాగ్ర సమావేశాలను నిర్వహించడానికి భారత్ చొరవ తీసుకుంది.

ఏసియాన్ దేశాలతో భారత్ సంబంధాలు 2002లో నిర్వహించిన భారత్–ఏసియాన్ సమ్మిట్‌లో బలపడ్డాయి. ఇవాళ ఏసియాన్ దేశాలకు రాయబారిగా జకర్తాలోని ఏసియాన్ సెక్రటేరియట్‌లో భారత్ కీలక బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదిగింది. భారత్‌లో వాణిజ్య సంబంధాలకు ఏసియాన్ తూర్పు ఆసియా దేశాలు ముందుకొచ్చాయి. అందులో దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్, మలేసియా, థాయ్‌లాండ్ ముఖ్యమైనవి. ఏసియాన్ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండేళ్లకు కుదరగా తరువాతి క్రమంలో అన్ని దేశాలూ ఆమోదించాయి. 2014లో సేవలు, పెట్టుబడుల రంగంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీంతో సేవ రంగంలో బలంగా ఉండడం కారణంగా ఈ ఒప్పందం నుంచి భారత్ ఎక్కువ లబ్ధి పొందే అవకాశం ఉంది.

ఇప్పుడు భారత్ ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సీఈపీ)పై పది ఏసియాన్ దేశాలను, చైనా, దక్షిణ కొరియా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి చర్చల భాగస్వామ్య దేశాలను ఏకత్రాటిపైకి తీసుకొని రావడానికి ప్రయత్నాలు చేస్తోంది. మొత్తంగా ప్రపంచ ఆర్థిక సామర్థ్యంలో నాలుగో వంతున్న ఈ పదహారు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరితే అది భారత్‌కి పెద్ద విజయంగా భావించాలి. ఇక ఏసియాన్‌లో సభ్యురాలైన మియాన్మార్‌లో ప్రజాస్వామ్యం నెలకొనడం భారత్‌కి నైతిక స్థైర్యాన్ని ఇస్తోంది. చైనా కూడా దక్షిన చైనా సముద్రంలో ప్రవర్తనా నియమావళి, భద్రత వంటి అంశాలపై చర్చలకు ముందుకు రావడంతో ఈ ప్రాంతంలో రాజకీయ, సైనిక పరమైన పరిధి ఏర్పడే అవకాశం ఉంది.

ఏసియాన్ దేశాల కార్పొరేట్ సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి తలుపులు బార్లా తెరవడంతో లభించిన విజయంతో తొంభైవ దశకం పొడువునా ఇతర దేశాలతో కూడా ఇలాంటి సంబంధాలను నెలకొల్పుకోవడానికి ప్రయత్నించింది. ఇదీ భారత్ లుక్ ఈస్ట్ పాలసీలోని మొదటి దశ. 2005లో తూర్పు ఆసియా దేశాలతో భారత్ సంబంధాల్లో పెనుమార్పులు వచ్చాయి. భారత్–అమెరికా అణు ఒప్పందంతో ప్రాంతీయంగా మొత్తం పరిస్థితి మారి పోయింది. ఎన్‌పీటీకి వెలుపల ఉన్న భారత్ వంటి ఒక దేశం అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవడం ఇదే మొదటిసారి. దీంతో ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాల్లో భారత్ పలుకు బడి అమాంతంగా పెరిగి పోయింది. ఇదే సమయంలో చైనాలో జాపాన్ వ్యతిరేక అల్లర్లు, దక్షిణ చైనా సముద్రం, తూర్పు చైనాలో ఆ దేశం ప్రదర్శించిన దూకుడుతో జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు భారత్ వైపు మొగ్గు చూపాయి. చైనా సైనిక దూకుడుతో అమెరికా కూడా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో భారత్‌ను కీలక భాగస్వామిగా గుర్తించాల్సి వచ్చింది.

జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలు భారత్‌తో ప్రత్యేక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందానికి వచ్చాయి. ప్రత్యేకించి జపాన్ భారత్‌లోని మౌలిక సౌకర్యాల రంగంలో అతి పెద్ద మదుపరి దేశంగా ఆవిర్భవించింది. భారత్ తూర్పు పడమరలను అనుసంధానం చేసే మెగా ప్రాజెక్టులకి జపాన్ ఆర్థిక సహకారాన్ని అందించింది. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ఉత్పత్తి కేంద్రాలకు, ఓడ రేవుల మధ్య రవాణ వ్యయ ప్రయాసలు గణనీయంగా తగ్గుతాయి. జపాన్‌తో రక్షణ, భద్రతా పరమైన సంబంధాల్లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో రక్షణ పరికరాలను ఎగుమతి చేయరాదనే జపాన్ విధానంలో మార్పు రావడంతో భారత్‌కి షిన్మయ 2 వంటి అత్యాధునిక పౌర, సైనిక ప్రయోజనాలున్న విమానాలను విక్రయించడం మొదలు పెట్టింది. ఆస్ట్రేలియా కూడా రక్షణపరమైన ఎగుమతుల విషయంలో సడలింపునిచ్చింది. వ్యూహాత్మక చర్చలు విస్తారమవుతున్నాయి. దక్షిణ కొరియా పౌర అణు ఒప్పందంతో పాటు రక్షణ ఒప్పందాలపై సంతకాలు చేసింది. భారతీయ నేవీని ఆధునీకరించడంలో దక్షిణ కొరియా నౌకా నిర్మాణ కంపెనీలు సంయుక్త ఒప్పందాలు చేసుకున్నాయి. ఇక మొదటి సారిగా భారత్.. జపాన్‌తో 2×2 (ఇరు దేశాల రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖల కార్యదర్శుల సమావేశం) సమావేశాలను నిర్వహించడమే కాకుండా 1998లో భారత్ నిర్వహించిన అణు పరీక్షలపై ఆ దేశం తన వ్యతిరేకతను ఉపసంహరించుకునేలా చేసింది. సీమాంతర అభివృద్ధి సహాయాన్ని పునరుద్ధరించడంలో భారత్ విజయం సాధించింది.

జపాన్, దక్షిణ కొరియాతో వ్యూహాత్మక ఒప్పందాల్లో సాధించిన విజయాలతో ఏసియాన్‌కి ఆవలి దేశాలతో సంబంధాల్లో పురోగతికి భారత్ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ప్రతి సంవత్సరం భారత్, చైనా ఉన్నతస్థాయి సమావేశాలను వరసపెట్టి నిర్వహిస్తున్నాయి. రెండు దేశాల మధ్య ఉన్న సరిహద్దు ఉద్రిక్తతలకు అతీతంగా అనేక వాణిజ్య ఒప్పందాలను కుదుర్చు కుంటున్నాయి. దీర్ఘకాలంగా కొనసాగుతున్న అపనమ్మకం స్థానే పరస్పరం పెట్టుబడులు పెట్టుకోవడానికి సిద్ధపడుతున్నాయి. భారత్‌లోని మౌలిక సౌకర్యాల రంగంలో మరీ ప్రత్యేకించి భారతీ రైల్వేలో పెట్టుబడులుకి చైనా కంపెనీలు ఉత్సాహం కనపరుస్తున్నాయి.

ఏసియాన్ దేశాలతో సంబంధాలను సుస్థిరం చేసుకుంటూ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పసిఫిక్ ద్వీప దేశాలతో వాణిజ్య, ద్వైపాక్షిక ఒప్పందాలకు భారత్ ముందుకు వెళుతోంది. భారత్‌కి యురేనియం అమ్మ

రాదనే విధానాన్ని ఆస్ట్రేలియా మార్చుకోవడంతో ఆ దేశం క్రియాశీలక భాగస్వామిగా మారిపోయింది. బొగ్గు, సహజ వాయు రంగాల్లో భారత్ అవసరాలు తీర్చడానికి ఆస్ట్రేలియా ముందుకొస్తోంది. ఆస్ట్రేలియాతో భారత్ వైఖరిలో వచ్చిన భారీ మార్పుతో మన దేశ విద్యార్థులకు, వారి వీసాలకు పెద్ద పీట వేయడంతో పాటు ఆ దేశంలో భారతీయులకు శాశ్వత పౌరసత్వం కల్పించే స్థాయికి రెండు దేశాల మధ్య సంబంధ, బాంధవ్యాలు పెరిగిపోయాయి. న్యూజీలాండ్‌తో కూడా సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి భారత్ ఆసక్తి చూపుతోంది. "లుక్ ఈస్ట్ పాలసీ"ని విస్తరించే క్రమంలో 2012 నుంచి 16 సభ్య దేశాలున్న పసిఫిక్ ద్వీప దేశాల ఫోరమ్‌తో మరీ ప్రత్యేకించి భారతీయులు అధికంగా ఉన్న ఫిజీతో మన దేశం ద్వైపాక్షిక చర్చలను ముమ్మరం చేసింది.

ఈ 'లుక్ ఈస్ట్ పాలసీ' రెండో దశ ఇటీవలే ముగిసింది. తొంభైల్లో నాటిన విత్తనాలతో భారత్ నేడు ఫలాలను అనుభవిస్తోంది. ఇప్పుడు ఆగ్నేయాసియా దేశాల మండలి, ఏసియాన్ పట్ల 'లుక్ ఈస్ట్ పాలసీ'ని భారత్ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'గా మార్చింది. ఇలా ఏసియాన్‌తో సాధించిన విజయంతో బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, శ్రీలంక, మియన్మార్, భూటాన్, నేపాల్‌తో పాటు మనమూ సభ్యులుగా ఉన్న 'బీఐఎమ్ఎస్‌టీసీ'తో విదేశీ సంబంధాలపై భారత్ దృష్టి కేంద్రీకరించింది. అయితే ఏసియాన్ కానీ 'బీఐఎమ్ఎస్‌టీసీ'తో కాని అనేక సమస్యలున్నాయి. అక్రమ మానవ రవాణ, మాదక ద్రవ్యాల సరఫరా, ఆర్థిక ఉగ్రవాదం వంటి అనేక సవాళ్లు ముందున్నాయి. మియాన్మార్ మీదుగా ఆగ్నేయ సరిహద్దులు తెరవడంతో కొన్ని సమస్యలూ ఉన్నాయి. ప్రాథమికంగా బాగా వెనకబడిన ఈ ప్రాంతాలు నేరుగా ప్రపంచంతో అనుసంధానం కావడంతో మంచితో పాటు చెడు పాళ్లు కూడా ఎక్కువే అని చెప్పాలి. మయన్మార్‌లోని సిత్వి ఓడరేవును భారత్ రవాణ ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని భావిస్తోంది. కలాదన్ నదీ మార్గం ద్వారా మిజోరామ్ రహదారికి సరుకు రవాణ చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం సిరిగురి నుండి పోతున్న మార్గంతో పోలిస్తే ఇది చాలా చౌక.

ఇక స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి లేకపోతే అరవైవ దశాబ్ది నుంచి బంగ్లాదేశ్‌తో మూతపడ్డ సమాచార మార్గాలను తిరిగి తెరవాలని భారత్ ప్రయత్నాలు మొదలు పెట్టింది. బంగ్లాదేశ్ మీదుగా భారత్ ప్రధాన భూభాగం నుంచి ఆగ్నేయాసియా ప్రాంతాలకు రవాణ అతి చౌకగా ఉంటుంది. ఇది కూడా సమీప కాలంలోనే సాకారం కానుంది. వలస కాలం ముందునాటి మిత్ర దేశాలైన భూటాన్, నేపాల్ వంటి పొరుగు దేశాలతో సంబంధాలను మెరుగు పర్చుకోవడం అంటే అది లాభదాయకమనే దృక్పథంతో భారత్ ముందుకెళుతోంది. దక్షిణాసియా ప్రాంతీయ సహకార మండలిలో సభ్యదేశాలుగా ఉన్న నేపాల్, భూటాన్, మియన్మార్, బంగ్లాదేశ్ వంటి దేశాలతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న మోటారు వాహనాల ఒప్పందం భౌగోళిక ప్రాంతీయ ప్రాముఖ్యత సంతరించుకుంది.

తూర్పు ఆసియా దేశాలతో సముద్ర మార్గ సంబంధాలు కూడా కీలకమైనవి. భారత్‌లోని ఈ సరిహద్దు భాగం అత్యధికంగా పర్వతాలు, అరణ్యాలతో నిండి ఉండడంతో సముద్ర మార్గానికి ప్రాముఖ్యత ఏర్పడింది. మియన్మార్‌లో థాయ్‌లాండ్ డీప్ వాటర్ ఓడరేవుని నిర్మిస్తోంది. దీంతో ఈ ప్రాంతం ప్రధాన ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా మారబోతోంది. ఇక అమెరికా అండదండలు అందిస్తున్న ఆసియా-పసిఫిక్ కారిడార్‌లో భారత్ క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. ఈ ప్రాజెక్టులో భారత్ నుంచి బంగ్లాదేశ్ మీదుగా మియన్మార్, థాయ్‌లాండ్‌ని కలిపే రహదారిని నిర్మిస్తారు. ఈ కారిడార్‌లో రహదారి నిర్మాణం పూర్తి అయితే, వచ్చిన తరువాతే వీసా అన్న విధానం అమల్లోకి వస్తే సాంస్కృతి సారూప్యత ఉన్న ఈ దేశాల మధ్య పర్యాటకుల తాకిడి ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడం ఖాయం.

తూర్పు ఆసియా దేశాలతో భారత్ దౌత్య, వాణిజ్య, ఇతరత్రా సంబంధాలు నెరపడానికి అనుకూలంగా ఉన్న అంశాల్లో ఇంగ్లీషు మాట్లాడడంతో పాటు, సాంస్కృతిక సారూప్యం కూడా కలిసి వస్తోంది. పెట్టుబడులు కూడా ఒక వైపే కాకుండా రెండు వైపులా ప్రవహించనున్నాయి. ఈ దేశాల్లో భారతీయ కంపెనీలు పెడుతున్న పెట్టుబడుల మొత్తానికి, మన దేశంలో ఆయా దేశాల పెట్టుబడులు సమానంగా ఉన్నాయి. కేంద్రంలో నూతన ప్రభుత్వం చైనా కాకుండా దక్షిణ కొరియా, జపాన్ దేశాల్లో తాజాగా పెట్టుబడులు పెట్టడానికి సుముఖంగా ఉంది. చైనాలో అత్యున్నత సీఈఓలు భారతీయ వాణిజ్య వర్గాల స్నేహపూరిత వైఖరికి ముగ్ధులయ్యారు. పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తిని కనపర్చారు. ఇప్పటికే చైనా భారత్‌లో ఆధునిక మౌలిక సౌకర్యాల కల్పనలో పెట్టుబడులు పెట్టడంతో పాటు రెండు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకి ముందు కొచ్చింది. ఈ రెండు దేశాల్లో అత్యున్నత స్థాయి కార్పొరేట్ కంపెనీలు భారత్‌లో ఏర్పాటు చేయబోయే స్మార్ట్ నగరాలు, పర్యావరణ అనుకూల విద్యుత్ ఉత్పాదనపై ఆసక్తిగా ఉన్నాయి.

ఆ విధంగా 'లుక్ ఈస్ట్ పాలసీ' మూడో దశ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'గా రూపాంతరం చెంది.. క్రియాశీలకంగా ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉంది. ఈ విధానం సాధించిన విజయాలను భారత్ ప్రపంచంలో మరే మూలనా సాధించలేదు. ఇక ఏసియాన్ దేశాలతో సంబంధాల ఫలలు ఒక్క చైనాతో తప్ప శాశ్వతంగా ఉండబోతున్నాయి. అయితే ఏసియాన్ దేశాలతో సంబంధాలతోనే భారత్ సరిపెట్టుకోకుండా మరింతగా విస్తరించడానికి ప్రయతాలను ముమ్మరం చేస్తోంది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత భారత్ తనకి తూర్పున ఉన్న పొరుగు దేశాలతో సత్సంబంధాలను ఏర్పరుచుకోవడంలో సాధించిన విజయం ఇక్కడితోనే ఆగిపోకుండా మరిన్ని అవకాశాల అన్వేషణకి తెర లేపింది. ■

# గోదావరి మహాపుష్కరం - 2015



పుష్కరం అంటే పన్నెండు సంవత్సరాలు. ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి నిర్ణీత నదులకు నిర్ణీత రాశిలో గురువు ప్రవేశించినది మొదలు మొదటి పన్నెండు రోజులు 'ఆది పుష్కరములు' అనీ, ఆరాశి నుండి ఇంకొక రాశిలో ప్రవేశించే ముందు పన్నెండు రోజులూ అంత్య పుష్కరములు అనీ అంటారు. ఆది పుషక్కరములకు ఉన్న ప్రాముఖ్యం అంత్యపుష్కరములకు లేదు. ఒక్క గోదావరి నదికి మాత్రం అంత్య పుష్కరాలకు ప్రాముఖ్యం ఉన్నది.

పుష్కరం అంటే పన్నెండు సంవత్సరాలు. ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి నిర్ణీత నదులకు నిర్ణీత రాశిలో గురువు ప్రవేశించినది మొదలు మొదటి పన్నెండు రోజులు 'ఆది పుష్కరములు' అనీ, ఆరాశి నుండి ఇంకొక రాశిలో ప్రవేశించే ముందు పన్నెండు రోజులూ 'అంత్య పుష్కరములు' అనీ అంటారు. ఆది పుష్కరములకు ఉన్న ప్రాముఖ్యం అంత్య పుష్కరములకు లేదు. ఒక్క గోదావరి నదికి మాత్రం అంత్య పుష్కరాలకు ప్రాముఖ్యం ఉన్నది. పుష్కరుడు సంవత్సరకాలంలో ఒకే నదిమీద ఉంటారు. ఆరంభం నుండి 12 రోజులు పుష్కరదినములు అంటారు. ఆ పన్నెండు రోజులు ప్రతి నిమిషం నదీస్నానం విశేషమే. అయితే మిగిలిన సంవత్సరకాలంలో ప్రతి రోజు అపరాహ్ణకాలంలో స్నానం పితృ తర్పణం చేయడం శాస్త్ర ప్రకారం పుష్కర దినముల్లో చేయు స్నాన శ్రాద్ధాదులతో సమానము.

పుష్కరం అంటే కమలపుష్పం అని ఒక అర్థం ఉంది. విష్ణుసహస్రనామాల్లో పుష్కరాక్షః అన్న నామం రెండు పర్యాయాలు రావటం కావటం గమనించదగ్గ విశేషం. రాజస్థాన్‌లోని పుష్కర తీర్థంలో బ్రహ్మాలయం ఉంది. పరమశివుడు సతీదేవి వియోగం వల్ల జలజలరాల్చిన కన్నీరు మున్నీరై అన్ని దిక్కుల్లో ప్రవహించిందట ఇక్కడ పుష్కర శబ్దానికి జలం అన్న అర్థం అన్వయిస్తుంది. పుష్కరం సర్వతోముఖం. దాని గుణం అంతటా ప్రవహించటం.

బృహస్పతిని నవగ్రహాలకు అధిపతిగా తలచటానికి కారణం అతడి 'గురు'స్థానం. గురువుల్లో అగ్రగణ్యుడు, పైగా శుభాలు ఇచ్చేవాడు కాబట్టి ఒక్కోక్క రాశిలో ప్రవేశించగానే ఒక్కోక్క నదికీ పుష్కరయోగం కలుగుతుంది. ఇలా పన్నెండు రాశుల్లో పర్యటిస్తూ ఉండటం వల్ల పన్నెండు నదులు పుణ్యతీర్థాలుగా మారి పుష్కరఘట్టానికి తెరలేస్తుంది. మళ్ళీ గురుడు ఆరాశిలో ప్రవేశించటానికి పన్నెండు సంవత్సరాలు కావాలి. ఒక సారి పుష్కర యోగం పట్టిన నదిలో స్నానం చేస్తే అన్ని పాపాలు పటాపంచలవుతాయని

**ఆర్. రామానాయుడు,** ఫ్రీలాన్స్ రచయిత

ప్రజల విశ్వాసం. శుభాలు చేకూరగలవన్న నమ్మకంతో ప్రజలు ధారాళంగా దానధర్మాలు చేస్తారు. భక్తిశ్రద్ధలతో పితృకార్యాలు నిర్వహిస్తారు. పన్నెండు రోజులు దాకా పుష్కరుడు, దేవతలు దిగివచ్చి ఆ నదీ జలాలను పునీతం చేస్తారు. కాబట్టి మిగతా నదులు కూడా పుష్కర నదీముఖంగా ప్రవహిస్తాయి.

పుష్కరం పన్నెండేళ్ళకు ఒకసారి రావటం వల్ల ఆకాలమానం ఒక కొలమానంగా ప్రజాదృష్టిలో నిలిచిపోయింది. పుష్కర స్నానాభిలాషతో దేశం నలు మూలల నుంచి జనసందోహం తరలి రావటం సహజం. కుల, మత, జాతి బేధాలు మరచి స్నానాలు చేయటం ఒక దృశ్యకావ్యంగా పర్యాటకులు భావిస్తారు. భారతీయ సంస్కృతిలోని భిన్నత్వంలో ఏకత్వానికి ఈ స్నాన ఘట్టం ఒక దర్పణం లాంటిది. గురుడు (బృహస్పతి) సింహ రాశిలో 14-07- 2015న ఉదయం 6.26ని.లకు ప్రవేశస్తు న్నట్లు పంచాంగం చెబుతోంది. త్రయోదశి మొదలు పదకొండు రోజులదాకా గోదావరి మహాపుష్కరాలు జరుగుతాయి. మహారాష్ట్ర నాసిక్, తెలంగాణ, భద్రాచలం, ఆంధ్రప్రదేశ్ కొవ్వూరు, రాజమండ్రి ముఖ్య పుణ్యతీర్థములు.

పుష్కర ప్రారంభం నుండి సంవత్సరం అంతా గోదావరి నదీ తీరములలోని సమస్త తీర్థములలో సర్వ దేవతలు, సిద్ధులు, పితృదేవతలు నివశిస్తారు. గోదావరి నదికి మాత్రమే అంత్య పుష్కరాలు పాటిస్తారు. మిగిలిన ఏ నదులకు అంత్య పుష్కరాలు అంతగా పాటించరు. గోదావరి మహా పుష్కరాలకు రంగం సిద్ధమైంది. 12 ఏళ్ళకు ఒకసారి వచ్చే ఈ పుష్కరాలను జూలై నెలలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవడానికి రాష్ట్ర ప్రజలు సన్నద్ధమవుతున్నారు. గతంలో 2003 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వచ్చాయి. ఈసారి వచ్చే పుష్కరాలు 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహాపుష్కరాలు కావడంతో మరింత వైభవంగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పుష్కర సమయంలో పుష్కరనదులలో స్నానం చేయటం అత్యంత పుణ్యప్రదం. పుష్కరనదిలో స్నానం చేసి పితృదేవతలకు పిండ ప్రదానం చేయటం సంప్రదాయం. గోదావరి పుష్కర సంవత్సరం గోదావరి ప్రాంతం వారు ఉపనయన వివాహ ములు చేయకూడదు. గురుడు సింహరాశిలో ఉన్నంతకాలం శుభకార్యములు చేయకూడదు.

మున్నెన్నడూ కనీవిని ఎరుగని విధంగా గోదావరి పుష్కరాలు నిర్వహించేందుకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి సదుపాయాల కల్పన చేస్తున్నది. హిందూ సంస్కృతిలో పవిత్రంగా పరిగణించే ఏడు అడుగులను తలపిస్తూ, ఏడు గీతలతో రూపొందించిన గోదావరి మహాపుష్కరాల చిహ్నం పారుతున్న నదీమతల్లిని, ప్రణమిల్లుతున్న భక్తజనాన్ని గుర్తు చేస్తుంది. అంతేకాదు, గోదావరికి, తెలుగు ప్రజలకు తరతరాలుగా ఉన్న అనుబంధాన్ని తలపిస్తుంది. తెలుగు ప్రజలకు గోదావరితో పెనవేసుకుపోయిన బంధాన్ని ఇక్కడి జీవన విధానాన్ని నది ప్రభావితం చేసిన వైనాన్ని తెలయ చెప్పాలని ఈ చిన్న ప్రయత్నం. గోదావరి మహా పుష్కరాలకు దేశం నలుమూలల నుండి దాదాపు మూడున్నరకోట్ల మంది తరలి వస్తారని అంచనా. జూలై 14 నుండి 25 వరకు జరిగే ఈ మహాపుష్కరాలను పురస్కరించు కొని తెలుగు సాంప్రదాయిక సంగీత, కళారూపాల్ని ప్రదర్శించడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. గంగానదికి జరిగే తరహాలో గోదావరి శోభయాత్రను కూడా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏది ఏమైనా పుష్కర నదీస్నానాలు విదేశీయుల దృష్టిని కూడా ఆకర్షించి, అంతర్జాతీయ ఖ్యాతిని గడించడం భారత జాతికి గర్వకారణం. ■


# యోజన

ఆగష్టు 2015 సంచిక **"సమ్మిళిత వృద్ధి – సామాజిక మార్పు"** అనే అంశంతో వెలువడుతుంది.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040–23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

*– సీనియర్ ఎడిటర్*

# మారుతున్న భారత్ - చైనా సంబంధాలు

తొలిసారిగా తొమ్మిది నెలల వ్యవధిలో భారత - చైనా ఆసియా దిగ్గజ దేశాల అధినేతలు పరస్పర దేశాల్లో పర్యటించారు. గతంలో భారత్-చైనా ఆసియా పరిధిలో పోటీ దేశాలుగా ఉన్న స్థితి నుంచి పరస్పరం సహకరించుకుంటూ, వివిధ రంగాల్లో సంయుక్తంగా కృషి సలిపే మిత్ర ద్వయంగా ఆవిర్భవించాయి.

భారత్-చైనా సంబంధాల్లో ఇదొక చారిత్రాత్మక పరిణామ సందర్భం. ఈ పొరుగు దేశాలు తాజా ఉత్సాహం, శక్తి, సృజనాత్మకతో సంయుక్తంగా నూతన దశలోకి ప్రవేశిస్తున్నాయి. తొలిసారిగా తొమ్మిది నెలల వ్యవధిలో ఈ ఆసియా దిగ్గజ దేశాల అధినేతలు పరస్పర దేశాల్లో పర్యటించారు. ఇరు దేశాల పరస్పర సహకారానికి అమితా సక్తిని ప్రదర్శించారు. ఇది ఆవిర్భవిస్తున్న ఆసియా శతాబ్దానికి ఒక సంకేతంగా నిలుస్తోంది. ఈ ఏడాది మే 14-16 తేదీల్లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చైనాలోని మూడు నగరాలు- క్సియాన్, బీజింగ్, షాంగైల్లో జరిపిన పర్యటన అనేక విధాలుగా అసమానమైనదిగా ఉంటు రెండు దేశాల మధ్య అనేక సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించుకుంటూ, ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడానికి దోహదపడింది. ఈ రెండు అతి పెద్ద ఆసియా దేశాల సంయుక్త జనాభా ప్రపంచ జనాభాలో మూడో వంతుగా, జీడీపీ 12 ట్రిలియన్ డాలర్లకి పైబడి ఉంది. 2014లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ విస్తృత పర్యటనతో ప్రారంభమైన ద్వైపాక్షిక సంబంధాల్లో కదలికలు ప్రధాని మోడీ చైనా పర్యటనతో పటిష్టమయ్యాయి. ఈ రెండు పర్యటనలనూ కలిపి చూస్తే గత ప్రభుత్వ కాలంలో తీసుకున్న చొరవ భారత్-చైనా సంబంధాలు స్పష్టంగా బలోపేతం కావడానికి సరికొత్త అక్షర క్రమాన్ని ఏర్పరుస్తున్నాయి. ఏ అంటే ఆసియా, బీ అంటే వ్యాపారం, సీ అంటే సంస్కృతి, డీ అంటే దౌత్యం, అభివృద్ధిగా అర్థాన్ని ఏర్పరిచాయి. ఈ సరికొత్త వర్ణక్రమం, పదబంధాలు ఈ రెండు దేశాల మధ్య సహకారానికి సరికొత్త దారులు ఏర్పడినట్లుగా సూచిస్తున్నాయి. గతంలో భారత్-చైనా అంటే శత్రు దేశాలుగా, ఆసియా పరిధిలో పోటీ దేశాలుగా ఉన్న స్థితి నుంచి పరస్పరం సహకరించు కుంటూ, వివిధ రంగాల్లో సంయుక్తంగా కృషి సలిపే మిత్ర ద్వయంగా ఆవిర్భవించాయి.

**స్వదేశీయ దౌత్యం**

దౌత్యం, సంస్కృతి, వాణిజ్యం, భౌగోళిక రాజకీయాలను సమ్మిళం చేస్తూ ప్రధాని మోడీ పర్యటన అత్యంత ఫలప్రదంగా సాగింది. చైనాతో అతి కీలక సంబంధాల్లో పెను మార్పు తీసుకొని రావడంలో, సరికొత్త

**మనీష్ చంద్** , ముఖ్య సంపాదకుడు ఇండియా రైటర్స్ నెట్‌వర్క్ . e-mail : manish.mehand@gmail.com

ధోరణులను సృష్టించడంలో మోడీ విజయవంతమయ్యారు. చైనా అధ్యక్షుడు తొలిసారిగా భారత ప్రధానిని షాంక్సి ప్రాంతానికి రాజధానిగా ఉన్న క్సియాన్‌లోని అధ్యక్ష కుటుంబ భవంతికి ఆహ్వానించారు. ఆ సానుకూల సమావేశంలో భారత్-చైనా సంబంధాలకు సంబంధించి తన దృక్పథాన్ని జింగ్‌పింగ్ భారత ప్రధాని మోడీ ముందుంచారు. భారత్-చైనా సంబంధాలు స్థిరమైన వృద్ధి సాధిస్తూ, విస్తృతమవుతున్నాయని చైనా అధ్యక్షుడు మోడీతో అన్నారు. రెండు అతిపెద్ద ఆసియా పొరుగు దేశాల మధ్య శతాబ్దాల తరబడి ఉన్న నాగరికత అనుబంధాన్ని ఆవిష్కరించే సంస్కృతం నుంచి తర్జుమా చేయబడిన సుసంపన్నమైన సమాచారంతో నిర్మించిన బౌద్ధాలయం, టెర్రాకోట యుద్ధ వీరుల మ్యూజియంలను మోడీ సందర్శిం చారు. విదేశీ నేత ఎవరికైనా ఎన్నడూ తన పూర్వీకుల గృహంలో ఆతిథ్యం ఇవ్వని జింగ్‌పింగ్ ఆ గౌరవాన్ని మోడీకి కల్పించారు. దీంతో తాను వ్యక్తిగతంగా భారత్-చైనా సంబంధాలు మరింత ఉన్నతస్థాయి వెళ్లానే ఆకాంక్షను వెలిబుచ్చినట్లైంది. భారత ప్రధాని పట్ల అత్యంత అనురక్తితో, వ్యక్తిగత శ్రద్ధతో జిన్‌గ్‌పింగ్ ఇచ్చిన ఆతిథ్యానికి మోడీ తిరిగి దాన్ని చైనా అధ్యక్షుడు భారత్‌లో పర్యటించినప్పుడు అహ్మదాబాద్‌లో ఆప్యాయతతో కూడిన సమాధానాన్ని ఇచ్చారు. ఈ రెండు దేశాల అధినేతలు తమ పర్యటనలను దేశ రాజధానుల్లో కాకుండా రాష్ట్ర రాజధానుల్లో నిర్వహించడం ఇదే తొలిసారి. దీంతో దేశాధినేతల సొంత ప్రాంతంలో దౌత్యం నెరిపే సరికొత్త సంప్రదాయానికి తెరలేచింది. యాంత్రికమైన దౌపాక్షిక చర్చలు, సమావేశాలు కాకుండా ఈ ఇద్దరు నేతలు హృదయానుబంధాలను పెంపొందించుకోవడానికి ఆసక్తి కనబర్చడం విశేషం. చైనాలోని ప్రజల ఆసక్తి, ఉత్సాహం నాకెంతో ఉత్తేజాన్ని కలిగించింది. ప్రజలతో ప్రజలకు అనుబంధాలు ఎంతో ప్రత్యేకమైనవి అని జ్సియాన్‌లో తనను కలవ వచ్చిన అశేష చైనీయులను చూసి మోడీ ట్వీట్ చేశారు.

**ప్రధాన శక్తుల నూతన అధ్యాయం**

దౌత్యంలో ప్రదర్శితమయ్యే లక్షణాలు ముఖ్యమైనవే, అయితే అసలు అంతరార్థాలను సరిపోలవు. ఆవిర్భవిస్తున్న భారత్-చైనా సంబంధాల్లో సరికొత్త అధ్యాయానికి ఎన్నో చిహ్నాలు, సంకేతాలు... ఈ రెండు దేశాల్లోని 2.6 బిలియన్ ప్రజల ఆశలు, ఆకాంక్షలపై ప్రత్యక్ష ప్రభావాన్ని సుదీర్ఘ కాలంలో ప్రసరింప చేసే లక్షణాలు స్పష్టంగా కనిపించాయి. ఒక కీలకమైన సైద్ధాంతిక నిర్మాణంగా మే 15వ తేదీ సంయుక్త ప్రకటనలో.. భారత్-చైనా ఈప్రాంతంలో రెండు ప్రధాన శక్తులుగా ఆసియా శతాబ్దిని లిఖించేవిగా, 21వ శతాబ్దిలో భౌగోళిక-ఆర్థిక ఆదాయాన్ని సృష్టిస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఒకే సమయంలో భారత్ చైనా రెండు ప్రధాన శక్తులుగా ఆవిర్భవిస్తూ ఆసియా శతాబ్దిని సృష్టించడానికి అనేక అవకాశాలను అంది పుచ్చుకుంటాయని ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలు 21 శతాబ్దిలో ఆసియాలో, అంతర్జాతీయంగా నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని ప్రకటించారు. రెండు దేశాల సంబంధాలను అంతర్జాతీయ పరిధిలో నిర్వచిస్తూ... ఈ సంబంధాల నిర్మాణాత్మక విధానం శరవేగంగా వృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాల్లోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు అంతర్జాతీయ నిర్మాణంలో కీలకంగా మారుతూ రెండు రాజ్యాల మధ్య సంబంధాలకు సరికొత్త పునాది వేయడం ద్వారా ప్రపంచీకరణను బలోపేతం చేయనున్నాయి.

**కొన్ని ఆవరోధాలు**

ఈ రెండు దేశాల మధ్య కుదిరిన భారీ ఒప్పందాల రూపకల్పనలో కొన్ని కీలకమైన హెచ్చరికలు కూడా ఉన్నాయి. అవి చైనా, భారత్ సంబంధాలు సఫలీకృతం కావడానికి, సామరస్యపూర్వకమైన ఆసియా శతాబ్దాన్ని సాకారం కావడమన్నది.. ఇరు దేశాలు సహకారం, గౌరవం, ఇచ్చిపుచ్చుకోవడం, పరస్పర ఆకాంక్షలు, ఆశయాలను గుర్తించి నప్పుడు మాత్రమే సాధ్యం అవుతుంది. వ్యూహాత్మక అవిశ్వాసం, శత్రుత్వం లేకుండా అంతర్జాతీయ వేదికపై ఎవరికి వారు శక్తివంత దేశాలుగా అవిర్భవించడానికి రెండు దేశాలు ఈ అంశాల పట్ల అత్యంత జాగూరకతతో వ్యవహరించాల్సి ఉంటుంది. మే నెలలో మోడీ తన చైనా పర్యటనలో ఈ అంశాల గురించి చైనా ప్రభుత్వాధినేతల వద్ద ప్రస్తావించారు. ఇరు దేశాల మధ్య సంపూర్ణంగా ద్వైపాక్షిక సంబంధాలు నెలకొనాలంటే సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చైనా పునరాలోచించాలని ప్రధాని కోరారు. చైనా నేత లీతో సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోడీ ఈ అంశాన్ని ప్రస్తావించారు. నిజమేమిటంటే ఈ అంశాన్ని బీజింగ్‌లో చైనా అధ్యక్షుడితో కలిసి సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మోడీ బాహాటంగా ప్రకటించారు. చైనా కొన్ని అంశాల్లో అవలంభిస్తున్న వైఖరి, తీసుకుంటున్న చర్యలు భారత్‌కి ఆమోదయోగ్యం కావని మోడీ స్పష్టం చేశారు. జమ్ము, కాశ్మీర్, అరుణాల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చైనా వీసాలు జారీ చేయడం, భారత సరిహద్దుల్లో చైనా దళాల దురాక్రమణ, వివాదాస్పద కాశ్మీర్ భూభాగం గుండా ప్రతిపాదిత చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ నిర్మాణం వంటి అంశాలపై మోడీ తన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. భారత-చైనా సంబంధాలు పటిష్టం కావడానికి ఈ అంశాలు సుదీర్ఘ కాలంగా అడ్డుగా ఉన్నాయన్న విషయాన్ని మోడీ వివరించారు. దీంతో భారత ప్రజానీకంలో చైనా పట్ల వ్యతిరేక భావన ఏర్పడుతోందని మోడీ గుర్తు చేశారు. తద్వారా చైనా ఉద్దేశాలు, లక్ష్యాలపై

భారత ప్రభుత్వానికి ఉన్న వ్యూహాత్మక అపనమ్మకాన్ని తొలగించాల్సిన బాధ్యత ఆ దేశానిదేనని మోడీ కరాఖండిగా పేర్కొన్నారు.

**ఆర్థిక విధానం- తొలి దృక్పథం**

ఈ అంశాలపై తన విభేదాలను మోడీ బాహాటంగా ప్రకటించడం ద్వారా రెండు దేశాల మధ్య సంబంధాలు చెడిపోవడమో, దెబ్బ తినే అవకాశమో ఉంది. అయితే ఈ తాజా ధోరణి పరిక్వతకి పరాకాష్ఠగా ఉంటూ విభేదాలు ఉన్నా సరే ఆర్థికపరంగా బంధాలను బలోపేతం చేసుకుంటూ అంది వచ్చిన అవకాశాలు ఇద్దరూ సరినమాన స్థాయిలో అందుకోవడానికి పోటీ పడే పరిస్థితిని ఏర్పరిచింది. దీనికి మౌలిక సౌకర్యాలు, స్మార్ట్ నగరాలు, రైల్వేలు, సంస్కృతి, నైపుణ్యాభివృద్ధి, అంతరిక్షం, వాతావరణ మార్పులు వంటి 24 విభిన్న రంగాల్లో కుదిరిన ఒప్పందాలే నిదర్శనంగా నిలిచాయి. క్రమం తప్పకుండా శిఖరాగ్రస్థాయి సమావేశాలను తరచూ నిర్వహిస్తూ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత విస్తృతం కావడానికి చైనాలోని చెంగ్డులో, భారత్‌లోని చెన్నైలో రాయబార కార్యాలయాలు తెరవాలని నిర్ణయించారు. ఇక భారత్-చైనా సంబంధాల్లో కొత్త అడుగుగా ఆయా దేశాల్లో రాష్ట్రాల మధ్య నేరుగా సంబంధాలు, చర్చలు, పెట్టుబడులు వంటివాటిని నెరుపుకోవడానికి పచ్చ జెండా ఊపారు. ఇలాంటి సమావేశాన్ని తొలిగా మోడీ ఆధ్వర్యంలో బీజింగ్ వేదికగా భారత్ నుంచి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, గుజారత్ ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ వంటి ముఖ్యమంత్రులతో నిర్వహించారు. 2015 మే నెలలో ఇరు దేశాల నేతల మధ్య జరిగిన సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల్లో ఆర్థిక ప్రయోజనాలకే పెద్ద పీట వేయాలని ఇటు భారత్‌లో, అటు చైనాలో భవిష్యత్‌లో ఏర్పడబోయే ప్రభుత్వాలు కూడా ఇదే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. రెండు దేశాల్లోని భౌగోళిక రాజకీయ, ఆర్థిక అంశాలు రాబోయే నెలలు, దశాబ్దాల్లో భారత్, చైనా ద్వైపాక్షిక సంబంధాలకు ఒక రూపు కల్పించినా... ప్రస్తుతానికి మాత్రం ఆసియాలోని ఆర్థిక అభివృద్ధిని అవగాహన చేసుకోవడానికి, తద్వారా ఉభయులూ లబ్ధి పొందడానికి వాణిజ్యం, పెట్టుబడులను తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, ఆకాశమే హద్దుగా నిలుస్తోంది, అయితే పరస్పర విశ్వాసం, గౌరవం, ఇతరుల ప్రయోజనాల పట్ల సున్నితంగా వ్యవహరించే లక్షణమే కావాలి.

**మేక్ ఇన్ ఇండియా**

ఈ స్ఫూర్తితో ప్రధాని మోడీ బీజింగ్‌లో ఇలా ప్రకటించారు: మన ఆర్థిక భాగస్వామ్యానికి అత్యున్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకున్నాం. విస్తారమైన ద్వైపాక్షిక అవకాశాలు మనముందున్నాయి. అదే విధంగా పట్టణీకరణ వంటి సవాళ్లు కూడా ఎదురు చూస్తున్నాయి. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని లీతో ఇనుమడించిన ఉత్సాహంతో మోడీ ఇలా అన్నారు. మౌలిక సౌకర్యాల రంగం మరియు మేక్ ఇన్ ఇండియాలో చైనా భాగస్వామ్యానికి ఈ ఇద్దరు నాయకులు ఎంతో మద్దతిస్తున్నారు.

ఆర్థిక రంగంలో, తీసుకున్న చర్యలు పురోగతిలో ఉంటూ ఫలితాలు గణనీయంగా ఉంటున్నాయి. రాబోయే అయిదు సంవత్సరాల్లో భారత్‌లో చైనా 20 బిలియన్ డాలర్ల పెట్టుబడికి చేసిన వాగ్దానం 2014, సెప్టెంబర్‌లో భారత్‌లో చైనా అధ్యక్ష పర్యటనలో వెలుగు చూసింది. ఇరు దేశాల మధ్య మే 16న షాంఘైలో కుదిరిన వాణిజ్య ఒప్పందాల విలువ 22 బిలియన్ డాలర్లు. భారత్-చైనా సీఈఓల సమావేశంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మోడీ ఆకాంక్షకి చైనా వ్యాపార వర్గాల నుంచి బలమైన స్పందన వచ్చింది. దీంతో చైనాలో భారత్ నూతన అధ్యాయం మొదలైంది. మోడీ పర్యటన తరువాత కొన్ని వారాలకి మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ చైనా మధ్య అనుసంధానాన్ని భారత్‌లో చైనా రాయబారి లీ యూచింగ్ వినూత్నంగా గుర్తించారు. మేక్ ఇన్ చిండియాగా అభివర్ణించారు. దీంతో రెండు ఆసియా దిగ్గజాల మధ్య వాణిజ్యం, తయారీ రంగంలో సన్నిహిత బంధం ఏర్పడినట్లైంది.

జూన్ 10వ తేదీన ఫిక్కీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన చైనా-భారత్ పారిశ్రామిక సహకారంపై సెమినార్‌లో మిస్టర్ లీ మాట్లాడుతూ, చైనా ఇటీవలనే మేడ్ ఇన్ చైనా 2025 నినాదాన్ని అంది పుచ్చుకున్నదనీ, ఇతరుల కన్నా విభిన్నంగా, వినూత్నంగా తయారీ రంగంలో ప్రగతి సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుందని, ఇది భారత ప్రధాని మోడీ ఇచ్చిన మేక్ ఇన్ ఇండియా నినాద వ్యూహానికి అనుసంధానంగా ఉంటుందని ప్రకటించారు.

భారత్‌లో వ్యాపారం చేసుకోవడానికి ఎన్‌డిఎ ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు పట్ల చైనాలో వ్యాపార వర్గం సానుకూలంగా ఉందని చైనా రాయబారి వెల్లడించారు. తయారీ రంగం, మానవ వనరులు, రియల్ ఎస్టేట్, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, స్మార్ట్ నగరాల ప్రాజెక్టులు, రైల్వేలు వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి చైనా కార్పొరేట్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు.

అయితే పెరుగుతున్న వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు రెండు దేశాల మధ్య ఘర్షణలను, క్షీణిస్తున్న ద్వైపాక్షిక సంబంధాలను- ఉదాహరణకు చైనా-జపాన్ సంబంధాలు తగ్గించి ఈ తాజా ఆర్థిక సంబంధ ఫలాలపైనే దృష్టి కేంద్రీకరించే అవకాశాలు ఉన్నాయి. అందుకనే చైనా-భారత్ మధ్య సంబంధాల సుదీర్ఘ కాలంలో వేగం పుంజుకోనున్నాయి. ఈ విషయంలో

జూన్, 2015లో చైనా వైస్ ఛైర్మన్, నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ సంయుక్తంగా అధ్యక్షత వహిస్తూ నిర్వహించిన వ్యూహాత్మక ఆర్థిక చర్చల్లో తీసుకున్న నిర్ణయాలు, ఇరు దేశాల ఆర్థిక మంత్రిత్వశాఖలకు అయిదేళ్ల పాటు వాణిజ్యం, అభివృద్ధి ప్రణాళికకూ కీలకంగా మారాయి.

**అభివృద్ధి భాగస్వామ్యం**

రెండు ఆసియా దిగ్గజాల మధ్య కుదిరిన సహకార ఒప్పందాల ఫలితంగా తెరుచుకున్న నూతన రహదారుల్లో అత్యంత సన్నిహిత అభివృద్ధి గోచరమవుతున్నది. ఈ సందర్భంలో, గత ప్రభుత్వాలు తీసుకున్న కొన్ని మంచి చర్యల ఆధారంగా ప్రధాని మోడీ ప్రభుత్వం పొరుగు దేశంతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసింది. మే నెలలోని శిఖరాగ్ర సమావేశం కొన్ని ముఖ్యమైన చర్యలు తీసుకోవడానికి దారి తీసింది. అందులో 1) గుజరాత్, మహారాష్ట్రల్లో చైనా రెండు పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయడం, 2) రైల్వే ప్రాజెక్టుల్లో సహకారంలో భాగంగా హైస్పీడ్ రైల్ లింక్ ఏర్పాటు చేయడానికి చెన్నై–బెంగళూరు– మైసూరు మార్గంలో సాధ్యాసాధ్యాల అధ్యయనం, 3) రైల్వే విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం, 4) చైనాలోని గాంగ్‌డాంగ్ ప్రాంతం, గుజరాత్ మధ్య స్నేహ సంబంధాలను ఏర్పాటు చేస్తూ అహ్మదాబాద్, గాంజ్ నగరాలను అనుసంధానం చేయడం, 5) చైనాలోని షాంఘై, భారత్‌లోని ముంబాయి నగరాల మధ్య స్మార్ట్ నగరం పైలెట్ ప్రధాని ప్రారంభించడం, 6) ముంబై–షాంఘై, అహ్మదాబాద్–గాంగ్‌ఝౌ, హైదరాబాద్–క్వింగ్‌డో, ఔరంగా బాద్– డన్‌హంగ్, చెన్నై–చాంగ్‌క్వింగ్‌లను సోదర నగరాలుగా తీర్చి దిద్దుతూ, గుజరాత్–గుంగ్‌డాంగ్, కర్నాటక–సిచువాన్‌లను సోదర రాష్ట్రాలు/ప్రాంతాలుగా అభివృద్ధి చేయనున్నారు.

**సుదీర్ఘ లక్ష్యం: అంతర్జాతీయ సహకారం**

భారత్–చైనాల సంబంధాల్లో అంతర్జాతీయ కోణాన్ని ఆవిష్కరిస్తూ వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, బహుళ వాణిజ్య ఒప్పందాలు, సంక్షోభంలో ఉన్న పశ్చిమాసియా, ఆఫ్ఘనిస్థాన్‌లలో ప్రాంతీయ సహకార వృద్ధికీ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఉగ్రవాదంపై పోరు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకోగా, అంతర్జాతీయ ఉగ్రవాదంపై సమగ్ర సమావేశంలో చర్చలను త్వరితగతి పూర్తి చేయాలన్న భారత్ వాదనను చైనా సమర్థించనున్నది. ఆఫ్ఘనిస్థాన్‌లో సహకారం విషయంలో మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న చొరవ, చర్యల ఫలితాలను ప్రాంతీయ, ప్రపంచ నేపథ్యంలో అతి సమీపంగా పరిశీలించనున్నారు. యూఎన్, బ్రిక్స్, జీ20, ఎన్‌సీఓ వంటి బహుళ వ్యవస్థలు, సంస్థల్లో ఇరు దేశాలు సమన్వయంతో, పరస్పర సహకారంతో వ్యవహరించనున్నాయి.

చైనాలో భారత ప్రధాని మోడీ పర్యటన సందర్భంలో వాతావరణ మార్పులపై పరస్పర సహకారం అందించుకోవడంపై చేసిన సంయుక్త ప్రకటనలో 2015 డిసెంబర్‌లో పారిస్‌లో వాతావరణ మార్పులపై నిర్వహించే శిఖరాగ్ర సమావేశం లో ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను తొలగించు కుంటూ అంతర్జాతీయంగా ఒక ఒప్పందానికి రావడానికి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ రెండు దేశాల భాగస్వామ్యం సుస్థిర అభివృద్ధిపైనా దృష్టి సారించింది. పునర్ ఉత్పాత విద్యుత్ రంగంలో చేసుకున్న ఉమ్మడి ఒప్పందాలే దీనికి నిదర్శనంగా నిలుస్తాయి. ఈ సంయుక్త ప్రకటనలో ఇతర దేశాలతో కలిసి సమాన వాతావరణ ఒప్పందానికి రావడానికి, ఉమ్మడిగా, సమగ్రంగా, విశ్వజనీన, సమతుల్యతతో ఈ ఏడాది చివరలో పారిస్‌లో నిర్వహించే సీఓపీ 21, యూఎన్‌ఎఫ్‌సిసిసి సమావేశాల్లో కలిసికట్టుగా వ్యవహరిస్తూ అందుకు అవసరమైన అసలైన సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, సంయుక్తంగా విలీనతతో పాటు ఈ సాధారణ అంతర్జాతీయ సవాలును ఎదుర్కొనేందుకు అవసరమైన ఆర్థిక మద్దతు సిద్ధం చేసుకోవాలి.

ఇక 2015–2020 అంతరిక్ష సహకార ఒప్పందంతో ఈ రెండు ఆసియా దిగ్గజాల మధ్య సంబంధాల్లో నూతన అధ్యాయానికి తెరలేచింది. చైనా మొదటిసారిగా న్యూక్లియర్ సరఫరాదారుల బృందంలో చేరాలన్న భారత్ ఆకాంక్షకి సానుకూలంగా స్పందించింది. అయితే ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వానికి భారత్‌కి అవసరమైన మద్దతు అందించడంలో మాత్రం చైనా ఊగిసలాట అలానే ఉంది. భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి చైనా మద్దతిస్తూ చేసే ప్రకటన రెండు దేశాల మధ్య కార్యకలాపాలకి, విశ్వాస బంధానికి, ద్వైపాక్షిక సంబంధాల్లో అనూహ్య మార్పులకి కారణమవుతుంది.

ప్రాంతీయ, అంతర్జాతీయ ఎజెండా రూపకల్పనకి ఈ రెండు ఆసియా దిగ్గజాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో రాబోయే పెనుమార్పులకి అభివృద్ధి, భద్రత, ప్రపంచ శాంతికి కలిగే విఘాతాల నేపథ్యంలో జరిగే సానుకూల చర్చలు పునాది కానున్నాయి. రెండు ప్రధాన శక్తుల మధ్య ఒప్పందం అంతర్జాతీయంగా, ప్రాంతీయంగా బలీయమైన శక్తిగా ఆవిర్భవిస్తూ ఆసియా శతాబ్దిని సాకారం చేసే దిశగా సాగుతుందని మోడీ చైనా పర్యటనలో తేటతెల్లమైంది. అందువలన, మార్గమధ్యంలో ఎన్ని లోటుపాట్లు ఉన్నా, పరిష్కారం కాని సరిహద్దు సమస్యలు తరచూ ఉద్రిక్తతలకి దారి తీసినా, విశ్వాసం సన్నగిల్లినా, సుదీర్ఘ కాలంలో ఈ సంక్లిష్ట అనుబంధం విజయవంతం అవుతుందని రెండు దేశాల అధినేతలు ప్రకటించారు.

విశ్వాసం సన్నగిల్లుతుంటే, అది ఇప్పటిలానే ఉంటే మాత్రం ఆర్థిక భాగస్వామ్యం విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం లేకపోలేదు. భారతీయ కంపెనీలకు అంటే ఐటీ, ఫార్మా, ఆహార సంస్థలకు చైనాలో విస్తారమైన మార్కెట్‌కి అవకాశం కల్పించాలి. భారత్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటు సుదీర్ఘ కాలంలో చైనాకి సత్ఫలితాలను అందిస్తూ ఆర్థిక భాగస్వామ్యం బలోపేతం కావడానికి దోహదపడుతుంది. ఇక మూడో ప్రపంచ దేశాలతో ఈ రెండు ఆసియా దిగ్గజాలు తమ ఆందోళనలు, ఆలోచనలను, ప్రణాళికను పంచుకుంటూ వాటినీ కూడా ఇందులో భాగస్వాములుగా చేసుకోవాల్సి ఉంటుంది. అనేక సంక్లిష్ట సమస్యల పరిష్కారానికి భారత్-చైనా సంబంధాలు వినూత్నమైన, విశిష్టమైన పరిష్కారాలను ఆవిష్కరిస్తామని భావిస్తున్నారు. ఒక వేయి మైళ్ల ప్రయాణం కూడా ఒక చిన్న అడుగుతోనే మొదలవుతుందని చైనా సామెత చెప్పినట్లుగా, ఇప్పటికే ఇలాంటి ఎన్నో అడుగులను రెండు దేశాలు వేశాయి. అందువలన ఈ రెండు దేశాల అధినేతలు మరింత విస్తారమైన, విస్తృతి ఉన్న చర్యలకు సిద్ధపడుతూ భౌగోళిక రాజకీయ ఆశలు, ఆకాంక్షలు, ఒత్తిళ్ల నుంచి బయటపడి భారీ ముందు అడుగు వేయడానికి పూనుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

**బాక్స్: సాంస్కృతిక దౌత్యం: హృదయం, మనస్సు అనుసంధానం**

మరో ఆసక్తికర పరిణామంలో భారత్-చైనా సంబంధాల్లో సాంస్కృతిక దౌత్యానికి, ప్రజలతో ప్రజల సంబంధ బాంధవ్యాలకు రానున్న కాలంలో పెద్దపీట వేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవలి ప్రధాని మోడీ చైనా పర్యటనలో ఇరు దేశాల మధ్య సంబంధాలపై కీలక సమావేశాల్లోనూ అక్కడి ప్రజలతో మమేకం కావడం జరిగింది. యోగా-తాయ్‌చిని సంయుక్తంగా నిర్వహించడం వంటివి ద్వైపాక్షిక సంబంధాల్లో స్థానం కల్పిస్తే ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు ఎంత దూరం వెళతాయో రుజువు చేశాయి. మే 15వ తేదీన బీజింగ్‌లోని టెంపుల్ హెవెన్‌లో భారత్, చైనా అధినేతల సమక్షంలో చైనా బాలలు యోగ, భారత బాలలు తాయ్‌చిని ప్రదర్శించడంతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. "ఇది టెంపుల్ హెవన్ కావడంతో ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి చైనా ప్రధానమంత్రి తీసుకున్న చొరవను నేను అభినందిస్తున్నాను. మీరు స్వర్గాన్ని చేరాలను కుంటే మన శరీరం, మనసు సమతుల్యతతో ఉండాలి. మన మనస్సును, శరీరాన్ని సమతుల్యతలో ఉంచడం యోగా గొప్పతనం. ప్రపంచంలో ప్రతి మూలనా అసంతృప్తి రాజుకుంటోంది. ఈ సమస్యను అధిగమించడానికి యోగా చక్కటి సాధనమ"ని మోడీ అన్నారు. "చైనా బాలలు యోగా చేయడం, భారతీయ పిల్లలు తాయ్‌చి చేయడం చాలా గొప్ప విషయం. మన సాంస్కృతి వారసత్వాలకు వంతెన వేయడానికి ఇవి చక్కటి మార్గాలు. దీన్ని మనం మరింత ముందుకి తీసుకెళ్లాల"ని మోడీ అన్నారు. రెండు దేశాల మధ్య సాంస్కృతిక వారధి నిర్మాణంలో భాగంగా షాంగైలోని ఫుదాన్ విశ్వవిద్యాలయంలో గాంధీ, భారత అధ్యయన కేంద్రాన్ని, భారత్-చైనా మీడియా ఫోరమ్, కున్‌మింగ్‌లో యోగా కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు దీని కోసం యునాన్ జాతీయ విశ్వ విద్యాలయం, భారతీయ సాంస్కృతిక మండలి సంయుక్తంగా అధ్యయనం చేయనున్నాయి.

మరోవైపు భారతీయ అమర్‌నాథ్ యాత్రికులకు శుభవార్త! కైలాష్ మానస సరోవర్ యాత్ర కోసం సంక్లిష్ట మార్గంలో ప్రయాణం చేసే బాధ తప్పనుంది. వార్షిక మానవ సరోవర యాత్రకు అదనపు మార్గాన్ని సిక్కింలోని నాథూ లా పాస్ గుండా కల్పించడానికి ఇరు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇది ఉత్తరాఖండ్‌లో ఉన్న లిపులేఖ్ పాస్‌కి అదనంగా ఉంటుంది. నాథూ లా మార్గం ద్వారా పెద్దవారు కూడా తేలికగా ప్రయాణం చేయడం సాధ్యం అవుతుంది. ఈ కొత్త మార్గం ప్రయాణ కష్టాలను, దూరాన్ని గణనీయంగా తగ్గించనుంది.

పర్యాటకం, ప్రజల మధ్య అనుబంధాలకు వీలుగా చైనా పర్యాటకుల కోసం ఈ-వీసా ప్రవేశపెడుతున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు. మోడీ చేసిన ప్రకటనతో బీజింగ్‌లోని త్సింగూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీన్ని ఒక బహుమతిగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ అభివర్ణించారు. "ఇదొక పెద్ద వార్త. ఈ బహుమతికి భారత ప్రధానికి కృతజ్ఞతలు చెప్పాల"ని వాంగ్ అన్నారు. 2015లో చైనాలో భారత సందర్శన ఏడాది, 2016లో చైనా సందర్శన కార్యక్రమం ఇరు దేశాల మధ్య ప్రజల మధ్య సంబంధాలు బలోపేతం అవుతాయని ఆశిస్తున్నారు. చలనచిత్రాలను కూడా సంయుక్తంగా నిర్మించాలనే ప్రతిపాదన కూడా రెండు దేశాల మధ్య ఏర్పడబోయే అతి సాన్నిహిత్య సంబంధాలకు పరాకాష్టగా నిలవనున్నది. చైనాలో త్రీ ఇడియట్స్, పీకే వంటి సినిమాలకు ప్రేక్షకుల నుంచి ఆదరణ రాగా సంయుక్తంగా చలన చిత్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు భావించాలి. మానసిక ప్రశాంతత, విద్యపై ఆసక్తి, కుటుంబ సంప్రదాయాలు, మానవీయ విలువలతో కూడిన వ్యవస్థలున్న ఈ రెండు ఆసియా దిగ్గజాల మధ్య సాంస్కృతిక వారధి బలమైన బంధాన్ని నిర్మిస్తుందని ఆశిద్దాం. ■

# మహిళా, బాలల వికాసమే ప్రభుత్వ ధ్యేయం

మహిళా సంక్షేమ పథకాల గురించి తెలియజేయడానికి దోహదపడే చర్యలను మంత్రిత్వశాఖ తీసుకుంది. మహిళలపై హింసను సమర్థవంతంగా అడ్డుకోవడానికి వన్‌స్టాప్ సెంటర్‌ల ఏర్పాటు వంటి విషయాలు తెలియజేయడం ప్రభుత్వ ఉద్దేశం. ప్రస్తుతం రెండవ అడుగుగా పథకాలు సరైన లబ్ధిదారులకు చేరే విధంగా చూస్తున్నారు. మారుమూల గ్రామాలకు కూడా సమాచారాన్ని విస్తరింపజేస్తున్నారు.

సర్వత్రా సంక్షేమం కోసం సమగ్ర పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం సమాజంలో మహిళల అభ్యున్నతికి అవరోధంగా ఉన్న సమస్యలను తొలగించడానికి ప్రయత్నిస్తుంది. ఈ దిశగా స్వాగతించదగ్గ అడుగులు వేస్తూ రానున్న రోజుల్లో మంచి ఫలితాలను ఆశిస్తోంది.

భ్రూణ హత్యల నివారణ, ఆడబిడ్డ జన్మించడాన్ని ప్రోత్సహిస్తూ కళంకిత రహిత సమాజం కోసం ప్రతిష్టాత్మక మైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పథకాల ద్వారా అసలైన మార్పు తీసుకు రావడానికి దస్త్రాల రూపంలో సమాచారం మాత్రమే సేకరించ కుండా పథకాలు అమలుపై తనిఖీలు చేస్తూ లోపాలను సరిదిద్దే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. ముఖ్యంగా సంబంధిత ప్రాంతాల్లో ప్రజల ఆలోచనలో మార్పు తేవాల్సిఉంది. గొప్పగా ప్రగతి సాధిస్తున్న పంజాబ్, హర్యానా, గుజరాత్ వంటి రాష్ట్రాలు కూడా భ్రూణ హత్యలు, దారుణమైన వివక్షాపూరిత లింగ నిష్పత్తితో సతమతమవుతున్నాయి. ఈ సమస్యలపై గత సందర్భాల్లో దృష్టిసారించి నప్పటికీ అవగాహనా లోపం కారణంగా ప్రజలలో కోసం ఇప్పటికీ వేచిచూడాల్సి వస్తోంది.

విద్య, ఆరోగ్యం, ప్రసవానికి ముందు, తర్వాత తల్లి, బిడ్డ సంరక్షణపై ప్రజల ఆలోచన విధానంలో మార్పుతీసురావడానికి సఫలీకృత చర్యలు చేపట్టడానికి పథకాలను రూపొందించారు. ఈ పథకంతోపాటు బిడ్డ సంరక్షణ, భద్రత కోసం రైల్వేస్టేషన్ల వద్ద జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పథకాల ద్వారా ఫలితాలు సాధించడానికి వీలుగా మహిళా సంక్షేమ పథకాల గురించి తెలియజేయడానికి దోహదపడే చర్యలను మంత్రిత్వశాఖ తీసుకుంది. మహిళలపై హింసను సమర్థవంతంగా అడ్డుకోవడానికి వన్‌స్టాప్ సెంటర్‌లను ఏర్పాటు వంటి విషయాలు తెలియ జేయడం ప్రభుత్వ ఉద్దేశం. ప్రస్తుతం రెండవ అడుగుగా పథకాలు సరైన లబ్ధిదారులకు చేరే విధంగా చూస్తున్నారు. మారుమూల గ్రామాలకు కూడా సమాచారాన్ని విస్తరింపజేస్తున్నారు. దీనివలన పథకాలు లబ్ధిదారులకు చేరువయ్యే వీలుంటుంది. ఈ ఏడాది ఒక్కొక్క జిల్లా నుంచి ఒక మహిళను పథకం కింద ఎంపిక చేసి జిల్లా సమ్మాన్

**చంద్రాణి బెనర్జీ,** సీనియర్ జర్నలిస్ట్, ఢిల్లీ. e-mail : ban.chandrani@gmail.com

అవార్డు ఇస్తున్నారు. రాష్ట్రస్థాయిలో ఒక్కొక్క మహిళకు రాజ్యసమ్మాన్ అవార్డు ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. మహిళల విషయాలపై మూలాల నుంచి తెలుసుకొని క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న మహిళల సేవలను గుర్తించి 2014 జూన్‌లో ఈ అవార్డులను ఏర్పాటు చేశారు.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బేటీ బచావో, బేటీ పఢావో పథకాన్ని చేపట్టింది. భ్రూణ హత్య అనే క్రూర అలవాటును రూపుమాపాలనే సంకల్పంతో దృఢమైన సంకల్పంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోడి మాట్లాడుతూ లింగ వివక్ష అనేది మానసిక అస్వస్థతకు దారి తీస్తుందని, భయంకర ఆలోచనలకు అద్దంపడుతుందన్నారు. మంచి దృక్పథంతో ఈ పథకం ప్రగతి సాధిస్తోంది. కాగా ఈ పథకం దేశంలో దారుణంగా లింగనిష్పత్తి శోచనీయంగా ఉన్న హర్యానాలో ప్రారంభించారు. ఇక్కడి మహేంద్రఘర్‌లో 1000 మంది బాలురకు 775 బాలికలు ఉన్నారు. ఇది ఎంతో బాధాకరం. ఈ తేడా దేశవ్యాప్తంగా ఉన్న గమన పరిసినీఐతులను సూచిస్తుంది.

ఈ నేపథ్యంలో ఇటువంటి వివక్షాపూరిత విధానాలకు స్వస్తిపలకడం ద్వారా ఒనగూరే ప్రయోజనాలను వివరిస్తూ హర్యానా అంతేకాక పథకాలు ప్రవేశ పెట్టింది. భ్రూణ హత్యలను పక్కాగా అడ్డుకోడానికి ప్రభుత్వం ఈనెలలో మరింత చొరవ ప్రారంభించింది. ఇటువంటి దుష్టమైన విధానంలో ఎవరిపాత్ర ఉన్నా... అందుకు సంబంధించి కీలక సమాచారాన్ని అందించే సమాచారదారులకు రెట్టింపు నగదు రివార్డుగా రూ. లక్ష అందిస్తున్నారు.

హర్యానాలో 12జిల్లాలతో కలిపి దేశవ్యాప్తంగా 100జిల్లాల్లో బేటీ బచావో బేటీ పఢావో పథకాన్ని ప్రాథమికంగా అమలు చేస్తున్నారు. ఇందులో 87 జిల్లాల్లో లింగ నిష్పత్తి జాతీయ సగటుకు తక్కువగా ఉంటే ఎనిమిది జిల్లాల్లో జాతీయ సగటుకు ఎక్కువగా ఉంది. ఐదు జిల్లాల్లో జాతీయ సగటుకు ఎక్కువగా ఉండటంతో పాటు పెరుగుతుంది. హింసకు గురౌతున్న మహిళలకు సమైక్యమైన మద్దతును మరియు సహాయాన్ని అందించేందుకు దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ONE STOP CENTREకు నిబంధనలు నిర్దేశించారు. వన్‌స్టాప్ సెంటర్ (ఓఎస్‌సి) పథకం మొదటిదశలో నిర్భయ నిధిని వినియోగించడాన్ని అమలు పరిచారు. అటువంటి ఒక కేంద్రాన్ని ప్రతి రాష్ట్రంలోనూ మరియు కేంద్రపాలిత ప్రాంతంలోనూ ఏర్పాటు చేసి లింగ ఆధారిత అకృత్యాలకు గురౌతున్న మహిళలకు వైద్యం, చట్టపరమైన, మానసికంగా, కౌన్సిలింగ్ ఇవ్వడానికి సమగ్రమైన సేవలందిస్తున్నారు. ఓఎస్‌సిని



181 మరియు ఇతర సంబంధిత హెల్ప్‌లైన్లలో కలపడంతోపాటు రాష్ట్ర, జిల్లా మరియు దిగువస్థాయిలో పనిచేసే సంస్థలకు మద్దతుగా నిలవడానికి మహిళ మరియు బాలల అభివృద్ధి మంత్రిత్వశాఖ నిబంధనలను నిర్దేశించారు.

విధానపరమైన నిర్దేశానికి మరియు పర్యవేక్షణకు జాతీయ, రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాల స్థాయిలో అధికారులకు రిఫరెన్స్ మాన్యూల్‌గా మార్గదర్శకాలను అందచేశారు. ఓఎస్‌సి కేంద్రాలను దశలవారీగా దేశంలో ఏర్పాటుచేసి, మహిళలపై అకృత్యాలను అడ్డుకునే దిశగా సమగ్రమైన మద్దతుకు, సహాయానికి వాటన్నిటినీ ఒక గొడుగు కిందకు తీసుకురానున్నారు. వివిధ విభాగాల పాత్రలు, బాధ్యతలను మార్గదర్శకాల్లో ప్రముఖంగా పేర్కొనడం జరిగింది. వివిధ స్థాయిల్లో పర్యవేక్షణకు మరియు నివేదిక నమూనాలను ఉపయోగించడానికి అవకాశాలు కల్పించ బడ్డాయి. జువనైల్ జస్టిస్ (పిల్లల రక్షణ మరియు సంరక్షణ) బిల్లు, 2014 కూడా సవరించబడింది. క్లిష్టతరమైన దత్తత విధానాన్ని పరిశీలించి సరిచేయాలన్నది ప్రభుత్వ ఆశయం. ఎవరైతే దత్తతకు ఇష్టపడరో అటువంటి వారికి వేగవంతమైన సంరక్షణ అందే ఆలోచనను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనివలన స్తబ్ధుగా పనిచేస్తున్న అన్ని ఫాస్టర్ హోమ్స్ దీనిలో భాగస్వామ్యం కావడానికి వీలుంటుంది. దీనివలన దత్తత తీసుకోకుండా ఆత్మీయంగా పిల్లలను తమ హోమ్స్‌లో చేర్చుకోవడానికి వీలుంటుంది. ఛైల్డ్‌కేర్ హోమ్స్ నుంచి బయటపడ్డ పిల్లలను దత్తత లేకుండా తీసుకోవాలన్నది ఉద్దేశం. ఎనిమిది

నుంచి 10 సంవత్సరాల వయస్సు వరకు గల పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా వేగవంతమైన సంరక్షణ కల్పించాలి.

**చట్టంలో పొందుపర్చిన అంశాలు**

చట్టంలో కొత్త అంశాలను పొందు పరిచే ముందు మంత్రిత్వశాఖ వేలాది మంది ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకుంది. రెండువేల పేజీల అభిప్రాయాలను స్వీకరించిన మేరకు మూడు వారాలపాటు నిపుణులు కూర్చొని ఏది సాధ్యమో చూశారు. వయస్సు తగ్గింపుపై మూడు ఆలోచనలు ఇలా ఉన్నాయి. ఒకటి వయస్సు తగ్గించవద్దని అభిప్రాయపడితే మరొకటి వయస్సును తగ్గించాలి.. కానీ ప్రభుత్వం తమ అధికారాన్ని తక్షణమే బాలలపై వినియోగించడాన్ని ఖండించింది. ఎవరైతే 18 సంవత్సరాల వయసు అధిగమిస్తారో అటువంటి పిల్లలకు జువనైల్ జస్టిస్ (జెజె) ద్వారా కోర్టు పద్ధతులు ప్రకారం తక్షణమే జైలుకు తరలించాలని మూడో అభిప్రాయం వెల్లడైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా పరిస్థితులను బట్టి మధ్యే మార్గాన్ని అనుసరించింది. జువనైల్ చేసిన ప్రతి క్రూరమైన కేసు జువనైల్ కోర్టు పరిధిలోకి వస్తుందా లేదా పెద్దల కోర్టు పరిధిలోకి వస్తుందో పరిశీలిస్తారు. నిర్ధారించే అధికారం జెజె బోర్డుకు ఉంటుంది. ఎందుకంటే సైకాలజిస్టులు, నిపుణులు అందులో ఉంటారు.

అస్తవ్యస్థంగా ఉన్న రిమాండ్ హోమ్స్‌పై కూడా మంత్రిత్వశాఖ దృష్టి సారించింది. నేషనల్ క్రైం రికార్డ్సు బ్యూరో ప్రకారం పిల్లల రక్షణకు కల్పిస్తున్న సదుపాయాలపై 2001 మరియు 2013 మధ్య 22,333 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈనేపథ్యంలో మంత్రిత్వశాఖ కింద పని చేస్తున్న హోమ్స్‌కు బృందాలను పంపి సంబంధిత రికార్డు వివరాలను తనిఖీ చేస్తున్నారు. ప్రస్తుతం పది నగరాల్లో ఉన్న చైల్డ్ లైన్‌ను పొడిగించాలని మంత్రిత్వశాఖ చూస్తోంది. వంద నగరాల్లో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మహిళలకు మంచి ఉపాధి కల్పించేందుకు దేశవ్యాప్తంగా ప్రభుత్వం **STEP** (సపోర్టు టు ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం ఫర్ వుమెన్) పథకాన్ని అమలు చేస్తోంది. మహిళలను చిన్న గ్రూపులుగా ఏర్పడే విధంగా సమాయత్తపరిచి శిక్షణ , రుణ సదుపాయాల ద్వారా ఆ గ్రూపులకు సదుపాయాలు కల్పించాలన్నది ఉద్దేశం. వెనుకబడిన మరియు ముందుకుసాగిన లింకేజెస్ ద్వారా స్తబ్ధుగా ఉన్న గ్రూపులకు నైపుణ్యం పెంపొందించుకునే శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి- ఆదాయం పెంపొందించుకునే కార్య క్రమాలు నిర్వహించడం పథక ఉద్దేశం. శిక్షణను మెరుగు పరుచుకునేందుకు తోడ్పాటుగా సేవలందించడం ఉపాధికల్పనా పరిస్థితులను కల్పించడం పథక ఆశయం.

ప్రభుత్వ రంగ సంస్థలు,జిల్లా గ్రామీణ అభివృద్ధి ఏజన్సీలు, సమాఖ్యలు, సహకార సంఘాలు 1860 సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ కింద, కరస్పాండెంట్ స్టేట్ యాక్ట్ కింద నమోదైన స్వచ్ఛంద సంస్థలు ఈ పథకాన్ని అమలు చేస్తాయి.

ఆర్థిక సహాయం పొందాలనుకునే వారు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్యవర్గాలు, సంస్థలు, ఏజన్సీలై ఉండాలి. పట్టణ ప్రాంతంలో వారి ప్రధాన కార్యాలయం ఉండాలి. ఆస్తులు లేని గ్రామీణ మహిళలు, పట్టణ పేదలకు, రోజువారి, చెల్లింపులు పొందని కార్మికులు, మహిళా కుటుంబాలకు, వలస కార్మికులు, గిరిజనులు,ఆపదలో ఉన్నవారికి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి నిర్దేశిత గ్రూపుల్లో చోటు కల్పిస్తారు. 100శాతం సహాయం అందించే విధంగా, ఈ విధానం ఉంటుంది. ప్రాజెక్ట్ సిబ్బంది, పాలనాఖర్చు, శిక్షణాభృతి,శిక్షకులకు శిక్షణ, నైపుణ్యం పెంపునకు, బలపరచడం, శిక్షణ మరియు ఉత్పాదక కేంద్రాలు, శిక్షణకు ముడి వస్తువులు, కో-ఆపరేటివ్ సొసైటీలుగా ఏర్పడటానికి సభ్యులకు తోడ్పాటు అందిస్తారు. ఏజెన్సీలు నడపడానికి కనీసం మూడేళ్ళ నవోదుకాబడి సంబంధిత రంగంలో అనుభవం కలిగి ఉండాలి. లింక్ ఏజన్సీలను గుర్తించి ఏర్పాటు చేయడానికి ఏజన్సీ పనిముట్లు కూడా కలిగి ఉండాలి. వారి అంచనాలకు తగ్గట్టుగా వనరులు మరియు అనుభవం ద్వారా ప్రాజెక్టు అమలు చేయడానికి సదుపాయాలు కల్పించాలి. అమలు చేసే ఏజన్సీగా ఒకవేళ ప్రభుత్వేతర సంస్థ ఎంపికయినట్టయితే ఆ సంస్థ కావల్సిన మౌలిక సదుపాయాలు కలిగి ఉండటంతో పాటు సంబంధిత రంగంలో సాంకేతిక అనుభవం కలిగి ఉండాలి.

ప్రాజెక్ట్‌ను అమలు చేసే ఏజన్సీ ఆర్థిక స్థోమత బాగా కలిగిన సదుపాయాలు, వనరులు నైపుణ్యం మరియు పాలనాపరమైన సామర్థ్యం కలిగి ఉండాలి. పనివిధానం, కార్యకలాపాల తీరు మరియు లబ్ధిదారుల సంఖ్యను బట్టి రెండు నుంచి నాలుగు సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంటుంది. ఈపథకంలో ధరఖాస్తులను ప్రతిపాదనలో పేర్కొన్న నమూనాలో రాష్ట్రం ద్వారా కేంద్ర మంత్రిత్వశాఖకు పంపాలి. ప్రతిపాదనను డైరెక్టర్, ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ చిరునామాకు పంపాలి. ఏజెన్సీలు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రతిని, మరియు సంస్థ యొక్క అసోసియేషన్ అండ్ కన్‌స్ట్రక్షన్ ఆర్టికల్‌ను, సపోర్టింగ్ డాక్యుమెంట్లుగా సమర్పించాలి. కార్యవర్గ కమిటీలో సభ్యుల

జాబితాను వారి వృత్తి మరియు గత వివరాలను కూడా సమర్పించాలి. గత మూడేళ్లుగా అకౌంట్స్ రశీదులు, చెల్లింపులు, ఆదాయం మరియు ఖర్చులు బ్యాలెన్స్‌షీట్‌తో పాటు ఆడిట్ చేయబడిన స్టేట్‌మెంట్‌ను జత చేయాలి. అమలు చేయనున్న ఏజన్సీ మూడేళ్ల పనివిధాన ప్రక్రియలో తమ సంస్థ యొక్క వార్షిక నివేదికను ఔట్‌లైన్ మ్యాప్‌తో ప్రాజెక్ట్ ఏరియాను ఆయా రాష్ట్రాల సిఫార్సులతో సమర్పించాలి, ఛిన్నాభిన్నమైన, అపహరించబడ్డ, బుగ్గిపాలైన పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు మంత్రిత్వశాఖ రైల్వే మంత్రిత్వశాఖతో కలిసి స్పెషల్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (**SOPs**) రూపొందించి అమలు చేస్తోంది. ఎన్జీఓలు, చైల్డ్ హెల్ప్ గ్రూపులను రైల్వేస్టేషన్లు కలిగి ఉంటాయి. మసిబారిన చిన్నారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి ప్రయత్నిస్తున్న వారితో ఇవి కలిసి పనిచేస్తాయి.

వీటి ద్వారా పిల్లలు అదృశ్యమయ్యే సంఖ్యను బాగా తగ్గించవచ్చని భావిస్తున్నారు. మహిళలు మరియు బాలల అభివృద్ధి మంత్రిత్వశాఖ కింద బాలల హక్కుల పరిరక్షణ కోసం జాతీయ కమిషన్ యొక్క వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొటెక్టింగ్ రైట్స్ ఆఫ్ వెలనరబుల్ చిల్డ్రన్ ఇన్ కాంట్రాక్ట్ విత్ రైల్వేస్ అనే అంశంపై సమావేశం జరిగింది. ప్రచార నేపథ్యంలో మేనకా గాంధీ మాట్లాడుతూ కనీసం అయిదు నుంచి ఆరు లక్షల మంది పిల్లలు రైల్వేలను వినియోగిస్తూ లేదా రైల్వేస్టేషన్లను చేరుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ఈ పిల్లలంతా తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుని లేదా నాశనం చేసుకొని సహాయం కావల్సినవారు ఉన్నారని తెలిపారు. రైల్వేలతో సంప్రదిస్తూ అటువంటి పిల్లల రక్షణ మరియు సంరక్షణ కోసం మహిళా మరియు బాలల అభివృద్ధి మంత్రిత్వశాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ స్పెషల్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్‌ను (ఎస్ఓపీస్)ను అభివృద్ధి చేసి రైల్వేద్వారా అమలు చేస్తుంది. రైల్వేస్టేషన్లలో ఈ ఎస్ఓపీస్ ఇప్పటికే అమలులో ఉంది. పిల్లల సంక్షేమం కోసం చారిత్రాత్మకంగా ఈ ఎస్ఓపీస్‌ను అమలు చేయాలని మేనకాగాంధీ పట్టుదలతో ఉన్నారు. ఎస్ఓపీస్ అమలు చేయబడుతున్న రైల్వేస్టేషన్లు, స్వచ్ఛంద సంస్థలు, చైల్డ్ హెల్ప్ గ్రూపులు కలిగి ఉండాలని తెలిపారు.

ఈస్టేషన్లు చైల్డ్ హెల్ప్ డెస్క్, కియోస్క్లు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు కాల్ చేసే విధంగా టెలిఫోన్ సదుపాయాన్ని కల్పిస్తూ బూత్‌లు కలిగి ఉంటాయి. పిల్లల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి పునరావాసానికి ఇటువంటి రైల్వేస్టేషన్లతో భాగస్వామ్యానికి స్వచ్ఛందసంస్థలు కోరవచ్చు. సహాయాన్ని కోరే పిల్లలు తారసపడినప్పుడు రైలు ప్రయాణికులు, ప్రజలు అధీకృత సంస్థలను అప్రమత్తం చేయాలని కూడా ఆమె కోరారు. ఇందుకోసం భారీఎత్తున ప్రచారం నిర్వహించేందుకు **NCPCR** ను ప్రారంభించి కోచ్‌లలో ప్రకటన బోర్డులను ఏర్పాటు చేశారు. శబ్ధ-దృశ్య శ్రవణ వస్తువుల ద్వారా కూడా ప్రకటనలు చేశారు. కోచ్‌లలో లక్ష సైన్‌బోర్డులు ఏర్పాటు చేశారు. తల్లిదండ్రుల వద్ద మెరుగైన జీవితాన్ని పొందని పిల్లలు నైపుణ్యాన్ని పొంది క్రమేపి వారి జీవనానికి ఆదాయం పెంపొందించుకునేలా స్టెప్ (మహిళపథకం)తో కలిపి కార్యక్రమం రూపొందించాలని **NCPCR**ను మంత్రిత్వశాఖ కోరింది. ఒక వేళ ప్రభుత్వం ముందున్న సవాలు అధిగమించడంలో పథకాలపై తగిన పర్యవేక్షణ లేకపోతే సరైనరీతిలో కార్యక్రమాల నిర్వహణకు కావల్సిన యంత్రాంగాన్ని సమకూరుస్తుంది. నిర్ధేశ గ్రూపుల అవసరాలు తీర్చాల్సినప్పుడు చాలా సున్నితంగా వృత్తిరీత్యా విధులు నిర్వహించే వ్యక్తులను గుర్తించడం పెద్ద సమస్యగా మారుతోంది. ఈ మహత్తర కార్యక్రమం అట్టడుగున ఉండేవారికి అందేలా కృషిచేయాలి. అంతేగాని కొంతమందికి అందేలా చేసి గొప్పగా జరిగిందని భావించడం సరికాదు. అన్ని రంగాలు సహృదయంతో తన వంతుగా ప్రభుత్వానికి సహాయం అందజేస్తే మనం ఆశించిన ఫలితాలు పొందగలం. సరిదిద్దడానికి అవకాశాలు కూడా ఉండాలి. ఒకవేళ డిజైన్ చేసిన రోడ్‌మ్యాప్ ప్రకారం పథకం పనిచేయలేకపోతే తాజా మార్గాలు కూడా అనుసరించవచ్చు. భారత దేశంలాంటి సౌభ్రాతృత్వం గల దేశంలో అస్సాంలో దత్తత తీసుకున్న నమూనాను అనుసరించి కేరళ లేదా ఉత్తరాన పని చేయనవసరం లేదు. ఒక మంచి లక్ష్యంతో ఈ కొత్త ప్రారంభం సవాలును గుర్తించుకుంటూ వ్యూహాత్మకంగా ముందడుగు వేయాలి. ■

## గమనిక

**వ్యాసకర్తలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుకరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజిమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ, అలాగే యూనికోడ్‌లో టైప్‌చేసి వర్డ్ ఫార్మెట్‌లోనూ అందచేయవచ్చును. రచనలు 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వ్యాసకర్తలు గమనించగలరు.

– ***సీనియర్ ఎడిటర్***

## వారణాసిలో విద్యుత్ పొదుపు కార్యక్రమం ప్రారంభం

విద్యుత్ పొదుపును ప్రోత్సహించే విధానంలో భాగంగా వారణాసి నగరంలో వారణాసి గృహ విద్యుత్ పొదుపు సామర్థ్య కార్యక్రమం మరియు ఎల్.ఇ.డి.ఆధారిత స్మార్ట్ వీధి దీపాల కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన 'దేశవ్యాప్తంగా 10వేల మెగావాట్ల విద్యుత్ ఆదా' అనే ప్రతినకు అనుగుణంగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్(ఇ.ఇ.ఎస్.ఎల్.) కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖల అధ్వర్యంలో 13 లక్షల ఎల్.ఇ.డి.బల్బులను , 2 లక్షల 28 వేల 496 మంది గృహ వినియోగదారులకు పంపిణీ చేయనున్నారు. అలాగే 36,077 వీధి దీపాలను ఎల్.ఇ.డి.లోకి మార్పు చేయనున్నారు. ఈ ఎల్.ఇ.డి. దీపాల వినియోగంతో వారణాసిలో రూ. 68కోట్ల విలువైన 45 మెగా వాట్ల విద్యుత్ ఆదా అవుతుంది. సంప్రదాయ వీధి దీపాలను ఎల్.ఇ.డి.దీపాలుగా మార్చే ఈ వినూత్న పథకంతో మునిసిపల్ యాజమాన్యానికి దీర్ఘకాలంలో పెట్టుబడి ఆదా అవ్వడమే కాకుండా అత్యవసర సమయాల్లో కూడా విద్యుత్ ఆదా అవుతుంది. అలాగే వీధి దీపాల వెలుగులు మెరుగవుతాయి. ఇ.ఇ.ఎస్.ఎల్. తన ఖర్చుతో 36,077 వీధి లైట్లను మార్చి వాటి స్థానంలో విద్యుత్‌ను ఆదా చేసే ఎల్.ఇ.డి.లైట్లను అమర్చనుంది. రానున్న 5-7 ఏళ్లలో విద్యుత్ ఆదా ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇ.ఇ.ఎస్.ఎల్.కు నిర్వహణ ఖర్చులకు గాను చెల్లిస్తారు. ఈ సంస్థ విద్యుత్ లైట్లను ఎటువంటి ఖర్చు లేకుండా మార్చడంతో పాటు నిర్వహణ చేపడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా మునిసిపల్ యాజమాన్యానికి ఎటువంటి అదనపు పెట్టుబడి పెట్టకుండానే సమర్థవంతమైన ఎల్.ఇ.డి. విద్యుత్ దీపాలు సమకూరడమేకాకుండా వాటి నిర్వహణ బాధ్యత నుంచి కూడా ఏడేళ్ల పాటు విరామం దొరికింది. ఇ.ఇ.ఎస్.ఎల్. సంస్థ పూర్వాంచల్ విద్యుత్ నిగం లిమిటెడ్‌తో కలిసి గృహ విద్యుత్ ఆదా దీపాల కార్యక్రమాన్ని నగరమంతా అమలు చేస్తుంది. గ్రిడ్‌తో అనుసంధానమైన 13 లక్షల గృహ వినియోగదారులకు ఎల్.ఇ.డి.బల్బులు పంపిణీ చేయనుంది. డి.ఇ.ఎల్.పి. కార్యక్రమంలో భాగంగా 2 కిలోవాట్ లోపు విద్యుత్ లోడ్ ఉన్న వినియోగదారులకు ఏడు వాట్ల ఉన్నత శ్రేణి ఎల్.ఇ.డి.దీపాలను పది రూపాయలకు అందజేస్తారు. దీని ఖరీదు రూ.110 ను ప్రతినెల విద్యుత్ బిల్లులో రూ.10 చొప్పున, 11 నెలల వరకూ వసూలు చేస్తారు. బయట మార్కెట్‌లో రూ.350 నుంచి 600 లకు లభించే బల్బు కేవలం రూ.120లకు దొరుకుతుంది. అలాగే దీనికి మూడేళ్ల గ్యారంటీ కూడా లభిస్తుంది. ఈ దీపాల అమరిక వల్ల ప్రతి ఏడాది వినియోగదారుడికి రూ.162 వరకూ ఆదా అవుతుంది. ప్రభుత్వం చేపడుతున్న ఈ పథకాల వల్ల వారణాసి నగరంలో ఏటా 104 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఆదా అవుతోంది. దీని ద్వారా రూ.68 కోట్లు ఆదా అవుతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పథకాలు సమర్థంగా అమలవ్వడానికి చర్యలు చేపడుతున్నారు. జాతీయ స్థాయిలో మరో మూడేళ్లలో సంప్రదాయ దీపాల స్థానంలో ఎల్.ఇ.డి. వెలుగులు మనం చూడబోతున్నాం.

### నెదర్లాండ్స్, భారత్ మధ్య వ్యాక్సిన్ అభివృద్ధికి ఒప్పందం

రోగ నిరోధక వ్యాక్సిన్ల తయారీకి సంయుక్తంగా కృషి చేయడానికి నెదర్లాండ్స్, భారత దేశాల మధ్య సంయుక్త ఒప్పదం కుదిరింది. కేంద్ర ప్రభుత్వ "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఇమ్యూనాలజికల్ అండ్ బయోలాజికల్ కార్పొరేషన్ లిమిటెడ్(బి.ఐ.బి.సి.ఓ.ఎల్.) మరియు నెదర్లాండ్స్‌కు చెందిన ట్రాన్సేషనల్ వ్యాక్సినాలజీ(ఇంట్రావాక్)లు సంయుక్తంగా మిజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్‌ను, బూలంద్‌షహర్‌లో అభివృద్ధి చేస్తారు. ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయడంలో నెదర్లాండ్స్ సాంకేతిక సహకారం అందిస్తుంది. ఈ ఒప్పందంతో వ్యాక్సిన్లు, బయాలాజికల్స్ తయారీలో నిమగ్నమైన వివిధ సంస్థలకు సహకారం అందగలదు.

నెదర్లాండ్ ఆరోగ్య, సంక్షేమ మరియు క్రీడల శాఖ నేతృత్వంతో నడిచే ఇంట్రావాక్ సంస్థకు వ్యాక్సిన్ తయారీలో మంచి చరిత్ర ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన భారత్ ఇమ్యూనాలజీకల్ అండ్ బయోలాజికల్ కార్పొరేషన్ లిమిటెడ్(బి.ఐ.బి.సి.ఓ.ఎల్.), బులంద్‌షెహార్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ అధ్వర్యంలో నడుస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా బి.ఐ.బి.సి.ఓ.ఎల్. మిజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ తయారీ సామర్థ్యం పొందనుంది. ఈ సహకార ఒప్పందం వల్ల మిజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ అభివృద్ధే కాక ఇతర వ్యాక్సిన్లను సమర్థవంతంగా అభివృద్ధి చేసే స్థాయికి ఈ సంస్థ చేరుకుంటుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ద్వారా దేశంలో లక్షలాది చిన్నారులను రోగాల నుంచి రక్షించుకోగలమని, పోలియో నిర్మూలన చేసిన విధంగానే మిజిల్స్-రెబెల్లాలను పూర్తిగా నియంత్రిస్తామని తెలిపారు. ❑

Publishing date 6th July 2015, Posted on 7- 8 July 2015
Yojana (Telugu) July 2015 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2015-17

# విజ్ఞాన ప్రదాయిని యోజన మాస పత్రికకు చందాదారునిగా చేరండి.




వివరాలకు
**ఎడిటర్,**
**యోజన** (తెలుగు)
10-2-1, ఎఫ్.డి.సి. కాంప్లెక్స్
మహవీర్ హాస్పిటల్ ఎదురుగా
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028.
ఫోన్ : 23310162, 23315288
e-mail : yojana_telugu@yahoo.co.in

**ప్రచురణల విభాగం విక్రయ కేంద్రం చిరునామా**
**పబ్లికేషన్ డివిజన్ సేల్స్ ఎంపోరియం**
**ఫస్ట్ ఫ్లోర్, బ్లాక్ - 4, గృహకల్ప కాంప్లెక్స్**
**ఎం.జె. రోడ్, నాంపల్లి, హైదరాబాద్ -1**
**ఫోన్ నెం. : 040 - 24605383**

**చందా వివరాలు**

1 సంవత్సరానికి - రూ. 100
2 సంవత్సరాలకు - రూ. 180
3 సంవత్సరాలకు - రూ. 250

Printed and Published by Mrs. Sadhana Rout, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288